ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam


27-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 209 పేజీలు: 12 వెల: 6.50

ముంచేస్తున్న 'గాలి' 2లో
2030 నాటికి 76 నగరాల్లో భారీగా పెరగనున్న వాయు కాలుష్యం

భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలపై బంగ్లా వేటు 9లో

## 100 రోజుల ప్రణాళికతో
# పరిశ్రమలు కొత్తపుంతలు

### ఎంఎస్ఎంఇల అనుమతులకోసం కొత్త సింగిల్ విండో విధానం
### కొత్తగా మూలపేట, కుప్పం, చిలమత్తూరు, దొనకొండలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు
### మరో 100 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు: సిఎం చంద్రబాబు



**విజయవాడ.ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి దిశలో వేగవంతంగా ముందుకు నడిపించడానికి శాయ శక్తుల కృషి చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. వంద రోజుల ప్రణాళి కను సిద్ధం చేసుకుని పారిశ్రామిక రంగంలో కొత్త పాలసీలు (విధానాలు) అమలులోకి తీసుకునే దిశలో ప్రభుత్వం అడుగులు పడుతున్నాయని చంద్రబాబు వెల్లడించారు.పారిశ్రామిక రంగాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో పలు అంశాలు ప్రస్తావించారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక పాలసీని రూపొందించే దిశలో దేశంలో పేరొందిన పారిశ్రామిక వేత్తలు,ఆయా రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్సు ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చైర్మన్‌గా,కో-చైర్మన్ టాటా గ్రూప్ చైర్మన్ ఈ టాస్క్‌ఫోర్సు పని చేస్తోంది. నూతన ఇండస్ట్రియల్,ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్,ఎలక్ట్రానిక్.ఐటీ అండ్ క్లౌడ్, టెక్స్‌టైల్, టూరిజం పాలసీలు తీసుకురానున్నారు.మెడ్‌టెక్ జోన్ సాధించిన విజయం స్ఫూర్తితో రాష్ట్రంలో మరో వంద పారిశ్రామిక పార్కులు తీసుకురావడానికి ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి.

రాష్ట్రంలో కొత్తగా కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండలలో కొత్త ఇండస్ట్రీ క్లస్టర్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసారు. నూతనంగ ఏర్పాటుచేసే ఈ క్లస్టర్లులో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్‌వేర్ సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.ఇప్పటికే ఏర్పాటు చేసిన నక్కపల్లి, కొపర్తి, ఓర్వకల్లు, కృష్ణపట్టణంలో ఇండస్ట్రియల్ పార్కులు తమ ప్రభుత్వ అభివృద్ధి చేయనున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలు, సేవలు, పర్యాటక రంగాల అభివృద్ధి ద్వారా ఉపాధి. మెరుగు కానున్న ప్రజల జీవన ప్రమాణాలు. క్వాలిటీ ప్రొడక్టవిటీ ద్వారా గ్రోత్. పారిశ్రామిక ప్రగతి సాధించిన రాష్ట్రాల్లో నిరంతర వృద్ధి. పారిశ్రామిక ప్రగతిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించి వారి జీవన ప్రమాణాలను పెంచాలన్నదే లక్ష్యం. గత ఐదేళ్ల పాలనలో పారిశ్రామిక ప్రగతి సంగతి దేవుడెరుగు, ఉన్న పరిశ్రమలను రాష్ట్రంనుంచి తరిమివేయడంతో పెట్టుబడి >>2



## 1 నుంచి రాష్ట్రంలో
# రెవెన్యూ సదస్సులు
### - మంత్రి ప్రసాద్ రెడ్డి

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ ట్యాంపరింగ్, రికార్డుల తారుమారుపై గ్రామస్థాయిలో బాధితుల నుంచి అధికారులు ఫిర్యాదులు తీసుకొని పరిష్కరిస్తారని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక సమస్యల్ని ఎదుర్కొన్నారని అన్నారు. ఈ సభల్లో గ్రామస్థాయి అధికారుల నుంచి కలెక్టర్ వరకు పాల్గొంటారని చెప్పారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి సమస్యను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖలో చోటు చేసుకున్న ప్రతి అక్రమాన్ని వెలుగులోకి తీస్తామన్నారు.అక్రమార్కుల భరతం పడతామన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయంలో భారీగా భూకబ్జాలు జరిగాయన్నారు. గత ప్రభుత్వ దోపిడి, దుర్మార్గపు చర్యలకారణంగా భూ సంబంధ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, తనకు రోజుకు వేలకొద్ది అర్జీలు వస్తున్నాయని చెప్పారు. వైఎస్సార్సీ నేతలు తమ భూములను ఆక్రమించారంటూ రాష్ట్ర నలుమూలల నుండి ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయన్నారు. 22 ఏ సెక్షన్ను వైఎస్సార్సీ నేతలు దుర్వినియోగం చేసి పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. రీ సర్వే పేరుతో తమ వారికి లాభం చేకూర్చేలా వైఎస్సార్సీ నేతలు భూ రికార్డులను తారుమారు చేశారని ప్రతి రోజూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటన్నింటికీ పరిష్కారం చూపేందుకు ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ సదస్సులు జరపాలన్న సిఎం చంద్రబాబు ఆదేశాలమేరకు పెద్ద రెవిన్యూ గ్రామాల్లో రోజంతా చిన్న రెవిన్యూ గ్రామాల్లో సగం >>2

## గనుల శాఖ మాజీ ఎండి
## వెంకట రెడ్డిపై
# విచారణ



### దర్యాప్తు ముమ్మరం చేసిన ఎసిబి
### గనుల తవ్వకాలు, విక్రయాలలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వ హయంలో పలు అవినీతి, అక్రమాలకు, ఆర్థిక అరాచకత్వానికి సహకరించారనే ఫిర్యాదులు ఎదుర్కొంటున్న గనులశాఖ పూర్వ ఎండి విజి వెంకటరెడ్డిపై ఎసిబి విచారణకు ముమ్మరం చేసింది.ఇందుకు అవినీతి నిరోధక చట్టపరిధిలో అనుమతి లభించింది. దీంతో ఎసిబి ఆయన అక్రమాలపై విచారణ చేపట్టేందుకు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి తీసుకుని చర్యలు చేపట్టింది.గత ప్రభుత్వ హయాంలో ఇసుక తవ్వకాలు, విక్రయాలు, టెండర్లు, ఒప్పందాలు ఇలా అన్ని దశల్లోనూ వెంకటరెడ్డి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి.

నాటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలకు అనుగుణంగా ప్రైవేటు సంస్థలకు అనుచిత లబ్ధి చేకూర్చి ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగించారన్న ఫిర్యాదులున్నాయి. ఇసుకకాంట్రాక్ట్ సంస్థలైన జెసికెసి, ప్రతిమ ఇన్‌ఫ్రా సంస్థల ఉల్లంఘనల్లో వెంకటరెడ్డి ప్రమేయంతో పాటు, సుప్రీంకోర్టు, హైకోర్టు ఎన్జీటీల్లో తప్పుడు సమాచారంతో కూడిన అఫిడవిట్ల సమర్పణ తదితర అంశాలపై ఎసిబి ప్రాథమిక విచారణ కొనసాగిస్తోంది. ఇప్పటికే పలు కీలక ఆధారాలను సేకరించింది.

వెంకటరెడ్డి గత రెండు నెలలుగా పరారీలోనే ఉన్నారు. సస్పెన్షన్ నోటీసులు అందజేయడానికి గనుల అధికారులు వెళ్లినా సరే ఆయన నివసించే చిరునామాల్లో ఎక్కడా అందుబాటులో లేరు. ఈ నేపథ్యంలో ఆయన కదలికలపై కూడా ఎసిబి గురిపెట్టింది. ఈనేపథ్యంలో ఈ నెల1న ఆయన్ను సస్పెండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ అక్రమాలపై ఎసిబి విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఏ ప్రభుత్వ ఉద్యోగిపైనైనా విచారణ జరపాలంటే సంబంధిత దర్యాప్తు సంస్థ అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17 ఏ ప్రకారం ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఈ మేరకు ఎసిబి అధికారులు ఈ సెక్షన్ కింద ప్రభుత్వ ప్రధాన >>2

# సభ్యత్వంలో బిజెపి రికార్డు


సోమవారం రాజమహేంద్రవరంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి పురందేశ్వరి

### దేశంలో 18 కోట్ల మంది సభ్యులున్న ఏకైక పార్టీ
### 2014లోనే ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరణ
### రాజమహేంద్రవరంలో సభ్యత్వ నమోదు ప్రారంభించిన పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త:** యావత్ భారతదేశంలో 18 కోట్లు సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం బిజెపి కార్యాలయంలో ఎంపి పురందేశ్వరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి పురందేశ్వరి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు జరగడం సర్వసాధారణమని, ఆరు సంవత్సరాల కొకసారి సంపూర్ణంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. 2014లో నిర్వహించిన సభ్యత్వ నమోదులో అన్‌లైన్‌ల్లో సభ్యత మొదటి సారిగా ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రజల వద్దకు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు బిజెపి దేశానికి చేసిన సేవలను పలు అంశాలు సభ్యత్వ నమోదు సమయంలో అప్పట్లో వివరించడం జరిగిందని తెలిపారు. చైనాకు సంబంధించిన కమ్యూనిష్టు పార్టీ ప్రపంచంలోనే తొమ్మిది కోట్ల మంది సభ్యుల తోటి అతిపెద్ద పార్టీగా ఉంటే 2014లో భారతీయ జనతా పార్టీ 11 కోట్ల మంది కొత్త సభ్యులు నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని పురందేశ్వరి వివరించారు.

ఏలాంటి అవినీతి మరక లేకుండా ప్రజాహితంగా పనిచేశామని యావత్ భారతదేశంలో ఈ రోజుకి సభ్యుల సంఖ్య 18 కోట్ల మంది ఉన్నారని, 1980లో ఇద్దరి పార్లమెంట్ సభ్యులతో మొదలైన ప్రస్థానం, 240 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఇండియా ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకొస్తే సంపూర్ణంగా రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని దు ష్ప్రచారం చేశారని చర్చిల్ని, మసీదుల్ని కూల్చేస్తారని రిజర్వేషన్లు తీసివేస్తారని కావాలని దుష్ప్రచారం చేశారని అందువల్లనే సీట్లు తగ్గాయని పురందేశ్వరి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగం మార్చే ప్రశక్తే లేదని రాజ్యాంగానికి కట్టుబడి పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఏనాడు మసీదులు, చర్చిలు కూల్చాలని గాని, రిజర్వేషన్లు ఎత్తివేయాలని గాని బిజెపి ఎప్పుడు ఆలోచించలేదన్నారు.

జమ్ము కాశ్మీర్లో ఇండి అలైన్స్‌లో భాగంగా కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి ఉమ్మడి మేనిఫెస్టో తీసుకొచ్చా రని మమ్మల్ని అధికారంలోకి తీసుకొస్తే 370 ఆర్టికల్ని మళ్లీ తీసుకొస్తామని చెప్పారన్నారు. దేశాన్ని విభజించాలనే ఆలోచన ధోరణి వాళ్లదని పురందేశ్వరి విమర్శించారు. సిఎఎ, త్రిపుల్ తలాక్ రద్దు, వక్ బోర్డు అమెండ్మెంట్స్ అనేక నిర్ణయాలను బిజెపి తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే నెల మరో 75
# అన్న క్యాంటీన్లు
### పరిశ్రమలతోనే ఆర్థిక పరిస్థితి మెరుగు: మంత్రి నారాయణ

**తిరుమల,ఆగస్టు 26, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక, కర్షక, నిరుపేదలకు మూడుపూటలా కడుపునిండా అన్నంపెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర పురపాలకమంత్రి పి.నారాయణ తెలిపారు.

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ,టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండునెలల్లో 100 అన్న క్యాంటీన్లు తెరచి పేదలకు అన్నం పెడుతుండటం ఆనందంగా ఉందన్నారు. సెప్టెంబర్ 13నాటికి మరో 75అన్నక్యాంటీన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి పరిశ్రమలుతోనే ఆర్థికంగా అభివృద్ధి, యువతకు ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయన్నారు.సెప్టెంబర్‌నాటికి టిడిఆర్ బాండ్ల అక్రమాలు తేలుస్తామన్నారు. >>2

## సినర్జీస్ ఘటనలో
## మరో ఇద్దరు
# మృతి
### వారి కుటుంబాలకు కోటి పరిహారం

**విశాఖపట్నం ఆగస్టు 26, ప్రభాతవార్త:** సినర్జీస్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శనివారం చికిత్స పొందుతూ జార్ఖంగ్‌కుకు చెందిన రొయ్యు అంగిరియా (22) మృతి చందగా మరో ఇద్దరు సోమవారం మృతి చెందారు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం పరవాడ ఫార్మాసిటీలో సెనర్జీస్‌లో యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్‌లో ప్రమాదం జరిగింది ఈ సంఘటనలో నలుగురు కార్మికులు రోయా అంగిరియా, కె.సూర్యనారాయణ, పి.లాల్‌సింగ్, కె.వైభవ్ తీవ్ర గాయాల పాలైయ్యారు. దీంతో వారిని చికిత్స కోసం వీరిని ఇండస్ ఆసుపత్రిలో చేర్పించారు.

**మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం**

సినర్జీస్ కంపెనీ బాధితులకు పరిహారం ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్, పరవాడసినర్జీస్ కెంపెనీ ఈ రెండు ప్రమాదాల్లోనూ బాధితులను ఆదుకున్నది కూటమి ప్రభుత్వ మేనన్నారు. కార్మికుల కుటుంబాలను అడ్డం పెట్టు కొని వైఎస్సార్సీ నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే సిఎం చంద్రబాబువచ్చి బాధితులకు భరోసా కల్పించారని గుర్తుచేసారు.

# ఘాట్‌లో ఘోర ప్రమాదం


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

### కారును ఢీకొన్న లారీ
### ఐదుగురు అక్కడికక్కడే మృతి
### కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై గువ్వల చెరువు వద్ద దుర్ఘటన

**రామాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కర్నూలు - చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్‌రోడ్డులోని నాలుగో మలుపు వద్ద కారు లారీని ఢీకొని వెంకటమ్మ, నాగలక్ష్మి, నాగయ్యతో పాటు లారీ డ్రైవరు కార్ డ్రైవరు మృతి చెందినట్లు రామాపురం ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలం కొండివారిపల్లె కుప్పం గ్రామానికి చెందిన చిన్న వెంకటమ్మ భర్త సత్యనారాయణ ఇటీవల చనిపోగా వెంకటమ్మ తన వరుసకు కోడలు ఐన నాగలక్ష్మి తమ్ముడు నాగయ్యతో కలిసి కారు బాడుగకు తీసుకుని కారులో వేంపల్లె, కడప నుండి చక్రాయపేటకు వెళుతుండగా గువ్వలచెరువు ఘాట్‌రోడ్డు వద్దకు రాగానే రాయచోటివైపు నుంచి కడప వైపు వెళ్తున్న అమరరాజా బ్యాటరీకి చెందిన లారీ ఢీకొని డ్రైవర్‌తో సహా ఐదుగురు మర >>2

# 25 మంది మావోయిస్టుల లొంగుబాటు



**బీజాపూర్, ఆగస్టు 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్‌జిల్లాలోపెద్ద సంఖ్యలోనక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఐదుగురిపై మొత్తంగా 28 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)కు చెందిన వీరంతా గంగ్లూర్, భైరామ్‌గఢ్ ఏరియా కమిటీల్లో క్రియాశీలకంగా పనిచేసేవారని వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు బిజాపూర్ ఎస్పీ జితేంద్రకుమార్‌యాదవ్ తెలిపారు.

శంబటిమద్కం(23), జ్యోతి పునెం(27) మహేశ్ తేలంపై ఒక్కొక్కరి తలపై రూ.8 లక్షలచొప్పున రివార్డు ఉందన్నారు. శంబటి అనే మహిళ 2012నుంచి ఉద్యమంలోచురుగ్గా ఉండేవారని 2020లో సుక్మా జిల్లాలో 2021లో బిజాపూర్‌లో భద్రతా సిబ్బందిపై జరిగిన భారీ దాడుల ఘటనల్లో ఆమెపాత్ర ఉందని తెలిపారు. విష్ణుకర్తమ్ అలియాస్‌మోను, జైదేవ్ >>2



## రహదారి భద్రతకు
# ప్రత్యేక చర్యలు
### ప్రమాదాల నివారణపై దృష్టిపెట్టిన ప్రభుత్వం

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రహదారి ప్రమాదాల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది. రాష్ట్రంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటుందని సిఎం చంద్రబాబునాయడు తెలిపారు. గత కొన్నేళ్లుగా తరచూ ఒకే ప్రాంతంలో పలు ఘోర ప్రమాదాలు జరిగాయి. అలాంటి 47 ప్రధాన బ్లాక్ స్పాట్లను గుర్తించిన అధికారులు వీటి నివారణకు తక్షణమే 2.87 కోట్ల నిధులు ఇవ్వాలని అడిగినా వైఎస్సార్సీ ప్రభుత్వం ఇవ్వలేదు. కనీసం రోడ్లపై వేసే రంగులకూ నిధులు విదల్చని దుస్థితి. నిధులు అధికారాలు లేక, రోడ్ సేఫ్టీ కౌన్సిళ్లు నిర్వీర్యమయ్యాయి. ప్రమాదం జరగని, ప్రాణాలు పోనీ రోజంటూలేదు. గత ఐదేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గంటకు ఇద్దరు రోజుకు 58 మంది, నెలకు 1700 ఏడాదికి సగటున 20వేలకు పైగానే ప్రమాదాల కారణంగా రోడ్డున పడ్డారు. రహదారులు రోజూ నెత్తురోడుతున్నా అడ్డుకట్ట వేయడంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నివారణపై కనీస శ్రద్ధ చేపలేదు. వాహనదారులకు భద్రత భరోసా కల్పించే విధిని విస్మరించారు. ప్రభుత్వం నుంచి నిధులు రాక పనులు పూర్తికాక రోడ్లు ప్రమాదాలకు నిలయాలయ్యాయి. దీంతో ఇప్పటికీ రోడ్లపై రక్తపాతం కొనసాగుతూనే ఉంది. కూటమి ప్రభుత్వం రహదారి ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టింది.

సిఎం చంద్రబాబు రోడ్ సేఫ్టీ కౌన్సిళ్ల బలోపేతానికి నిర్ణయించారు. తరచూ ప్రమాదాలు జరిపే ప్రదేశాలను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తనిఖీలు, జరిమానాలు ద్వారా వచ్చే సొమ్ములో 30 శాతాన్ని రోడ్ సేఫ్టీ కౌన్సిల్‌కు నిధిగా కేటాయించాలన్నా నిబంధనలు ఉన్నా జగన్ సర్కార్ పట్టించుకోలేదన్నారు. అందుకే ఏటా కనీసం 100కోట్ల రూపాయలు రోడ్‌సేఫ్టీ కౌన్సిల్‌కు జమ చేయాలని తొలి విడతగా 40 కోట్లనిధులు విడుదల చేస్తున్నట్లు సిఎం తెలిపారు. దీంతో రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ద్వారా త్వరలోనే బ్లాక్ స్పాట్ల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. రోడ్లపై అతి వేగంగా వస్తోన్న వాహనా >>2



సోమవారం సింగపూర్‌లో అధ్యక్షుడు షణ్ముగరత్నంతో భేటీ అయిన కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ఎస్. జైశంకర్, పీయూష్ గోయల్ తదితరులు

# పరిశ్రమలు కొత్తపుంతలు

>> దారులు ఏపి వైపు కన్నెత్తి చూడాలన్నా భయపడే స్థితికి చేరారు. సేవారంగంలో పెట్టుబడులు రాబట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రాయశక్తుల కృషి చేస్తుంది. సేవారంగం విస్తరిస్తే యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన, పర్యాటక రంగంపై దృష్టి పెట్టి స్థానిక యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం అడుగులు. మన రాష్ట్రంలో తయారైన వస్తు ఉత్పత్తిలో నాణ్యతను పెంచేందుకు, ఎంఎస్ఎంఈలతో స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన జరుగుతుంది. టెక్నాలజీ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తే చిన్న, మధ్య తరగతి పరిశ్రమల స్థాపన జరుగుతుంది. ఆయా పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం వలన వారు అవకాశాలను అందిపుచ్చుకుంటారు. దీంతో రెండు వైపులా లాభం ఉండటంతో ప్రభుత్వం ఎంఎస్ఎంఇల స్థాపనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. అంతేకే ఎంఎస్ఎంఇలకు అనుమతులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం సింగిల్ విండో పాలసీని అనుసరించడంపై పారిశ్రామికవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తే మెరుగైన ఫలితాలు అందిపుచ్చుకోవచ్చు పారిశ్రామిక వాడల్లో అంతర్గత రోడ్లు, అంతరాయం లేని విద్యుత్ సరఫరాలతో పాటు పారిశ్రామిక వాడలకు హైవేలకు అనుసంధానం, అలాగే నీటి సౌకర్యం గ్యాస్ సరఫరా, మెరైన్ అవుట్ ఫాల్ వంటి ఏర్పాటు చేయడం వలన అద్భుత ఫలితాలు సాధించగలమన్నారు.



సోమవారం నాగ్‌పూర్‌లో సౌరశక్తితో పనిచేసే ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ

# ముంచేస్తున్న 'గాలి'

## 2030 నాటికి 76 నగరాల్లో భారీగా పెరగనున్న వాయు కాలుష్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** దేశంలోని 76 నగరాల్లో వాయు కాలుష్యంపై సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సిఎస్‌టిఇపి) కాలక అధ్యయనం నిర్వహించింది. ఇందులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే కాలంలో టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడమే దీని లక్ష్యం. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాలు మాత్రమే ఉద్గారాలను 40 శాతం తగ్గించగలవని రెండున్నరేళ్లపాటు నిర్వహించిన అధ్యయనంలో తేలింది. అంతేకాదు 2019తో పోల్చితే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు 11 నుంచి 45 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా నగరాల్లో గాలి నాణ్యత పిఎం 10, పిఎం 2.5, ఎస్ఓ 2, ఎన్ఓ ఎక్స్ అనే నాలుగు నిర్దిష్ట కాలుష్య కారకాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం నిర్వహించింది. 2019ని ఆధార సంవత్సరంగా తీసుకొని 2030 నాటికి కాలుష్య కారకాలు ఎంతవరకు పెరుగుతాయి? లేదా తగ్గుతాయో తెలుసుకునేందుకు అధ్యయనం ప్రయత్నించింది. అధ్యయనం ఫలితాల్లో 70 శాతం కంటే ఎక్కువ నగరాల్లో రవాణా,



దేశీయ ఇంధన వినియోగ సర్వేలకు వ్యతిరేకంగా ధ్రువీకరించబడ్డాయి. ఆయా నగరాల్లో వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు సరైన ప్రణాళిక రూపొందించకపోతే 2030 నాటికి అత్యంత హానికరమైన వాయు కాలుష్య కారకమైన పిఎం 2.5 పరిమాణం పెరుగుతుందని అధ్యయనం పేర్కొంది.

వాయు కాలుష్యం తగ్గించేందుకు పరిశ్రమలు, రవాణా, నిర్మాణం, వ్యర్థాలను బహిరంగంగా కాల్చివేతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని.. తద్వారా నేషనల్ క్లీన్ ప్రోగ్రామ్ లక్ష్యాలను సాధించవచ్చని అధ్యయనం స్పష్టం చేసింది. బెంగళూరులో సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ నిర్వహించనున్న ఇండియన్ క్లీన్ ఎయిర్ సమ్మిట్ 6వ ఎడిషన్‌లో అధ్యయనం ఫలితాలను సంబంధించిన విజువలైజేషన్ పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.

# సార్! మీ పెళ్లెప్పుడు?

## 30 యేళ్లుగా ఇదే ఒత్తిడి: కాశ్మీరీ యువతల ప్రశ్నకు రాహుల్ జవాబు

**శ్రీనగర్, ఆగస్టు 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీముందు మరోసారి పెళ్లిప్రస్తావన వచ్చింది. వివాహం ఎప్పుడు చేసుకుంటా రనికాశ్మీరీ యువతలు అడిగినప్రశ్నకు జవాబిస్తూ ఇరవై 30 ఏళ్లుగా ఈ ఒత్తిడిని ఎదుర్కొంటున్నానని చెప్పారు. ఇటీవల జమ్ముకాశ్మీర్‌లోపర్యటించిన రాహుల్ శ్రీనగర్‌కు చెందిన పలువురు విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంలో పెళ్లి చేసుకోవడంపై కుటుంబసభ్యులనుంచి ఒత్తిడి వస్తోందా అని రాహుల్ వారిని ప్రశ్నించారు. అదే సమయంలో మీపెళ్లెప్పుడు అంటూ రాహుల్‌నే ఎదురుప్రశ్నవేసారు. దానికి నవ్వుతూ బదులిచ్చిన ఆయన 20-30 ఏళ్లనుంచి ఈ ఒత్తిడినిఅధిగమించా అంటూ సమాధానం ఇచ్చారు. వివాహం గురించి తదుపరిప్రణాళికలు ఏంటని రాహుల్‌నుప్రశ్నించగా ప్రస్తుతానికి అటు వంటిదేమీ లేదని అన్నారు. అయినావాటిని తోసిపుచ్చలేమనిచెప్పారు. దాంతో వివాహనికి మమల్ని ఆహ్వానించండి అంటూ అక్కడున్న విద్యార్థినులుకోరగా తప్పకుండా పిలుస్తానంటూ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఇందుకు



సంబంధించినవిడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ఈ ఏడాదిజరిగిన లోకసభ ఎన్ని కల సమయంలో కూడా రాహుల్ వివాహం గురించి ప్రస్తావన వచ్చింది. సోదరి ప్రియాంక గాంధీతోకలిసి రాయ్‌బరేలీలో ఎన్నికలప్రచా రంలో పాల్గొన్న ఆయనకు పార్టీ అభిమానుల నుంచి ఇదే ప్రశ్న ఎదురయింది. పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అన్న ప్రశ్నకు ఇక తొందరగా చేసుకోవాలి అని బదులిచ్చారు.

# విద్యుత్ సిబ్బంది బదిలీలకు మార్గదర్శకాలు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్థల్లో బదిలీల కసరత్తును అధికారులు ప్రారంభించారు. ప్రజలతో నేరుగా సంబంధాలున్న విభాగాల్లో పనిచేసే సిబ్బంది ఒకే చోట ఐదేళ్లు అంతకుమించి పనిచేస్తున్న వారిని బదిలీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. బదిలీల మార్గదర్శకాల ప్రకారం సిబ్బంది జాబితానువిద్యుత్ సంస్థలు సిద్ధంచేస్తున్నాయి. ప్రజలతో నేరుగా సంబంధాలుండే దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ కేంద్ర విద్యుత్ పంపిణీ సంస్థ, తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ ఐదేళ్లు అంతకుమించి ఒకే చోట పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేయాలని నిర్ణయించారు. ఏ సంస్థ పరిధిలో ఎంత మంది బదిలీ పరిధిలోకి వస్తారన్న జాబితాను అధికారులు సిద్ధం చేస్తున్నారు.

మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో తమకు అనుకూలమైన పోస్టింగుల కోసం ఇప్పటికే ఎవరిస్థాయిలో వారు ప్రయత్నాలు మొదలుపెట్టారు ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో లను నేరుగాప్రజలతో సంబంధాలు లేని విభాగాలు లుగా సంస్థలు పరిగణించాయి. ఈ రెండు సంస్థల్లో కేవలం అభ్యర్థనల మేరకే బదిలీలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు అంతర్గత ఉత్తర్వులిచ్చారు.

# వెంకట రెడ్డిపై విచారణ

>> కార్యదర్శి నుంచి అనుమతి పొందారు. ప్రాథమిక విచారణ కొనసాగిస్తున్నారు. ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలుచేపట్టనున్నారు. విజి వెంకటరెడ్డి ఈనెల 31న పదవీ విరమణ చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఆయన సస్పెన్షన్‌లో ఉన్నందున పదవీ విరమణ చేయడం సాధ్యం కాదు. గనుల లీజులకేటాయింపు, ఇసుక టెండర్ల ఖరారు. ఒప్పం దాల్లో వెంకటరెడ్డి పలు నిబంధనలు ఉల్లం ఘించి అక్రమాలకు పాల్పడినట్లు ఏసిబి గుర్తించింది. వాటికి సంబంధించిన దస్త్రాలను పరిశీలిస్తోంది. ఇసుక గుత్తేదారు సంస్థ జెపి పవర్ వెంచర్స్ ప్రభుత్వానికి రూ.800 కోట్లు బకాయి ఉన్నప్పటికీ సంస్థకు ఎన్‌వోసీ ఎలా జారీ చేశారు. ఎవరి ఆదేశాలమేరకు చేశారని వివరాలు సేకరిస్తోంది.

# రెవెన్యూ సదస్సులు

>> రోజు సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. భూ ఆక్రమణలు, 22 ఏ భూముల ఆక్రమాలతో పాటు అన్ని రెవెన్యూ సంబంధిత సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రతి గ్రామానికి తాహశీల్దార్‌తో పాటు ఏడుగురు అధికారులు వచ్చి ప్రజల నుండి అర్జీల స్వీకరిస్తారని చెప్పారు. ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేసి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి సమస్యపై విచారణ జరిపి ఏం చర్యలు తీసుకున్నామో ఫిర్యాదుదారులకు తెలియజేస్తామని చెప్పారు. చంద్రబాబు నేతృత్వంలో ఈ అన్యాయానికి అడ్డకట్టవేస్తుంద న్నారు. భూముల హక్కుదారులకు వర్తింపచేస్తామన్నారు. రూ.700 కోట్లు పెట్టి మాజీ సిఎం జగన్ భూ సర్వే రాళ్లపై పేర్లు వేయించుకున్నాడన్నారు.రాష్ట్రంలో త్వరలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తామన్నారు.

వారికి ఏ వ్యాగానాలైతే చేసామో వాటిని పరిష్కరిస్తామన్నారు.ఇకపై జిల్లా,నియోజకవర్గాల స్థాయిలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ఇక్కడ తీసుకుని ప్రతి అర్జీకి పరిష్కారం ఉంటుందన్నారు.

## ప్రత్యేక చర్యలు

>> లను గుర్తించేందుకు స్పీడ్ గన్లు, బ్రీత్ ఎనలైజర్లు, డ్యాష్ బోర్డు కెమెరాలు, ట్యాబ్స్ కొనుగోలు కోసం 10.69 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపగా గత ప్రభుత్వం మూలన పడేసింది. వీటికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించింది. రహదారులపై వేగంగా వస్తోన్న వాహనాలను గుర్తించి వారికి జరిమానాలు విధించడం సహా తగిన చర్యలు తీసుకునేందుకు నిధులు అవసరం. వాటిని ఇవ్వాలని కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. సీఎం చంద్రబాబు వీటన్నింటికీ తక్షణం నిధులు కేటాయింపులు జరిపి కొనుగోలు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు.

## ఘోర ప్రమాదం

>> ఉండారు. లారీ లోయలో పడి లారీ డ్రైవర్ కూడా మరణించారు. ఐదు మంది అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలాన్ని కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అక్కిరెడ్డిపల్లె సిఐ కొండా రెడ్డి, రామాపురం ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి, సిబ్బంది, సిఐడిన్న ఎస్ఐ సిబి మృతులను కారులో నుండి బయటకు లాగారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు.

## లొంగుబాటు

>> పాడియంలపైనా రివార్డు ఉన్నాయి. మావోయిస్టుభావజాలంపట్ల నిరాశ ఉద్యమనేతల దౌర్జన్యాలను ఎత్తిచూపుతూ వారు లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు.తమ ఎదుట లొంగిపోయిన వారికి రూ.25 వేలు చొప్పున సాయంతోపాటు ప్రభుత్వ పాలసీ ప్రకారం పునరావాసాన్ని కల్పిస్తామని ఎస్పీ వెల్లడించారు. బీజాపూర్ జిల్లాలో ఈ ఏడాదిలో ఇప్పటివరకు 170 మంది సరెండర్‌కాగా 346 మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారని ఎస్పీ తెలిపారు.

## అన్న క్యాంటీన్లు

>> దీనిపై కమిటీ వేశామన్నారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలుంటాయన్నారు. పురపాలకశాఖలోని సమస్యలను ఆదినెలల్లో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలిసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు.

# రష్యా దాడులను తిప్పికొట్టేందుకు సహకరించాలి

## యూరోపియన్ దేశాలకు జెలెన్‌స్కీ విజ్ఞప్తి

**కీవ్, ఆగస్టు 26:** రష్యా చేస్తున్న వైమానిక దాడులను తిప్పికొట్టేందుకు యూరోపియన్ దేశాలు సహకరించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ విజ్ఞప్తిచేసారు. వందకుపైగా క్షిపణులు, మరో వందకుపైగా డ్రోన్లసాయంతో రష్యా ఏకకాలం దాడులను ప్రారంభించిందని, వీటివల్ల యూరోపియన్ దేశాలకు సమీపంలో ఉన్న ప్రాంతాల్లోనే విపరీత నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని మా క్షేత్రాలతోపాటు మా ఏవియేషన్ రంగం, యూరోపియన్ పొరుగు దేశాలు సమిష్టిగా కృషిచేస్తున్నామని, ఎఫ్ 16 యుద్ధవిమానాలు మాకు వైమానిక రంగంలో రక్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఇదే సమైక్య కొనసాగితే మధ్యప్రాచ్యంలో యూరోపేకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రతిరోజూ కూడా జీవితాలకు, ప్రాణాలకు సమాన విలువలే ఉంటాయని ఆయన అన్నారు. ఇరాన్ క్షిపణు లను కూల్చివేసేందుకు ఏవిధంగా అమెరికా ఇజ్రాయిల్‌కు సాయపడుతున్నదో తెలుసుకో వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇతర భాగస్వామ్య దేశాలు మాకు సాయం అందించే సామర్థ్యంతో ఉన్నాయని, ఈ ఉగ్రవాదం నిలిపివేసేందుకు వాటికి అపారమైన అవకాశాలున్నాయిజెలెన్‌స్కీ పేర్కొన్నారు.

# కేఫ్ ఓనర్‌పై కాల్పులు జరిపిన నిందితులు

## ఐదుగురు అరెస్టు

**న్యూఢిల్లీ,ఆగస్టు 26:** వాయవ్య ఢిల్లీలోని సత్యానికేతన్ ప్రాంతంలో ఒక కేఫ్ బయట జరిగిన వాగ్వాదంలో కాల్పులు జరిగాయి. ఇందుకు సంబంధించి ముగ్గురు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టుచేసారు. గ్లాస్ టేబుల్‌పై కూర్చునే అంశంపై కేఫ్ యజమానితో వాగ్వాదానికి దిగిన వ్యక్తులు వివరకు కాల్పులు జరిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వెళ్లిన పోలీసులు అహ్మద్,బెరెంగజేబ్ అలియాస్ మంగల్ అలియాస్ మోను అనే వ్యక్తులను అరెస్టు చేసారు. మరో ముగ్గురిని ఆతుల్, జావేద్, ఆదిల్‌గా గుర్తించి వారినికూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితుల ఈశాన్య ఢిల్లీలోని జహంగీర్‌పురికి చెందినవారిని, అహ్మద్ పుట్టినరోజును జరుపుకునేందుకు ఈ కేఫ్‌కు వచ్చినట్లు తెలిపింది. జావేద్ ముందు కేఫ్ ఓనర్‌పై కాల్పులు ప్రారంభించారు. ఆతనిపై పాత నేర చరిత్రకూడా ఉందని, ఆదిల్ అయితే నిరుద్యోగి అని తేలింది. అహ్మద్ ఒక పస్సీర్ వెండార్ అని ఆతడు మహీంద్రా థార్ వాహనాన్ని ఈ పార్టీకోసం మిత్రులకోసం తెచ్చినట్లు తేలింది. ఆతని మేనమామపేరిట ఈ వాహనం రిజిస్టరు అయి ఉంది. డిసిపి రోహిత్‌మీనా మాట్లాడుతూ నిందితుడి ఎస్‌యువిలో అక్రమ ఆయుధాలు ఉన్నాయని, అందువల్లనే వీటన్నింటిని జప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాత్రి తొమ్మిది గంటలకు సౌత్ క్యాంపస్ పోలీస్ స్టేషన్‌కు కాల్‌వచ్చిందని వెంటనే అప్రమత్తం అయినట్లు తెలిపారు. కేఫ్ సిబ్బంది మాట్లాడుతూ కొందరు వ్యక్తులు రాత్రి 8.30 గంటలకు కేఫ్‌లో తినేందుకు వచ్చారని, ఒక గ్లాస్ టేబుల్‌పై ఒకరు కూర్చున్నారని, కేఫ్ యజమాని అభ్యంతరంచెప్పడని అక్కడినుంచి ఘర్షణ మొదలయిందని డిసిపి తెలిపారు. ఆ తర్వాత మరికొందరుఅక్కడికి వచ్చి ఘర్షణ పెద్దదిచేసారని, వచ్చినవారిలో ఒకరు గాలిలోకి కాల్పులుజరిపినట్లు కేఫ్ సిబ్బంది తెలిపారు. వాగ్వాదం చిలికిచిలికి పెద్దది అయిందని, అదే కాల్పులకు దారితీసిందన్నారు. మంగల్, ఆతుల్ ఇద్దరూ కూడా వాహనంపై మాస్కులతో వెళ్లారు అమ్ముతుంటారని డిసిపి తెలిపారు. పోలీసులు సిసిటివి ఫుటేజ్‌ను స్వాధీనంచేసుకుని ఆధారా లను రాబడుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణమాసం, వర్షఋతువు, కృష్ణపక్షం,
సప్తమి రా. 1.34,
రోహిణి మ. 3.37,
వర్జ్యం ఉ. 7.43-9.18,
దు.కా. ఉ. 8.32-9.22,
2) రా. 11.35-12.25
2) రా. 9.16-10.53
రాహుకాలం - మ. 3.00-4.30

## వారఫలం

మేషం: దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుతాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

వృషభం: ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

మిథునం: ప్రత్యర్థులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

కర్కాటకం: ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనాలు కొంటారు.

సింహం: గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది.

కన్య: ఉద్యోగులకు అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్వల్పధనలాభం.

తుల: ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

వృశ్చికం: రాజకీయ, సాంస్కృతిక రంగాలలోని వారికి ప్రోత్సాహం లభిస్తుంది. వాహనయోగం.

ధనుస్సు: రుణబాధల తొలగి ఊరట చెందుతారు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరం: బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

కుంభం: కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

మీనం: వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND

Results of 26/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 360366
2nd Prize Rs.7000/- 97876
3rd Prize Rs.3500/-
05596 10088 11595 15792 26977
52598 63699 69466 70637 94357
4th Prize Rs.200/-
1125 4060 5422 5776 6287
6578 6628 7494 8143 9760
5th Prize Rs.100/-
2170 3337 3544 3918 4934
5275 6460 9245 9700 9920
6th Prize Rs.50/-
0008 1427 3943 5472 7495 9015
0066 1757 3980 5489 7501 9186
0110 1758 4045 5655 7537 9242
0191 1888 4143 5809 7670 9297
0395 1925 4204 5932 8064 9337
0625 2067 4303 5996 8226 9392
0867 2330 4360 6020 8330 9405
0880 2366 4444 6077 8352 9499
0995 2395 4660 6463 8427 9559
0997 2412 4671 6544 8456 9562
1023 2509 4682 6573 8469 9637
1145 2521 4715 6577 8471 9655
1197 2677 4837 6722 8548 9839
1233 3028 4891 6725 8757 9921
1246 3293 4971 7015 8780 9974
1393 3507 5145 7153 8826
1425 3540 5211 7279 8974

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 603540
2nd Prize Rs.7000/- 93106
3rd Prize Rs.3500/-
10284 12770 28053 32294 62229
63209 77570 80974 83843 95158
4th Prize Rs.200/-
0503 0633 2844 2953 3081
5039 8801 9633 9873 9994
5th Prize Rs.100/-
0037 1155 2031 3589 5376
5901 6065 6097 6223 9995
6th Prize Rs.50/-
0155 1825 3146 4709 5840 7766
0231 1967 3473 4976 5843 7912
0232 2123 3618 5003 6262 8111
0240 2155 3629 5028 6324 8388
0371 2187 3652 5042 6341 8410
0439 2219 3659 5102 6354 8659
0587 2239 3678 5106 6392 8749
0693 2273 3915 5120 6636 9049
0890 2357 4128 5121 6645 9081
0917 2420 4264 5249 6929 9362
0938 2481 4332 5327 7105 9432
0978 2524 4410 5391 7267 9580
1352 2644 4413 5431 7355 9825
1408 2658 4514 5498 7389 9896
1418 2714 4538 5575 7411 9917
1662 2904 4612 5696 7417
1705 2921 4682 5823 7729

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 488944
2nd Prize Rs.7000/- 15251
3rd Prize Rs.3500/-
02071 26172 30475 31176 49155
49387 61592 70318 95401 96202
4th Prize Rs.200/-
0306 4570 4969 7267 7412
8417 8518 8620 9049 9768
5th Prize Rs.100/-
0257 0297 3453 4499 5197
5558 5906 6397 7794 9619
6th Prize Rs.50/-
0084 1935 3897 5106 6319 8008
0096 1961 3916 5163 6323 8544
0108 2133 4003 5277 6342 8584
0124 2211 4049 5466 6428 8604
0336 2270 4101 5478 6442 8720
0671 2316 4326 5509 6667 8779
0956 2480 4440 5510 6781 8928
1170 2718 4644 5597 6831 9024
1294 2731 4730 5648 6841 9059
1316 2829 4808 5810 6942 9071
1322 2844 4837 5890 7427 9221
1368 2884 4902 6043 7502 9416
1464 2953 4910 6056 7503 9446
1588 3369 4931 6079 7553 9637
1681 3409 4993 6093 7738 9959
1830 3659 5021 6214 7787
1877 3746 5033 6250 7882

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 732239
2nd Prize Rs.7000/- 86937
3rd Prize Rs.3500/-
15791 11002 23662 37649 40407
50064 76635 76921 93253 94752
4th Prize Rs.200/-
1447 2351 2949 3584 4292
4642 4799 8580 9003 9943
5th Prize Rs.100/-
1963 2198 2839 3299 4145
6142 7332 8612 8972 9036
6th Prize Rs.50/-
0017 1823 3043 4906 6744 8311
0172 1859 3263 5168 7044 8359
0551 1962 3286 5320 7054 8419
0575 2010 3347 5447 7060 8516
0718 2055 3524 5542 7098 8632
0898 2249 3590 5546 7109 8641
0916 2275 3736 5592 7205 8833
0930 2371 3853 5668 7207 9069
0931 2600 4020 5888 7213 9105
0950 2621 4068 5973 7301 9241
1052 2623 4190 6052 7387 9304
1067 2701 4224 6096 7570 9394
1099 2770 4391 6213 7611 9701
1401 2857 4552 6365 7737 9816
1561 2875 4685 6369 7739 9969
1609 2924 4865 6427 8049
1651 2989 4872 6459 8156

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 214329
2nd Prize Rs.7000/- 08313
3rd Prize Rs.3500/-
04528 09995 17187 43714 50235
65582 70976 85520 90876 93732
4th Prize Rs.200/-
1111 1204 1270 2383 3017
3304 6456 7421 7822 8924
5th Prize Rs.100/-
0519 0927 3146 3436 4607
5053 7047 8289 9063 9327
6th Prize Rs.50/-
0104 1373 2863 5013 7281 8789
0204 1466 2954 5034 7335 8868
0238 1612 3083 5569 7338 8899
0288 1753 3215 5753 7343 8927
0383 1813 3341 5796 7430 8961
0567 1927 3412 5865 7614 9177
0651 1983 3522 5885 7633 9186
0826 2022 3624 5915 7722 9201
0847 2142 3673 5998 7786 9283
0974 2149 3729 6110 7828 9372
0985 2218 3901 6454 7880 9686
1005 2244 4180 6508 7952 9716
1030 2326 4252 6814 8224 9810
1049 2402 4415 6902 8320 9855
1055 2683 4618 6948 8439 9912
1175 2756 4639 7046 8605
1356 2812 4648 7162 8769

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 972718
2nd Prize Rs.7000/- 93370
3rd Prize Rs.3500/-
07108 20632 35222 41675 57368
82440 89392 89888 90104 99926
4th Prize Rs.200/-
0859 1120 2178 2536 3019
3440 4196 4622 5483 7549
5th Prize Rs.100/-
1747 1801 2558 3042 4043
6762 7063 7686 9235 9864
6th Prize Rs.50/-
0283 1734 2469 4348 7157 8769
0345 1755 2987 4377 7314 8797
0351 1769 3063 4447 7375 8886
0475 1852 3092 4478 7415 8902
0572 1868 3171 4638 7523 8918
0659 1955 3283 5076 7540 8951
0747 1972 3345 5081 7627 9285
0759 2094 3375 5228 7663 9320
0787 2097 3388 5398 7694 9425
0928 2168 3592 5652 7795 9511
1091 2183 3605 5680 7918 9526
1169 2256 3611 6193 7977 9753
1245 2337 3889 6385 8041 9940
1299 2370 3967 6576 8130 9950
1352 2396 4140 6601 8216 9993
1490 2403 4199 6614 8453
1547 2460 4247 6671 8462

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 653186
2nd Prize Rs.7000/- 98605
3rd Prize Rs.3500/-
03642 06455 20140 41088 41614
43986 44091 46146 63556 95695
4th Prize Rs.200/-
0469 0715 2385 3279 3869
4191 5890 6756 7184 8340
5th Prize Rs.100/-
0210 0452 3365 4459 5651
6647 7284 8171 9234 9574
6th Prize Rs.50/-
0032 2313 3302 4533 6022 8275
0034 2330 3318 4623 6645 8299
0137 2409 3355 4707 6712 8331
0138 2437 3415 4716 6902 8430
0367 2449 3493 4748 7173 8573
0627 2455 3511 4761 7212 8646
0719 2468 3782 4913 7325 8841
0835 2473 3842 4949 7370 8887
1193 2830 3885 4958 7562 8928
1287 2903 3920 5137 7577 8940
1322 2968 3946 5242 7727 9129
1482 2975 3958 5263 7891 9351
1530 3001 3969 5310 7970 9621
1859 3029 4015 5612 8071 9634
1995 3102 4107 5627 8105 9953
2075 3219 4151 5766 8192
2239 3288 4176 6359 8203

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 956748
2nd Prize Rs.7000/- 79935
3rd Prize Rs.3500/-
18435 23927 25608 32664 35542
36025 42507 56073 85181 91189
4th Prize Rs.200/-
2905 3479 4286 5826 6297
7337 7512 8188 8546 9511
5th Prize Rs.100/-
3029 3484 5368 5405 6174
6632 6705 6793 7476 9214
6th Prize Rs.50/-
0112 1965 3442 5011 6785 8164
0268 2128 3521 5100 7195 8179
0310 2440 3704 5149 7257 8238
0352 2459 3868 5243 7294 8248
0529 2488 3925 5296 7295 8337
0537 2504 3935 5307 7323 8359
0664 2522 3946 5316 7467 8403
0682 2596 3953 5481 7626 8551
0816 2604 4114 5793 7763 8883
0839 2618 4139 5933 7777 9183
0896 2695 4266 6059 7789 9286
1046 2876 4304 6085 7818 9440
1104 3019 4349 6247 7926 9752
1196 3031 4424 6261 7951 9811
1412 3089 4555 6292 7998 9957
1436 3235 4587 6640 8025
1565 3242 4862 6726 8149

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 613234
2nd Prize Rs.7000/- 70095
3rd Prize Rs.3500/-
00708 01498 18163 30900 33297
62590 83351 85312 93306 99296
4th Prize Rs.200/-
1062 2640 3729 3734 4689
6053 6334 7095 8425 8626
5th Prize Rs.100/-
1967 1978 2131 4031 4381
5702 7309 7966 8252 8522
6th Prize Rs.50/-
0064 1614 3194 5044 7579 8636
0155 1768 3242 5076 7637 8642
0230 1966 3271 5190 7767 8655
0276 1983 3305 5567 7791 8928
0324 2134 3366 5800 7835 9039
0464 2257 3379 5808 7867 9042
0473 2578 3402 5845 7892 9050
0742 2582 3604 6012 7902 9153
0745 2603 3702 6137 7958 9160
0798 2607 3747 6233 8092 9202
1220 2619 3774 6280 8200 9519
1291 2691 3855 6546 8206 9552
1360 2751 3997 6836 8302 9587
1456 2942 4065 6849 8373 9758
1519 2962 4233 7122 8501 9801
1528 3017 4313 7406 8608
1538 3050 4652 7430 8625

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 863621
2nd Prize Rs.7000/- 91879
3rd Prize Rs.3500/-
13287 33809 44353 49768 66909
83254 86591 90165 96687 99778
4th Prize Rs.200/-
1314 2731 3150 3492 3610
3823 4800 6050 9666 9890
5th Prize Rs.100/-
1676 3976 4502 4507 5661
5735 6124 9019 9530 9894
6th Prize Rs.50/-
0000 1304 2827 4600 6732 8154
0285 1354 3022 5150 6978 8192
0289 1456 3056 5178 6994 8208
0398 1477 3075 5243 7003 8306
0434 1512 3123 5349 7252 8394
0672 1819 3155 5351 7253 8607
0711 1864 3203 5368 7270 9097
0712 1998 3208 5439 7281 9159
0778 2015 3246 5966 7419 9418
0835 2021 3360 5986 7455 9755
0885 2119 3497 6018 7569 9779
0942 2140 3505 6221 7591 9831
0954 2163 3779 6280 7718 9834
0963 2268 3885 6335 7743 9898
1044 2474 4063 6354 7783 9941
1053 2554 4398 6709 7898
1265 2626 4463 6730 7954

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 819370
2nd Prize Rs.7000/- 24571
3rd Prize Rs.3500/-
13449 13510 35770 46434 46681
57181 68825 79751 81410 92498
4th Prize Rs.200/-
0365 1241 1657 2415 3097
3490 4123 4768 6733 8095
5th Prize Rs.100/-
0141 0995 2913 3582 4197
4268 4773 6742 7167 8793
6th Prize Rs.50/-
0022 1549 3677 5379 7345 9016
0065 1604 3939 5439 7356 9101
0153 1657 3945 5472 7635 9131
0331 1895 4446 5680 7712 9382
0337 1927 4465 5740 7816 9512
0463 1937 4548 5802 7993 9534
0591 2100 4572 6050 8008 9549
0650 2145 4669 6081 8013 9685
0660 2257 4686 6082 8025 9736
0731 2337 4840 6663 8176 9776
0758 2597 4921 6806 8346 9798
1123 2625 5074 6901 8422 9948
1225 2987 5152 6989 8644 9997
1309 3078 5165 7002 8695
1472 3380 5189 7264 8943

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 745681
2nd Prize Rs.7000/- 78361
3rd Prize Rs.3500/-
12620 12965 23141 23787 34996
56237 56906 67623 89487 91322
4th Prize Rs.200/-
0001 3210 4383 4711 4904
5336 5663 6502 8441 9900
5th Prize Rs.100/-
1527 1730 2764 2834 3627
4487 4975 6648 9216 9645
6th Prize Rs.50/-
0257 1727 3570 5645 6762 8911
0367 1755 3653 5667 6900 8915
0444 1772 3841 5706 7096 9074
0463 2038 3991 5722 7212 9112
0477 2223 4136 5733 7356 9140
0482 2287 4196 5793 7487 9196
0522 2332 4252 6039 7781 9199
0612 2414 4265 6140 7799 9206
0629 2434 4650 6264 7806 9207
0960 2635 4804 6327 7846 9374
1211 2810 4808 6390 8108 9490
1331 2930 5029 6397 8139 9593
1409 3201 5066 6448 8258 9871
1511 3299 5221 6482 8759 9901
1539 3386 5465 6525 8765 9964
1578 3400 5499 6532 8836
1666 3493 5592 6726 8859

27-8Pg3exHMNWJQE.qxd:27-8Pg3exHMNWJQE.qxd 01/01/01 8:44 AM Page 1






## కన్నులపండువగా శ్రీకృష్ణుని గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త** శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి సమీపంలోని 'శ్రీకృష్ణుని ఆలయంలో' సంఘానికి చెందిన చెంచురత్నం యాదవ్ పర్యవేక్షణలో సంబరాలను ఘనంగానిర్వహించారు. శ్రీకృష్ణునికి వేదమంత్రోర్చరణలతో పుష్పయాగాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పట్టణానికి సమీపంలోని అఖిల భారతయాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీకృష్ణాలయంలో సోమవారం అష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతమైన పుష్పాలతో ప్రత్యేక ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉభయదాతలుగా సి.చెంచు రత్నం కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అర్చకులు ఆధ్వర్యంలో మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రోర్చరణలతో వివిధ రకాల పుష్పాలను స్వామి అర్చనకు వినియోగించారు. చివరగా తులసీదళంతో స్వామివారిని అర్జించి పుష్పయగాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. తదనంతరం స్వామివారికి దూప,దీప నైవేద్యాలను శాస్త్రోక్తంగా సమర్పించారు. పట్టణ నలుమూలల నుండి భక్తజనాలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి పుష్పయాగంలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తజనానికి ఆలయం తరపున తీర్థప్రసాదాలను అందించారు. ఉదయం శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహానికి పూల మాల విశేషాలంకరణ చేపట్టి ఆలయం నుంచి పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం ముందు కోలాటాలు,మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ రకాలైన డ్రమ్స్‌తో గ్రామోత్సవం సాగింది.

ఈ పుష్పయాగ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం నాయకులు సి.చెంచురత్నంయాదవ్, డాక్టర్. చంద్రశేఖర్, కామేష్‌యాదవ్, మునిరాజ యాదవ్, రామకృష్ణయాదవ్ పలువురు యాదవ సంఘ సభ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



## కృష్ణాష్టమి శుభాకాంక్షలు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలును సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ శ్రీ కృష్ణభగవానుడు మీ కుటుంబాన్ని ఆనందంతో ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నాను. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీ కృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమే. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపా కటాక్షం రాష్ట్రంపై సదా ఉండాలని కోరుకుంటున్నాను.

## 12వ పిఆర్‌సిని వెంటనే నియమించాలి

విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 12 వ వేతన సవరణ కమిషన్ ను వెంటనే నియమించాలని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు. ఆ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ వెంటనే మధ్యంతర భృతి చెల్లించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు పాత శ్లాబుల ప్రకారం పింఛను చెల్లించాలని ఒప్పంద ఉద్యోగులందరినీ క్రమబుద్ధీకరించాలన డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దామోదరరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణానంతర సదుపాయాలను వెంటనే చెల్లించాలని పొరుగు సేవల ఉద్యోగులకు సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి ఏపీ జేఏసీ అమరావతిలో ఖాళీ అయిన స్థానాల్లో రాష్ట్ర కోశాధికారిగా కె.సంగీతరావు, కో-ఛైర్మన్‌గా జె.శ్రీనివాసరావు, రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా ప్రసాదరావు, రాష్ట్ర కార్యదర్శిగా ఆంజనేయ కుమార్‌ను నియమించారు.

## ఇస్రో మిడిల్ లెవల్ మేనేజర్లకు శిక్షణ

### - షార్‌లో వారంరోజుల పాటు కార్యక్రమం




షార్‌లో ఇంజినీర్లతో సమావేశమైన శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 26 ప్రభాతవార్త** మానవ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వారంరోజుల పాటు సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో స్ట్రక్చర్డ్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. సోమవారం శ్రీహరికోటలోని బ్రహ్మప్రకాష్ హాల్లో ఈ శిక్షణా తరగతులు మొదలయ్యాయి. ఇస్రోలో వివిధ రకాల ప్రాజెక్టులు రూపొందుతున్నాయని, వాటిని ఏ విధంగా జరపాలన్న అంశం మీద ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ పేర్కొన్నారు. వివిధ ఇస్రో కేంద్రాల నుంచి 40 మంది మిడిల్ లెవల్ మేనేజర్లకు ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు. షార్ డైరెక్టర్ రాజరాజన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ముఖ్య అతిథిగా యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ ఎం.శంకరన్ పాల్గొన్నారు. ఇస్రో సీనియర్ శాస్త్రవేత్తలు, ఇండస్ట్రి నిపుణులు,

అకడమిక్ నిపుణులు, వివిధ ప్రాజెక్టుల మేనేజ్‌మెంట్ ఇంజినీర్లకు శిక్షణ ఇస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంపిసి డిప్యూటీ డైరెక్టర్ జి. రమేష్‌బాబు, అసోసియేట్ డైరెక్టర్ ఎ.సయ్యద్ హమీద్, ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరుస సెలవులతో కొండ కిటకిట

### - వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,ఆగస్ట్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం,వరుససెలవులుతో తిరుమలకు భక్తులు పోటెత్తారు. సోమవారం కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు సెలవులు రావడంతో గత శనివారం నుండి ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారాయి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో సోమవారం కూడా కొండ కిటకిటలాడుతోంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## పారిశ్రామివేత్తలుగా ఎదిగేందుకు 'ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం'

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఉన్నా వివిధ వర్గాలకు చెందిన యువతకు బాసటగా నిలవాలని ఏపీ ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేస్తుంది. "ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం" అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకు వచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. బీసీ ఆర్థికంగా వెనుకబడిన తరగతులు, కాపు యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పరిశ్రమల సిలబస్‌కు అనుగుణంగా 4 లేదా 6 వారాలు శిక్షణ అందించనున్నారు. ఒక్కో అభ్యర్థిపై అయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి భరించనున్నారు. ఏటా 2000 ల మందిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందులో 1000 మంది బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులను చెందిన 500 మంది, కాపు సామాజిక వర్గం నుంచి 500 మంది ఉండనున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయా వర్గాల నుంచి ఒక్కో బ్యాచ్‌కు 30 మంది చొప్పున ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నారు. ఈడీపీ కార్యక్రమం ఏడాది పొడవునా కొనసాగేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. శిక్షణకు ఎంపిక చేసేందుకు ప్రత్యేక విధానం, ప్రశ్నావళిని అనుసరించనున్నారు.

## సునామీలా శివభక్తులు:వందల సంఖ్యలో అభిషేకాలు

### రాహుకేతుదోష నివారణ పూజలకు గంటల కొద్దీ నిరీక్షణ



**శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం ఇసుకేస్తే రాలనంత రద్దీచోటు చేసుకుంది.సోమవారం శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకాలు జరుపుటకుభక్తులు తండోపతండాలుగా వస్తారు.అయితే సోమవారం గోకులాష్టమి,కృత్తిక కావటంతో తమిళనాడుకు చెందిన భక్తులు సునామిలా కదలి వచ్చారు. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. దక్షిణ కైలాసంలో వెలసిన కృష్ణుని ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి.

మహిమాన్వితమైన రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఓ వైపు సామాన్య భక్తులు శివయ్య దర్శనం, రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు తహ తహ లాడగా విఐపిలు లెక్కలేనంత మంది వచ్చారు.అయితే ఆలయ ప్రోటోకాల్‌మేరకు ఎవ్వరికి ఇబ్బంది లేకుండా డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పిఆర్ఓ రవి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు,సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.వచ్చిన విఐపిలకు ఛైర్మెన్ అంజూరు శ్రీనివాసులు భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనాలకు ఏర్పాట్లు చేసారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడింది. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది.సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల అభిషేకాలకు వందలాది మంది హాజరయ్యారు. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు.ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 4 వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది.సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే స్వామి అమ్మవార్ల పూజలకు విశేష సంఖ్యలో హాజరయ్యారు.ఇక అభిషేకాల పరిస్థితి పరిశీలిస్తే 190 జరిగాయి,మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 39 రాహుకేతుదోష నివారణ పూజలు 4438 ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా 4448 మంది ప్రవేశించారు.ప్రదోష నంది సేవలో 26 మంది పాల్గొన్నారు.ఆలయంలో కొత్తగా ప్రవేశ పెట్టిన నిత్యకళ్యాణానికి భక్తుల నుంచి స్పందన వచ్చింది, సోమవారం 12 కళ్యాణోత్సవాలు జరిగాయి.పాతికవేల మంది దర్శనం చేసుకున్నట్లు రికార్డు అయ్యింది.

**శివయ్య సేవలో విఐపిలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం పలువురు అతిథులు వచ్చారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ దేవాదాయశాఖ కమషనర్ హనుమంత రావు కుటుంబసభ్యులతో తదితరులు హాజరై పూజలు జరిపించుకున్నారు. అభిషేకాల్లో పాల్గొన్నారు.

## యుపిఎస్ పథకంతో పెన్షనర్లకు సామాజిక భద్రత - రైల్వేలో విజయోత్సవాలు



కేంద్రం యుపిఎస్ పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెట్టిన నేపథ్యంలో సంబరాలు జరుపుకుంటున్న రైల్వే కార్మికులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26 ప్రభాతవార్త:**కేంద్ర ప్రభుత్వ సర్వీసులో ఏకీకృత పెన్షన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం పట్ల రైల్వే వర్గాల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం స్థానిక రైల్వే సి అండ్ డబూల్య డిపో , డీజిల్ షెడ్ తదితర కార్యాలయాల్లో రైల్వే కార్మికులు కేకులు కట్ చేసి విజయోత్సవ సభలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో అఖిల భారత రిటైర్డ్ రైల్వే మెన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ డివిజనల్ కార్యదర్శి మస్తాన్‌వలి, సిసిఎస్ డైరెక్టర్ సుధాకర్ తదితరులు కేకులు కట్ చేసి విజయోత్సవ సభలను ఘనంగా జరుపుకున్నారను. ఈ కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ.. ఉద్యోగుల నుంచి పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ కోసం డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ పై ప్రవేశ పెడుతున్నట్లు కీలక ప్రకటన చేసిందన్నారు. జాతీయ పెన్షన్ స్కీమ్‌కి బదులుగా కొత్తగా ఏకీకృత పెన్షన్ స్కీమ్ ప్రారంభించాలని నిర్ణయించిం దన్నారు. ఎన్‌పిఎస్ పథకాన్ని మెరుగు పరచాలని దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలంగా అనేక పోరాటాలు, ఉద్యమాలు చాలా రోజులుగా డిమాండ్ చేస్తున్నారన్నారు. ఇందులో సంస్కరణల కోసం ఏప్రిల్ 2023లో ప్రధాని నరేంద్రమోదీ డాక్టర్ సోమనాథన్ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీ వందకుపైగా ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలతో సంప్రదింపులు జరిపిందని, దాదాపు అన్ని రాష్ట్రాలతోనూ చర్చలు జరిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలకు సైతం ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఈ అంశాన్ని ప్రధాని సీరియస్‌గా తీసుకొని కమిటీ సిఫార్సుల మేరకు ఏకీకృత పింఛన్ స్కీమ్‌కు ప్రభుత్వం ఆమోదిం చిందన్నారు. 25 ఏళ్ల పని చేసే ఉద్యోగికి పూర్తి పెన్షన్ వస్తుందని ప్రభుత్వం పేర్కొంది. యూపిఎస్ స్కీమ్ ద్వారా దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు లబ్ది పొంద నుండగా 1 ఏప్రిల్ 2025 నుంచి అమలులోకి రాబోతున్నదన్నారు. పదేళ్ల సర్వీస్ చేసిన వారికి రూ.10వేల పెన్షన్ వస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులు సర్వీసులో ఉండగా మరణిస్తే వారి భార్యకు 60 శాతం పెన్షన్ ఇస్తారని పేర్కొన్నారు. సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తయిన వారికి పూర్తి పెన్షన్ స్కీమ్‌ని కేంద్రం తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ బాబు, గౌస్, నజీర్, మోహన్, నాగశేఖర్, బాషా, సుధాకర్, రమణ, కార్మికులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పలువురు ఐఎఎస్‌ల బదిలీలు, పోస్టింగ్స్

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే ట్రైనింగ్ పూర్తి చేసుకున్న కొత్త ఐఏఎస్‌లను పోస్టింగ్స్ ఇచ్చింది. మార్కాపురం సబ్ కలెక్టర్‌గా వెంకట్ త్రివినాగ్ , పాలకొండ సబ్ కలెక్టర్‌గా యశ్వంత్‌కుమార్ రెడ్డి, నర్సీపట్నం సబ్ కలెక్టర్‌గా కల్పశ్రీ, పెనుకొండ సబ్ కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్, తిరుపత సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా, పాడేరు సబ్ కలెక్టర్‌గా శౌర్యమన్ పటేల్, కందుకూరు సబ్ కలెక్టర్‌గా తిరుమణిశ్రీ పూజ, తెనాలి సబ్ కలెక్టర్‌గా సంజన సింహ నియామకమయ్యారు.

## క్రీడాకారులతో 'నా ఫిట్నెస్ నా ఆరోగ్యం కోసం' ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం జరుగుతుంది.ఈ సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడాకారులతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి డీఎస్డీవో ఎస్ఏ అజీజ్, డిస్టిక్ స్పోర్ట్ అథారిటీ డిస్ట్రిక్ట్ కోచ్ లు సాముహికంగా ప్రతిన చేసారు. చురుకైన, ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందించడానికి నా ఫిట్నెస్, ఆరగ్యోం కోసం ప్రతిరోజూ 30 నిమిషాలు కేటాయిస్తాను. తన కుటుంబ సభ్యులు , ఇరుగుపొరుగు వారిని ఫిట్ గా ఆరోగ్యంగా ఉండేలా ప్రోత్సహిస్తాను అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఎన్టీఆర్ జిల్లా కోచ్‌లు పి.రవికుమార్ ,ఫుట్ బాల్ కోచ్ జగదీష్ కబడ్డీ కోచ్ ఇసాక్ ,బాక్సింగ్ కోచ్ స్వామి, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ సంతోష్, బాస్కెట్ బాల్ కోచ్ భాస్కర్, వాలీబాల్ కోచ్ రామాంజనేయులు, యోగా కోచ్ ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## గోవిందుని సన్నిధిలో నేడు గోకులాష్టమి ఆస్థానం - ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపర యుగపురుషుడు శ్రీకృష్ణభగవానుడ్ని కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిగా స్మరించుకుని తిరుమలలో గోవిందుని ఆలయంలోని బంగారువాకిలిలో నేటి రాత్రికి గోకులాష్టమి ఆస్థానం ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. నేటి రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి సమేత అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం, ద్వాదశారాధన జరిపిస్తారు. అనంతర ప్రబంధ శాత్తుమొర,గోకులాష్టమి ఆస్థానం చేపడతారు. టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో గోగర్భమ్‌డ్యామవద్ద ఉన్న కాళీయమర్ధన శ్రీకృష్ణుడికి గోకులాష్టమి వేడుకలు నిర్వహిస్తారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు అభిషేకం, నైవేద్యం సమర్పిస్తారు. ఇక్కడ అన్నదానం, ఉట్లోత్సవం జరుగుతుంది. బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణ స్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. నేడు ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను రద్దుచేసింది. తిరుమలలో గోకులాష్టమి వేడుకలకు గోవిందుని ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. వివిధ రకాల పుష్పాలతో, పండ్లతో అలంకరించారు. కాగా రేపు మధ్యాహ్నం నుండి శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో బుధవారం సాయంత్రం ఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు.

## అన్నప్రసాదానికి విరాళమిస్తే దాతపేరున వడ్డింపు - ఒకరోజు వ్యయం రూ.38లక్షలు



**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా....అంటూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు.తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది.

**- తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు.

చక్కెర పొంగలి, చట్నీ,అన్నం, కూర, సాంబారు, రసం, మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్న ప్రసాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5 టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5 టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ వెంకటరమణ, ఎంఎల్ఎ బగ్గురమణమూర్తి, శివసేన నేత మిలింద్ నర్వేకర్ కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనంచేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులరద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు

### - ట్రాఫిక్ సమస్యలేకుండా పార్కింగ్ :టిటిడి సివిఎస్‌ఒ శ్రీధర్

**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామికి అక్టోబర్ 4వతేదీ నుండి జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లుచేయాలని టిటిడి సివిఎస్‌ఒ ఎస్. శ్రీధర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల భద్రతపై దృష్టి సారించాలన్నారు. అశేషసంఖ్యలో భక్తులు విచ్చేయనున్నందున గత తప్పిదాలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సోమవారం సివిఎస్ శ్రీధర్ , విఎస్‌ఒలు నెట్టంతులసీవెంకటరావ్‌కుమార్, అల్లంసురేంద్ర, నందకిశోర్, ఏవిఎస్‌ఒలు సాయిగిరిధర్, మనోహర్, ఇంజనీరింగ్ అధికారులు సుబ్రమణ్యం, సుదాకర్‌తో కలసి సోమవారం ఉదయం ఆలయం ముందు భాగం, ఆలయ పరిసరాలు, మాఢవీధుల్లోని గ్యాలరీలు, ప్రవేశనిష్క్రమణ ద్వారాలు పరిశీలించారు. బ్రహ్మోత్సవాల్లో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనాల పార్కింగ్, పార్కింగ్‌కు అనువైన ప్రాంతాలను గమనించాలని సూచనలు చేశారు.

అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు జరిగే సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో భక్తుల భద్రత, పార్కింగ్ అంశాలు, మాఢవీధుల్లోని గ్యాలరీల్లో సౌకర్యాలపై ప్రధానంగా విజిలెన్స్ దృష్టి సారించింది. భక్తులకుసాఫీగా వాహనసేవల వీక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

వార్త


నిరంతరం నిన్ను ఎవరో
కనిపెట్టి చూస్తున్నారన్న స్పృహతో
నీవు ప్రవర్తించు.

-ఎమర్సన్

# సూత్రధారులే మూలం!

ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారులను నియమించినా, మరెన్నిసార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్ర చందనం దుంగల స్మగ్లింగ్‌ను నియంత్రించలేకపోతున్నారు. అరుదైన, ప్రపంచంలో ఎక్కడా దొరకని ఎర్ర చందం వృక్షసంపదను కాపాడేందుకు పాలక పెద్దలు తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన అన్ని హంగులు కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు ఆ వృక్షసంపదను కాపాడేందుకు కృషి చేస్తున్నారు. పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెలువడడం లేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు చివరకు చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకాడడం లేదు. ఇందుకు వారు తుపాకులువంటి మారణాయుధాలను కూడా వాడుతున్న విషయం వారివద్ద నుండి స్వాధీనం చేసుకుంటున్న తుపాకులే సజీవ సాక్ష్యం. ఈ యేడాది ఫిబ్రవరిలో ఎర్రచందనం తరలిస్తున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నం చేయడంతో తొక్కించుకుంటూ స్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మరణించాడు. అయితే సహచర ఉద్యోగులు ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని వెంబడించి కొంతదూరం వెళ్లిన తర్వాత పట్టుకోగలిగారు. అందులో ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. నిందితులను తమిళనాడుకు చెందిన వారిగా గుర్తించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన ఈవృక్ష సంపద తరలిపోతూనే ఉన్నది. ప్రతిసారి కూలి కోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్నకూలీలే పట్టుబడుతున్నారు తప్పవారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగుచూడడం లేదు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరెవరిది ఉందో కథలుకథలుగా చెప్తారు. అయినా పాలక పెద్దలు ఆవైపు దృష్టిసారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నం చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ప్రపంచంలో ఎక్కడా దొరకని ఈ ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్‌లో కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో మాత్రమే ఈ వృక్షసంపద విస్తరించి ఉంది. వీటిని 1973లో అరుదైన వృక్షాల జాబితా స్పైడ్స్ (కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ ఎన్‌డేంజర్డ్ స్పైస్)లోకి చేర్చారు. ఆనాటి నుంచి ఎర్రచందం దుంగలు ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈవృక్షాలను సంరక్షించేందుకు పాలకులు పటిష్టమైన చర్యలే తీసుకున్నారు. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి భారత్‌లో పెద్ద గిరాకీలేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాల్లో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడం కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడంతో ఎర్రచందనాన్ని స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్రమార్గాల ద్వారా దేశ సరిహద్దులను దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు కూడా పొందుతున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చి తదితర రేవుల నుంచి సరుకు రవాణా ఓడల ద్వారా తరలిపోతున్నది. రోడ్డు మార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, చండీఘడ్ గోదాముల్లో దాచిన సరుకును ఒక వ్యూహం ప్రకారం నేపాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా అవుతున్నది. ఇదే కాదు మణిపూర్, మిజోరం రాష్ట్రాల నుంచి కూడా ఈ రవాణా యధేచ్ఛగా జరుగుతున్నట్లు సమాచారం. ఈచెట్లు కేవలం వెలుగొండ, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణం ఏమిటో ఇప్పటికీ మన శాస్త్రవేత్తలు కనుక్కోలేకపోతున్నారు. 1700 సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లను దేశంలోని వివిధ ప్రాంతాలకు చివరకు తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు జరిపారు. చెట్లు అనుకున్న రీతిలో పెరగడం లేదు. పెరిగినా నాణ్యత లభించడం లేదు. ఇక ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? తదితర విషయాల్లో ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆ తర్వాత తప్పని తేలిపోయింది. అణుఇంధన తయారీలోనూ, శృంగార సామాగ్రి తయారీలోనూ వీటిని వాడుతున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ తాము వాటిని ఎందుకు కొంటున్నామో, ఎందుకు ఉపయోగిస్తున్నామో తదితర అంశాలు ఏవీ బయటకు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి ఆరేడు కోట్ల రూపాయల వరకు ధరపలుకుతుందని చెప్తారు. అందుకే రాయలసీమలోని కొన్ని మాఫీయా ముఠాలు కొందరు ఫ్యాక్షన్‌నేతలు, మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీ పోలీసుశాఖ సిబ్బంది, అధికారుల్లో కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. చట్టాల్లోనిలోపాలు, లొసుగులుకూడా స్మగ్లర్ల పాలిటవరంగా మారుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. కడుపు కూటికోసం ఈ చెట్లను కూల్చేందుకు వస్తున్న కూలీలు పాత్రధారులే. వీరివెనుక ఉన్న సూత్రధారులను బయటకు తీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే ఈ స్మగ్లింగ్ ఆగుతుంది.

> తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.
>
> -శామ్యూల్‌జాన్సన్



> ధనం ఉండి మిత్రులను సంపాదించడం సులభం. అది లేకుండా మిత్రులను కలిగి ఉండటం గొప్పతనం.
>
> -బర్ట్రండ్ రస్సెల్



# ప్రజావాక్కు



### అప్పరహిత భారత్ సాధ్యమేనా?

ఒక్కమాటలో నిర్భయంగా చెప్పాలంటే అప్పు చేయనిది ఉప్పులేని పప్పుకూడు కూడా పుట్టదు. ఒక్కపూట కూడా గడవదు గాక గడవదు అన్న విధంగా ఉంది నేడు మన భారతదేశ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులు. ఎందుకంటే 2014లో ఎన్డీయే అధికారంలోకి వచ్చేసరికి భారతదేశ అప్పు 45లక్షల కోట్లు. ప్రస్తుతం మనదేశం అప్పు దాదాపు ట్రిబుల్ అంటే 120 లక్షల కోట్లు దాటింది. ఇక 70 యేళ్లకు 45 లక్షల కోట్లు అయితే కేవలం ఏడేళ్లలో 75 లక్షల కోట్లు అయింది. ప్రతిరోజు 500 కోట్లు అప్పు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, వంట గ్యాస్ సిలిండర్ల ధరలు ఆకాశాన్ని అంటడం, ప్రభుత్వ ఆస్తులఅమ్మకం ఈ డబ్బంతా ఎక్కడికిపోతుంది అనేది సమాధానం లేని మిలియన్ డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోతున్నది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### హామీలను అమలుపరచండి

మేము అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలవరకుక్రాఫ్‌ఎలోను మాఫీచేస్తామని ఎన్నికలకు ముందు వరంగల్ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పథకాన్ని ప్రకటించడంతోపాటు, ఎన్నికల ప్రకారంలోరేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9తారీఖు రైతులందరికి ఒకే దఫాలో రెండులక్షల రుణ మాఫీ చేస్తామని ప్రకటించినందుకు రైతులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల తర్వాత రుణమాఫీకి శ్రీకారం చుట్టిన రేవంత్‌రెడ్డి 2018డిసెంబర్ నుండే రుణమాఫీ అంటూ సన్నాయినొక్కులు నొక్కడంతో అంతకుముందు బిఆర్‌ఎస్‌పార్టీ హయాంలో రుణమాఫీ అమలుకానీ రైతులను ప్రస్తుత ప్రభుత్వం ముంచిందని విమర్శలు చేస్తున్నారు.

-బూర్గుపల్లి కృష్ణయాదవ్, హైదరాబాద్

### రైతు ప్రభుత్వం

దేశవ్యాప్తంగా వేలాది మంది మానసిక క్షోభకు వందలాది మంది రైతుల మరణాలకు కారణం అవటం తప్ప బిజెపి రైతులకి చేసిందేమీ లేదు. ఇప్పుడు తెలంగాణ రైతుల కోసం పోరాటాలు చేస్తామంటున్నారు. వారి కోసం ఎలాంటి త్యాగాలు చేయడానికైనా సిద్ధమంటున్నారు. అంతా బూటకం. రైతులు వీరిని నమ్మరు.

-మిథునం, హైదరాబాద్

### అభివృద్ధికి మరో కోణం

మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. అందులో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది ఎంతో దురదృష్టకరం. ఇది మరవకముందే మరో పేలుడు సంభవించింది. ఇది ముమ్మాటికీ ఫ్యాక్టరీ యాజమానుల నిర్లక్ష్యమే. గత ప్రభుత్వంయెడాపెడా ఫ్యాక్టరీలకు అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వంఅన్నిపరిశ్రమలో ముమ్మర తనిఖీలుచేపట్టాలి. కేవలం పరిశ్రమలతోనే అభివృద్ధి జరుగుతుంది అనిభావించే ఏ రాష్ట్రంలోనైనా ఇటువంటి సంఘటనలు మరో కోణాన్ని చూపిస్తాయి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పొరుగుసేవల సిబ్బందికి న్యాయం చేయాలి

ప్రభుత్వ యంత్రాంగంలో కీలకంగా వ్యవహరిస్తున్న పొరుగు సేవల సిబ్బందికి ఏళ్లతరబడి వేతనాల విషయంలో అన్యాయం జరుగుతుంది. అతి తక్కువ జీతాలతో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఈసిబ్బందిపై ప్రభుత్వం దయచూపాలని కోరుతున్నారు. కనీస వేతన ఫార్ములాని అమలుపరిచి సిబ్బందికి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ప్రస్తుత కాలంలో ఒక సాధారణ కుటుంబం బతకడానికి కావలసిన కనీస అవసరాలను, ఆర్థికసూచీని ఆధారం చేసుకొని వేతనాలను కనీసం 28వేల నుంచి 35వేల వరకు పెంచవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు అన్ని శాఖల్లో కూడా పొరుగు సేవలు సిబ్బంది రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు.

-బడగల సురేష్, శ్రీకాకుళంజిల్లా

### దేవాలయాల భూములను కాపాడాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక దేవాలయాల భూములు అక్రమంగా ఆక్రమించబడి, అనవసరమైన నిర్మాణాలకు ఉపయోగపడుతున్నాయి. ఈకారణంగా దేవాలయాలు తమ పూజా కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోతున్నాయి. భూముల ఆక్రమణలను నివారించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలి. భూముల రక్షణ కోసం ముఖ్యమైన చట్టాలు, నిబంధనలు ఉండాలి. ఇలాంటి చట్టాలు రూపొందించి, వాటిని కఠినంగా అమలు చేయడం అవసరం. దేవాలయాల భూములను కాపాడేందుకు ప్రత్యేక ఆర్డినెన్స్‌లు కూడారూపొందించాలి. దేవాలయాల భూముల రక్షణకు ప్రజల సహకారం చాలా ముఖ్యం. దేవాలయాలు, వారి నిర్వాహకులు, స్థానిక ప్రజలు కలిసి పనిచేస్తే, భూముల పరిరక్షణ సాధ్యమవుతుంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# ఉక్రెయిన్, రష్యా పోరుతో ప్రపంచ శాంతికి ముప్పు!

*మొదట హసీనా బంగ్లాదేశ రాజకీయ అస్థిరత ఏవిధంగా మారుతుందో అంచనా లేకుండా, ఉక్రెయిన్, రష్యా సంఘర్షణలలో తలదూర్చటం ఎంతవరకు సబబు? కచ్చితంగా ప్రధాని ఈ విషయాలన్నీ కూలంకషంగా ఆలోచించి కానీ మరో దేశ సమస్య ప్రాధాన్యత అంచనాలలోకి పోలేరు. ఇరుపక్షాల నాయకులు ఉక్రెయిన్‌లో దాదాపు రెండున్నర గంటలు చర్చించిన తర్వాత కూడా ఏవిధంగా ఈ దాడులను ఆపాలి. సంఘర్షణలను ఏవిధంగా సమిసిపోయేట్లు చేయాలి అన్న విషయంలో నిర్దిష్టంగా ఏ అభిప్రాయానికి రాలేకపోయారు. జయశంకర్ మనదేశ విదేశాంగ మంత్రి ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉన్నాయి, చర్చల ద్వారా, దౌత్యపరంగా, అంతర్జాతీయ చట్టాల ననుసరించి ఈ సంఘర్షణలను ఆపే ప్రయత్నం చేయక తప్పదు' అని అభిప్రాయపడ్డారు. రష్యా ఉక్రెయిన్ సమస్యకుతోడు అంతర్జాతీయంగా బంగ్లా సమస్య కూడా ఏర్పడటం గ్లోబల్ శాంతికి ప్రమాదమే!.*



రావులపాటి సీతారాంరావు

ఇండియా 'న్యూట్రల్' కాదు'శాంతి' వైపు ఉంటుంది అన్న ఒక్క సాక్ష్యంతో ప్రధాని మోడీ ఉక్రెయిన్ ప్రసిడెంట్ జెలెన్స్కీతో మనదేశం విదేశాంగ విధానాన్ని చెప్పకనే చెప్పినట్లయింది. ఆ విధమైన విధానం పాటించడం ఎంతవరకు ఆచరణాత్మకంగా ఉండటంతోపాటు ఆమోదయోగ్యంగా ఉంటుందనేది భవిష్యత్తు నిర్ణయిస్తుంది. గ్లోబల్ ఆధితప్యం కోరే చైనా ఈ విధానానికి ఎంతవరకు మనదేశానికి ఆచరణలో అడ్డుపడకుండా ఉంటుందో ముందు ముందు తెలుస్తుంది. రష్యాలో పర్యటించిన ఆరు వారాల తర్వాత మన ప్రధాని జెలెన్స్కీతో ఉక్రెయిన్ దేశంలో కలవటం విదేశాంగా విధానంలో 'బాలెన్సింగ్ యాక్ట్'గానే నిపుణులు చెప్పటంలో ఆశ్చర్యపడాల్సిన అవసరమేమీలేదు! ఫిబ్రవరి2022 సంవత్సరంలో రష్యా, ఉక్రెయిన్ దేశంలో యుద్ధం మొదలుపెట్టింది. ఇండియా ఈ రెండు దేశాలకూ ఆ విషయంలో సమాన దూరంలోనే ఉంది ఇంతవరకూ! యుఎస్‌ఓ తీర్మానాలు ముఖ్యంగా రష్యాను విమర్శించే విషయంలో చర్చకు వచ్చినప్పుడు ఇండియా పాల్గొనలేదు. పశ్చిమ దేశాలు రష్యా ఆయిల్ దిగుమతులు యుద్ధ పరికరాలు లాంటి వాటిపై సాంక్షన్లు విధించినప్పుడూ మౌనాన్నే పాటించింది. జి-20 సమ్మిట్‌లో గత సంవత్సరం తమదేశాన్ని చేర్చమని ఉక్రెయిన్ అడిగినప్పుడూ స్పందించలేదు. రష్యాకు సంబంధించినంతవరకూ ఉక్రెయిన్ విషయంలో ఇప్పటివరకూ ఆచితూచి అడుగేయడం నిస్సందేహంగా ఉక్రెయిన్‌కు నచ్చటం లేదు. ఈ విషయంలో ఇండియా మరింత చొరవ తీసుకొని రష్యా దాడులను అదుపులో ఉంచేందుకు ఉక్రెయిన్ సహకరించాలని కోరుతున్నందువల్ల ప్రధాని మోడీ రష్యా పర్యటనను కూడా స్వాగతించలేదు. అయితే 1991లో ఉక్రెయిన్ స్వాతంత్ర్య సముపార్జన తర్వాత ఇండియా ప్రధాని, మొదటి పర్యటన కావించటం ఒకవిధంగా గమనించదగ్గ పరిణామమే అని ఉక్రెయిన్ కూడా భావిస్తున్నది. ఈ పర్యటన ఇండియా పాలసీలో కొంత మార్పుకు దారితీస్తుందేమోనని కూడా ఆ దేశం ఆశాభావంతో ఉన్నది. పర్యటన దినాలు తక్కువే అయినా ఇరుదేశాల నాయకులు రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాల గురించి సంఘర్షణ గురించి మనసు విప్పి మాట్లాడుకోవటం జరిగిందని విదేశాంగ విధాన నిపుణులు ఒక అంచనాకు వచ్చారు. ఇద్దరు నాయకులు యుద్ధంలో చిన్న పిల్లల మృతి సందర్భంగా ఏర్పరిచన మెమోరియల్ సందర్శించి నివాళులు అర్పించారు. అయితే ఇతర విదేశీ నాయకులు 2022 నాటి నుంచి సందర్శించే విధంగా యుద్ధంలో చనిపోయిన వారి బంధువులను కానీ గాయ పడిన వారిని కానీ, సివిలియన్స్‌ను కానీ మోడీ కలిసే ప్రయత్నం చేయలేదు. ఇరుపక్షాలు మాత్రం నాలుగైదు ఒడంబడిక పత్రం మీద సంతకాలు చేశాయి. వ్యవసాయం, మెడికల్, కల్చర్, కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పాటులాంటి విషయాల్లో ఈ అగ్రిమెంట్లు జరిగాయి. మరింత లోతుగా మరిన్నిముఖ్య విషయాలు చర్చల్లో వచ్చినట్లుగా లేవు. స్ట్రాటజిక్ స్నేహం కానీ, టెలికాం, మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్‌లాంటివి ఉక్రెయిన్ రిక్వెస్ట్ చేసిన విషయాలు మాట్లాడుకోవడం జరుగలేదు. నవంబర్‌లో దేశ రాజధాని క్యెవ్‌లో సమ్మిట్ జరపాలని, అందులో ఇండియా చొరవతీసుకొని



ఈ సమస్యను ఒక కొలిక్కి తెచ్చేందుకు గణనీయమైన రోల్ పోషించే విషయంలో ప్రధాని మోడీ ఒక మార్గాన్ని చూపించాలని ఉక్రెయిన్ అభిలషిస్తున్నది. ప్రధాని మోడీ అంతర్జాతీయ స్థాయిలో పెద్ద నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రపంచదేశాల నాయకులలో వేళ్లమీద లెక్కపెట్టే ఇద్దరు ముగ్గురు నాయకులలో ఒకరుగా ఉన్నారు. శాంతి ప్రతిపాదనలు మోడీ అగ్రదేశాలకు సూచిస్తే కచ్చితంగా ఈ సంఘర్షణ సమిసిపోవడానికి అమెరికా, చైనా లాంటి దేశాలు కూడా కాదనలేని పరిస్థితి. గ్లోబల్ సౌత్‌కు సంబంధించిన అగ్రనాయకుడిగా మోడీచొరవ తీసుకోవటం కూడా ఇండియాకు లాభమేమో. యూరప్ దేశాలపై యుద్ధ నీలినీడలు తొలగిపోవటం వల్ల విధించిన సాంక్షన్లు తొలగిపోయే అవకాశం ఉంది. దానివల్ల అభివృద్ధి దిశలో నడుస్తున్న ఆసియా దేశాలకు అభివృద్ధి కుంటుపడకుండా ఆర్థికంగానే మేలు జరుగుతుంది. అయితే ఇండియా ఈ విషయంలో సంఘర్షణలో ఇరుక్కున దేశాలకు సందేశాలు పంపటం తప్ప పూర్తి చొరవతో పరిష్కారంలో భాగం కావాలనే దృక్పథాన్ని కనపర్చలేదు. ఇరుదేశాలు ప్రత్యక్షంగా చర్చలు చేయాలనే కోరికతోనే ఇండియా ఇప్పటి వరకూ ఉంది. ప్రధాని ఈ పర్యటన అందుకు దారితీస్తుందని అనుకున్నారు కానీ ఆ సంకేతాలు మనదేశం ఇవ్వలేదు. రష్యాకు అలాంటి మనదేశ వైఖరి ఊరటను కలిగిస్తే ఉక్రెయిన్‌కు నిరుత్సాహాన్ని కలిగిస్తుంది. అమెరికా, యూరప్ దేశాలు తమ చేతులలోంచి సమస్య పోకూడదనే ధోరణితోనే వ్యవహరిస్తున్నాయి. కానీ ఇండియా పరిష్కారం కోసం చొరవ ప్రదర్శించడం పెద్దగా ఆ దేశాలకు రుచించకపోవచ్చు. చైనా సరేసరి, రష్యాకు సహకరించటమే చైనా ప్రణాళికలో ఒక భాగం అని తెలుసు. బంగ్లాదేశ్ పరిణామాలతో ఇండియా విదేశాంగ విధానం, అంతర్జాతీయ విషయాలలో మరింత మెలుకువగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. హసీనా పదవీచ్యుతీ, ఆమె మనదేశానికి అకస్మాత్తుగా రావటం, విభ్రాంతి కలిగించిన సంఘటన. ఆ దేశంలో ఇప్పటికే భారతదేశం అంటే మండిపడుతున్న స్థితి. అక్కడి హిందువులకూ, మైనార్టీలకూ అత్యంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. వారికి మన పూర్తి సహాయ సహకారం ఇవ్వాల్సిన ప్రాథమిక బాధ్యతను కాదనలేనిస్థితి. ఇలాంటి పరిస్థితులలో శాంతి సందేహాలను ఇవ్వడం మినహా సంఘర్షణను పరిష్కరించే చొరవను భారతదేశం ఎలా తీసుకోగల్గుతుంది. అమీర్ ఖుస్రూ మొహమ్మద్ చౌదరి (బంగ్లాదేశ్‌లోని హసీనా పార్టీకి వ్యతిరేక పార్టీ బి.యన్.పి ప్రముఖ నాయకుడు) ఇప్పటికే భారతదేశం బంగ్లా పాలసీ పూర్తిగా విఫలమైంది అని విమర్శిస్తున్నారు. రాజకీయంగా అస్థిరత ఆ దేశంలో ఏర్పడటానికి ఇండియా హసీనా బలాన్ని అంచనా వేయకుండా ఆమెనాయకత్వాన్ని బలపర్చటంవల్ల కూడా అని మనదేశాన్ని తప్పుపట్టున్నారు. ఆయన ఆ విధంగా విమర్శించడం భారతదేశం పట్టించుకోవాల్సిన అవసరం లేదు కానీ మొదట హసీనా బంగ్లాదేశ రాజకీయ అస్థిరత ఏవిధంగా మారుతుందో అంచనా లేకుండా, ఉక్రెయిన్, రష్యా సంఘర్షణలలో తలదూర్చటం ఎంతవరకు సబబు? కచ్చితంగా ప్రధాని ఈ విషయాలన్నీ కూలంకషంగా ఆలోచించి కానీ మరో దేశ సమస్య ప్రాధాన్యత అంచనాలలోకి పోలేరు. ఇరుపక్షాల నాయకులు ఉక్రెయిన్‌లో దాదాపు రెండున్నర గంటలు చర్చించిన తర్వాత కూడా ఏవిధంగా ఈ దాడులను ఆపాలి. సంఘర్షణలను ఏవిధంగా సమిసిపోయేట్లు చేయాలి అన్న విషయంలో నిర్దిష్టంగా ఏ అభిప్రాయానికి రాలేకపోయారు. జయశంకర్ మనదేశ విదేశాంగ మంత్రి ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉన్నాయి, చర్చల ద్వారా, దౌత్యపరంగా, అంతర్జాతీయ చట్టాల ననుసరించి ఈ సంఘర్షణలను ఆపే ప్రయత్నం చేయక తప్పదు' అని అభిప్రాయపడ్డారు. రష్యా ఉక్రెయిన్ సమస్యకు తోడు అంతర్జాతీయంగా బంగ్లా సమస్య కూడా ఏర్పడటం గ్లోబల్ శాంతికి ప్రమాదమే!. ●

# ఆహారంలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యం

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

ఇటీవల టాక్సిక్స్ లింక్ అనే పర్యావరణహిత సంస్థ విడుదల చేసిన మైక్రోప్లాస్టిక్స్ ఇన్ సాల్ట్ అండ్‌షుగర్' అధ్యయన నివేదికలో కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న ఉప్పు, చక్కెరలకు సంబంధించిన ప్రతిపరీక్ష నమూనాలలో సూక్ష్మ ప్లాస్టికలు ఉన్నాయని వివిధ జాతీయ మీడియా బృందాలు కూడా తమ నివేదికలో వారు ఆ అధ్యయన ఫలితాన్ని వెల్లడించారు. ఈ ప్రకటన అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ సూక్ష్మప్లాస్టిక్‌ల ఉనికి ప్రజల ఆరోగ్యం, పర్యావరణ భద్రతల మీద ఎంతో ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు భావిస్తున్నారు. భారతీయ కిచెన్‌లో ఉపయోగించే అత్యంత ముఖ్యమైన వస్తువుల్లో ఒకటి ఉప్పుకాగా, మరొకటి చక్కెర. ఈ రెండింటిలో మైక్రోప్లాస్టిక్ ఉన్నాయని తాజా నివేదిక తేల్చింది. ఈ మైక్రోప్లాస్టిక్ కణాలు 0.1 నుండి 5మిల్లీ మీటర్లు ఉండి, చిన్నా పెద్దా, ప్యాక్ లేదా అన్‌ప్యాక్ అనే తేడా లేకుండా ఇండియాలో అందుబాటులో ఉన్న అన్ని ఉప్పు, చక్కెర బ్రాండ్లలో ఈ మైక్రోప్లాస్టిక్ ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. టాక్సిక్ లింక్ సూచించిన ప్రకారం ప్రతిభారతీయుడు రోజుకు సగటున10.98 గ్రాముల ఉప్పు భుజిస్తున్నారని, ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేసిన రోజుకు ఐదు గ్రాముల పరిమితికి రెట్టింపు భుజిస్తున్నారనీ మనకు తెలుస్తోంది. ఈ పరిశీలనలను బట్టి మనదేశంలో ప్రతివ్యక్తి రోజుకి సగటునసుమారు పదిస్పూన్ల చక్కెర వినియోగంతో, ప్రతిసంవత్సరం దాదాపు 18కిలోల చక్కెర భుజిస్తాడని వారి నివేదిక తేల్చి చెప్పింది. దీనిని



బట్టి చూస్తే మైక్రోప్లాస్టిక్‌లు మనకు తెలియకుండానే మన శరీరంలోకి ప్రవేశిస్తున్నాయని విశదమైంది. బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హాల్ పరిశోధకుల ప్రకారం అధిక స్థాయిలో మైక్రోప్లాస్టిక్స్ తీసుకోవడం మానవ కణాలపై మైక్రోప్లాస్టిక్స్ టాక్సికాలజికల్ ప్రభావాన్ని చూపి, కణనష్టం, వాపు, అలర్జీలకు దారితీయవచ్చు. చిన్న సైజుగల మైక్రోప్లాస్టిక్‌లు మెదడులోకి ప్రవేశించి ప్రవర్తనలో మార్పులకు దారితీస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. ఫుడ్‌అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ చక్కెర, ఉప్పులో మైక్రోప్లాస్టిక్‌ల ఉనికిని గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా మైక్రో ప్లాస్టిక్‌ల ప్రాబల్యం ఉన్నప్పటికీ, భారతదేశంలో వీటి ఆరోగ్యంపై ప్రభావం గురించి ఇంకా పూర్తి సమాచారం అవసరమని నివేదిక స్పష్టం చేసింది. ఆహారంలో పెరుగుతున్న మైక్రోప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ఫుడ్‌సేఫ్టీ అండ్‌స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆగస్టు 18న న్యూఢిల్లీలో కొత్త ప్రాజెక్టును ప్రారంభించింది. మైక్రోప్లాస్టిక్ కాలుష్యం పెరుగుతున్న ముప్పు అని, దీనిపై తక్షణం దృష్టిసారించాల్సిన అవసరం ఉందని వారుగుర్తించారు. ప్లాస్టిక్‌ను వాడకూడదని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికీ దానిని ఇంకా ఉపయోగించడం ఆందోళనకరం. ఒక విధంగా మన ఆరోగ్యంపట్ల మనమే నిర్లక్ష్యం చేస్తున్నాం. ఆహార ఉత్పత్తులలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడానికిప్రభుత్వం కఠినమైన నిబంధనలు, పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేయాలి. ఉప్పు, చక్కెరలలో మైక్రోప్లాస్టిక్లను అనుమతించ దగిన పరిమితులను సూచించి క్రమం తప్పక పర్యవేక్షణలు జరిపి, సాధ్యమైనంతవరకు వాటిని దూరంగా ఉంచే ప్రయత్నంచేయాలి. ఈహానికర సూక్ష్మ ప్లాస్టిక్‌ల వినియోగాన్ని ఎంతవరకు తగ్గించుకోగలిగితే ఆరోగ్యాన్ని అంతవరకు కాపాడుకోగలమని నిపుణులు సూచిస్తున్నారు. ●

# ప్రైవేట్ రంగంలోకి బొగ్గుగనులు!

బొలిముంత సాంబశివరావు

భారతదేశంలో అనేకరకాల ఖనిజ సంపదలు అపారంగా ఉన్నాయి. బొగ్గుఖనిజం వాటిల్లో ఒకటి. దేశంలో ఉన్న సహజ వనరులను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నట్లుగానే బొగ్గు గనులను కూడా మోడీ ప్రభుత్వం ప్రైవేట్‌రంగానికి బదలీ చేస్తున్నది. ఫలితంగా దేశంలో బొగ్గు కొరత ఏర్పడి విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. ప్రపంచంలో భూగర్భ బొగ్గునిల్వలున్న దేశాలు అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, చైనా, భారతదేశాలు బొగ్గు ఉత్పత్తి, వినియోగంలో చైనా తర్వాత భారతదేశం రెండవ స్థానంలో ఉంది. జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలలో అతిపెద్ద బొగ్గు గనులున్నాయి. దేశంలో 32,900 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని బొగ్గు మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇది దేశ అవసరాలకు సరిపోతుంది. అలాంటప్పుడు బొగ్గు దిగుమతి అవసరం ఎందుకు ఏర్పడింది. నేషనల్ కోల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 1956లో ప్రభుత్వరంగంగా ఏర్పడింది. అప్పటి ఉక్కు, గనుల శాఖమంత్రి ఎస్. మోహన్ కుమార మంగళం జాతీయం చేసిన జాబితాను, లక్ష్యాలను విడుదల చేశాడు. ప్రభుత్వ జాతీయ ఇంధన విధానంతో భారతదేశంలోని బొగ్గుగనుల జాతీయ నియంత్రణ రెండు దశల్లో జరిగింది. కోకింగ్ కోల్ చట్టాన్ని 16అక్టోబర్ 1971న ప్రకటించి (అప్పటి ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కో, టాటా స్టీల్, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, క్యాప్టిల్ బొగ్గు గనులు మినహాయించబడ్డాయి) మొత్తం 226 కోకింగ్ బొగ్గు గనుల నిర్వహణను భారత ప్రభుత్వం చేపట్టి వాటిని జాతీయం చేసింది. 1972మే 1న భారత కోకింగ్ కోల్ లిమిటెడ్ ఏర్పడింది. 1973 జనవరిలో కోల్‌మైన్స్ ఆర్డినెన్స్ ప్రకటించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మొత్తం 711 నాన్ కోకింగ్ బొగ్గు నిర్వహణ చేపట్టింది. జాతీయికరణ తర్వాత దశలో ఈ గనులు 1973 మే 1 జాతీయం చేయబడ్డాయి. ఈ నాన్ కోకింగ్ గనులను నిర్వహించడానికి కోల్‌మైన్స్ ఆధారిటీ లిమిటెడ్ అనే ప్రభుత్వ సంస్థఏర్పడింది. ఈ రెండు కంపెనీ నిర్వహణ బాధ్యత కోసం 1975లో కోల్ ఇండియా లిమిటెడ్ ఏర్పడింది. గనులను జాతీయం చేసినతర్వాత ప్రభుత్వ రంగ సంస్థలే అత్యధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయి. కోల్ ఇండియానే 70 శాతం దాకా ఉత్పత్తి చేసింది. కొన్ని పెద్ద కంపెనీలకు క్యాప్టిల్ బొగ్గు గనులను కేటాయించగా ఉత్పత్తి చేసే బొగ్గును వాటి ప్లాంట్లలోనే వినియోగిస్తాయి. 2018-19లో మొత్తం బొగ్గు ఉత్పత్తి 730 మిలియన్ల టన్నులు కాగా, అందులో సిఐఎల్ 606 టన్నులు ఉత్పత్తి చేసింది. గనుల స్వాధీనం, జాతీయికరణ సమయంలో 76 లేక 77 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి మాత్రమేఉంది. దీన్ని గమనిస్తే బొగ్గు ఉత్పత్తిలో సిఐఎల్ ఎంత అభివృద్ధి సాధించింది వెల్లడవుతుంది. బొగ్గు డిమాండ్ పెరిగినప్పుడల్లా



సిఐఎల్ బాగా పనిచేసింది. వార్షిక పెరుగుదల 6-7 శాతం సాధించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో వివిధ పన్నుల పేర 44,07,581 కోట్లు కేంద్రానికి చెల్లించటమే కాకుండా 12,70,217 కోట్ల నికరలాభం గడించింది. దేశంలో సరళీకృత ఆర్థిక విధానాల అమలు, ప్రపంచ వాణిజ్య ఒప్పందం వలన ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. 2014లో మోడీ నాయకత్వాన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల అమ్మకాలు తీవ్రమైనాయి. అందులో భాగంగా బొగ్గు గనుల వేలం ప్రక్రియ ప్రారంభమైంది. ప్రభుత్వ బొగ్గు గనుల అవసరాలకు సరిపడా బొగ్గు ఉత్పత్తిచేస్తూ లాభాలలో ఉండగా, 2017-18 సంవత్సరంలో బొగ్గు కొరత ఏర్పడిందని మోడీ ప్రభుత్వ బొగ్గు గనులశాఖ ప్రకటించడం ఆశ్చర్యం కలిగించింది. బొగ్గుకొరత రీత్యా ఇదేసంవత్సరం 235 మిలియన్ టన్నుల విదేశీ బొగ్గు దిగుమతి చేసుకోవడం జరిగింది. బొగ్గు కొరతకు కోల్ ఇండియా లిమిటెడ్ కారణం కాదు. బొగ్గు వెలికితీసే ప్రభుత్వ సంస్థలకు మోడీ ప్రభుత్వ సహకారం అందకపోవడం, సిఐఎల్ కొత్త బొగ్గు గనులు కేటాయించమని కోరినా కేటాయించకపోవడం, ప్రైవేట్ విద్యుత్ సంస్థలకు కేటాయించిన బొగ్గుగనుల్లో ఆ సంస్థలు ఉద్దేశపూర్వకంగా నామమాత్రపు ఉత్పత్తి చేయడం విద్యుత్ కేంద్రాలు చెల్లించాల్సిన వేలాది కోట్ల బకాయిలు చెల్లించకపోవడం బొగ్గు కొరతకు కారణంగా ఉంది. ప్రభుత్వ సహకారంఉంది అంటే దేశంలో అపారంగా ఉన్న నిల్వలను కోల్ ఇండియా లిమిటెడ్ బయటకు తీసి కొరత అనే మాటకు ఆస్కారం లేకుండా చేసేది. బొగ్గు ఉత్పత్తి తగ్గేలా చేసి, బొగ్గు కొరత పేరుతో దేశ, విదేశీ ప్రైవేట్ సంస్థల ప్రయోజనం కోసం బొగ్గు కొనుగోలుకు ఎన్డీయేప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుంది. అనేక దేశాల్లో బొగ్గుధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మనదేశ ధర కంటే 30 శాతం ఎక్కువ ధరకు దిగుమతి చేసుకుంటున్నాం. ఆస్ట్రేలియాలో 250శాతం ధర పెరిగింది. ఇండోనేషియా నుంచి భారతదేశం అత్యధికంగా బొగ్గు కొనుగోలు చేస్తున్నది. టన్నుధర 60డాలర్ల (రూ.4500) నుంచి 200 డాలర్లకు (15వేలకు) పెరిగింది. కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్టీపిసి 8,308కోట్ల విలువచేసే 6.25 మిలియన్ టన్నుల బొగ్గును ఒకప్రైవేట్ ఎంటర్‌ప్రైజేస్ ద్వారా కొనుగోలు చేసింది. దీనికిముందు కూడా 5.75మిలియన్ టన్నుల బొగ్గును రూ. 8,422 కోట్లకు సరఫరా చేయడానికి అదే గ్రూపుతోనే ఒప్పందం చేసుకుంది. ఎన్టీపిసి మొత్తం 20వేల మిలియన్ టన్నుల కొనుగోలుకు సిద్ధమైంది. దిగుమతిచేసుకున్న బొగ్గు విలువ 9 బిలియన్ల డాలర్ల దాకా ఉంది. దేశంలో బొగ్గు తవ్వకాల్లో అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. 1993 నుంచి రెండు దశాబ్దాల కాలంలో బొగ్గుకలిగి ఉన్నప్రాంతాలను తప్పుగా కేటాయించడంపై కోల్గేట్ కుంభకోణం యూపిఎ2 ప్రభుత్వాన్ని తీవ్రసంక్షోభంలోకి నెట్టింది. ఆగస్టు 2012లో భారత కంట్రోలర్ ఆడిటర్ జనరల్ బొగ్గుబ్లాకుల ప్రైవేటీకరణ, ప్రభుత్వ కంపెనీలకు కేటాయింపులు పారదర్శకంగా లేని ఏకపక్ష విధంగా ఉన్నాయని కేంద్రప్రభుత్వంపై అభియోగాలు మోపింది. 2014లో సుప్రీంకోర్టు 218 బొగ్గు బ్లాకుల్లో 214 బ్లాకులు రద్దు చేయాలని ఆదేశించింది. ఇంకా అనేక ఒప్పందాలను రద్దుచేస్తూ తీర్పుఇచ్చింది. కేంద్రంబొగ్గు గనులప్రత్యేక కేటాయింపుల చట్టానికి, గనుల ఖనిజాల చట్టానికి సవరణలుచేసి దాన్ని ఆమోదింపచేసింది. ఆ విధంగా సుప్రీంకోర్టు తీర్పునువ్యతిరేకించింది. ప్రభుత్వమే బొగ్గు వెలికితీసి విక్రయిస్తే 33వేలకోట్లకన్నా ఎక్కువ లభిస్తుంది. ●

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గంలో సోమవారం జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. వారితో పాటు నియోజకవర్గ నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తదితరులు ఉన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన వేడుకలకు కన్నా లక్ష్మీ నారాయణ హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. రంగా కాలనీ, శిశుమందిర్ స్కూల్, వడ్డవల్లిలలో ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకల నిర్వాహకులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. వారి వెంట వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు ఉన్నారు.



# గుంటూరు వార్త

## ఆకట్టుకున్న యువ కళాకారుల శాస్త్రీయ గాత్ర సంగీత కచేరీలు

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ కళావేదికగా భారత్ వికాస్ పరిషత్ గుంటూరు శాఖ అధ్యక్షులు చలమయ్య ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా యువ కళాకారులతో శాస్త్రీయ సంగీత కచేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ పాల్గొన్నారు. కళాకారులు కుమారి సంపూర్ణలక్ష్మీ, ఏం. సరయు శ్రీమాలో క్స్, శ్రీకర్, బి. బృంద, కె. లలిత రాజ్యలక్ష్మీ, లక్షణ్యాజ్ఞని, రోహిత తమ గాత్ర కచేరిలో అనేక వాగ్గేయకార కీర్తనలను అద్భుతంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు. వీరికి వయోలిన్‌పై పి. జయతి, మృదంగంపై సిహెచ్ సూర్య చక్కటి వాద్య సహకారాన్ని అందించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళాకారులను, అతిధులను సత్కరించారు.

# అగ్ని ప్రమాదంలో 9గృహాలు దగ్ధం

**- రూ.1.85 నగదు,సుమారు 5లక్షల ఆస్థినష్టం**
**- బాధితులను పరామర్శించిన కలెక్టర్ వెంకట మురళి,ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**

**కర్లపాలెం, ఆగస్టు26, ప్రభాతవార్త:** కర్లపాలెం పంచాయితీ పరిధిలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో 9పూరి గుడిసెలె పూర్తిగా దగ్ధమయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మొదట ప్రమాదం జరిగిందని అనంతరం పూరి గుడిసెలు అన్ని ఒకదానితో ఒకటి ఆనుకొని ఉండటంతో మొత్తం తొమ్మిది గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. దాదాపుగా 5లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు ఈ ప్రమాదంలో ఈగ కల్పన, కొమరగిరి శివయ్య చౌటూరి కోటేశ్వర్మ, తుపాకుల తిరుమలేశ్వరరావు, గంధం వెంకటేశ్వరమ్మ, నక్క సుబ్బారావు, ఈగ పెద్దియ్య, కోనేటి పోతురాజుకు చెందిన పూరి గుడిసెలు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. ఈ తొమ్మిది గుడిసెలల్లో దాదాపుగా రూ.2లక్షల మేర నగదు దగ్ధమైంది. ప్రమాదం జరిగిన సమయంలో బాధితులంతా కూలీ పనులకు వెళ్లడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున వారికీ 25కేజీల బియ్యం, కేజి కందిపప్పు, ఐదువేల నగదును అందజేశారు. కాలిపోయిన



బాధితలక ఆర్థిక సహాయం అందజేస్తున్న కలెక్టర్ వెంకట మురళి

ఎస్టీ గృహాల వారికీ అన్ని సదుపాయాలతో త్వరలో పక్కా ఇల్లు నిర్మిస్తామని అన్నారు. ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి 40వేల రూపాయలు వచ్చే విధంగా ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభుత్వం తరపున నాలుగు లక్షల రూపాయలతో మౌలిక సదుపాయాలతో కూడిన పక్కా ఇల్లు నిర్మించి అందచేస్తామని బాధిత కుటుంబాలకు హామి ఇచ్చారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ బి సుబ్బారావు, కర్లపాలెం ఎమ్మార్వో వెంకటరత్నం, ఎస్ఐ రవీంద్ర ఉన్నారు. వీరు కూడా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇంకా టిడిపి నాయకులు జెడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భూపతిరావు, నక్కల వెంకటస్వామి, బాజీ, వసంత రెడ్డి, మాడ శ్రీనివాసరావు, చిలక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా ఆర్థిక స్వావలంబన సాధించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యం

**-మంత్రి నారా లోకేష్ సహకారంతో 100మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ**

**మంగళగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి టౌన్, రూరల్ లో కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న 100మంది మహిళలకు సోమవారం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీచేశారు. టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు, సర్టిఫికేట్లు పంపిణీచేశారు. 62వ బ్యాచ్‌లో 60రోజుల పాటు శిక్షణ పొందిన 100మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీచే శారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నారా లోకేష్‌కు ఎంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు. నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మహిళా ఆర్థికస్వావ లంబన సాధించేలా చేసి లక్షాధికారిగా చేయడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమన్నారు. అందుకే స్త్రీశక్తిని ఏర్పాటుచేసి నియోజకవర్గ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వైసీపీ పాలనలో మహిళలతోపాటు రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి



వింజమూరి ఆశాబాల, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరీ, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వాసా పద్మ, మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, నియోజకవర్గ తెలుగు మహిళా అధికార ప్రతినిధి యలమంచిలి పద్మజ, నియోజకవర్గ అంగన్‌వాడీ సెల్ కార్యదర్శి దివిలక్ష్మీ, పట్టణ తెలుగు మహిళా కార్యదర్శి ఉడతా లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మదర్‌థెరిస్సా జీవితం అందరికీ ఆదర్శం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మదర్‌థెరిస్సా జీవితం అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మదర్‌థెరిస్సా 114వ జయంతి వేడుకలను విగ్రహ నిర్మాణ కమిటీ



ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగోతు ప్రకాష్, డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, ప్రముఖులు మిట్టపల్లి రమేష్, కొట్టా కిరణ్, రాయల శ్రీనివాసరావు, అలెగ్జాండర్ సుధాకర్, నార్ల మారుతీబాబు, రవి, గోదా రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించామన్నారు. యుగోస్లేవియా దేశం నుండి ఇండియాకు వచ్చి అనాథలకు, వృద్ధులకు సేవలందించడం జరిగిందన్నారు. మదర్‌థెరిస్సా సేవలకు నోబెల్ అవార్డుతో పాటు అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వారి మార్గంలోనే సిఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. డాక్టర్ నాగోతు ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మందికి పైగా అల్పాహారం అందించడం జరిగిందన్నారు. అదే విధంగా గర్భిణీలకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేయడం సేవా కార్యక్రమాలను నిర్వహించామని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## వెన్నముద్దల వేణుగోపాల స్వామిని దర్శించుకున్న ఎస్పీ

**యడ్లపాడు, అగష్టు 26, ప్రభాతవార్త :** చారిత్రక ప్రదేశం కొండవీడు కొండల సమీపంలోని చెంఘీస్ఖాన్‌పేట గ్రామం లో వేంచేసి యున్న పురాతన శ్రీ వెన్నముద్దల వేణుగోపాల స్వామి వారిని సోమవారం పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అలయ అర్చకులు పర్చూరి సత్యనారాయణ చార్యులు, ఇవో చెన్నుపల్లి శివయ్య, రూరల్ సిఐ సుబ్బనాయుడు, ఎస్సై వి బాలకృష్ణ, ధర్మకర్తలు స్వాగతం పలికారు. దేవాలయంలో జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలయ విశిష్టతలగురించి అలయ అర్చకులు పర్చూరి సత్యనారాయణ చార్యులు ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీ నవనీత బాలకృష్ణ స్వామిని దర్శించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు.



వెన్నముద్దల వేణుగోపాల స్వామి దేవాలయంకు విచ్చేసిన ఎస్పీ కె శ్రీనివాసరావు

## కృష్ణాష్టమి - బాలగోకులం పోటీల్లో విజేతలకు బహుమతులు

గుంటూరు కల్చరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీపద్మావతి కళ్యాణమండపం, ప్రాంగణ ప్రాంతాల్లో సంస్కార భారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు, బృందం ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహిస్తున్న శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పోటీల్లో విజేతలైన వారికి బహుమతి ప్రధానసభ జరిగింది. ఆలయపాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, సామాజిక కార్యకర్తలు సురేష్‌కుమార్ జైన్, నరేంద్ర గౌతమ, కోలార్ రేణుకాదేవి, సెయింట్




లారెన్స్ డైరెక్టర్ రవిబాబు, సంస్కారభారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు, ప్రొఫెసర్ సుధాకర్ తదితరులు పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు కోలాట బృంద నృత్య పోటీ, భాగవతం క్విజ్, వక్తృత్వ పోటీలు, చిత్ర లేఖనం, భగవద్గీత శ్లోకాల పోటీలు ఒకటి నుంచి కళాశాల వరకు నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలైన సుమారు 909మంది విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం మరియు సాయంత్రం బహుమతులను అందించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం అను డ్యాన్స్ అకాడమీ వారు అన్నమయ్య నృత్య రూపకం ఆబాల గోపాలాన్ని ఆకట్టుకుంది. చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలు జరిగాయి.

## మాస్టర్ మైండ్స్ విజయోత్సవ ర్యాలీ

**గుంటూరు విద్య, ఆగస్టు 26, ప్రభాతవార్త :** ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఎంఏ ఫైనల్ పరీక్షా ఫలితాల్లో ప్రముఖ విద్యాసంస్థ మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఆలిండియా 1,3,8ర్యాంకులు, సీఎంఏ ఇంటర్ ఫలితాల్లో ఆలిండియా 3,9ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారు. ఈ విజయంతో మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థ కామర్స్ కోర్సుల ఫలితాల్లో మరో మారు నెం.1 స్థానాన్ని పదిలం చేసుకుందని మాస్టర్ మైండ్స్ క్యాంపస్ ఇన్‌చార్జ్ వై. శ్రీనివాసరావు పాత్రికేయ మిత్రులకు తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్‌మైండ్స్ అధ్యాపకేతర సిబ్బంది అందరూ కళాశాల ప్రాంగణంల నుంచి బైక్ ర్యాలీతో బయలుదేరి శంకర్ విలాస్, లాడ్జి సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల ముందు ఆనందోత్సాహాలతో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. విజయసాధనకు కారణభూతులైన అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని, కష్టపడి చదువుకొన్న విద్యార్థిని, విద్యార్థులను తల్లిదండ్రులను మాస్టర్‌మైండ్స్ యాజమాన్యం అభినందించారు.




## అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంప్లిసిట్

**-ఫోర్టు పోలియో మేనేజర్ ఉమెస్ ఉమేష్**

**గుంటూరు విద్య, ఆగస్టు 26, ప్రభాతవార్త :** అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఇంప్లిసిట్ కీటకనాశని తయారు చేయడం జరిగిందని ఫోర్ట్ పోలియో మేనేజర్ ఉమెస్ ఉమేష్ స్పష్టం చేశారు. గుంటూరులోని రాయల్ పార్కు నందు వ్యవసాయ ఉత్పత్తుల్లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ బహుళజాతి సంస్థ పారిజాత్ ఇండస్ట్రీఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం సిట్ పురుగు మందును మార్కెట్లోకి విడుదల చేయటం జరిగింది. ఫోర్ట్ఫోలియో మేనేజర్ ఉమెస్ ఉమేష్ మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన ఇంప్లిసిట్ కీటక నాశిని వంటలపై సమర్ధవంతంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ మార్కెటింగ్ హెడ్ మధుసూదన్‌రావు, బిజినెస్ యూనిట్ లీడర్ రమణారెడ్డి, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ బార్గవ్, రీజనల్ మార్కెటింగ్ మేనేజర్ భార్గవ్, రీజనల్ హెడ్ శ్రీకాంత్, బిజినెస్ సేల్స్‌టీం తదితరులు పాల్గొన్నారు.




## వాగ్దేవి కళాశాల విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో వాగ్దేవి కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. సోమవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఒగూరి నాగేశ్వరరావు, డైరెక్టర్లు కపలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, రామకోటేశ్వరరావు, పి.డి. ఆంజనేయులు తదితరులు అభినందించారు. వారు మాట్లాడుతూ అండర్-18 బాలికల విభాగంలో తిరుపతమ్మ, కె. శ్రీనిధి, ఎ. బాలప్రసన్న, కె. టోనీగౌరీ, ఎస్. వినీల లు రన్నింగ్, లాంగ్‌జంప్‌లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారన్నారు. అదే విధంగా అండర్-18 బాలుర విభాగంలో శంకర్, జి. సాయికాశీ, బి. వెంకటేశ్వర్లు, మారుతీ, పి. అఖిల్, వెంకటవీరనానిలు 5కె వాక్, వెయ్యి మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లలో ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారని వారు వివరించారు. అదే విధంగా అండర్-20 బాలుర విభాగంలో పి. భానుప్రకాష్, కె. ప్రతాప్‌లు ట్రిబుల్ జంప్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలియజేశారు.



## శ్రీమేధలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**గుంటూరు విద్య, ఆగస్టు 26, ప్రభాతవార్త :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శ్రీమేధ బ్రాడీపేట క్యాంపస్‌లో అంగరంగ వైభవంగా విద్యార్థుల కోలాహలం మధ్య నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ అన్నా నందకిషోర్ ముందుగా శ్రీకృష్ణుని చిత్రపటానికి పూజలు చేసి క్యాంపస్ ముందు ఏర్పాటు చేసిన ఉట్టికొట్టు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధర్మం వృద్ధి చెందినప్పుడు ధర్మసంస్థాపన కొరకు దాల్చిన అవతారమే శ్రీకృష్ణ పరమాత్ముడన్నారు. భగవద్గీత ద్వారా, సామాన్య జీవితాన్ని ఎలా జీవించాలో ధర్మం ఎలా పాటించాలో, సంక్లిష్ట పరిస్థితుల్లో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి కావలసిన ధైర్యాన్ని బోధించారన్నారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టు కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, శ్రీమేధ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇస్కాన్ దేవాలయంలో ఎమ్మెల్యే అరవింద్‌బాబు ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** పట్టణంలోని ఇస్కాన్ దేవాలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అరవింద్ బాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన వెంట కోటప్పకొండ ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహదూర్, పార్టీ సీనియర్ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్ తది తరులు ఉన్నారు. ఎమ్మెల్యే అరవింద్‌బాబు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. దేవాలయంలో భగవద్గీతను, శ్రీకృష్ణ పరమాత్ముని జీవిత విశేషాలను తెలియజేస్తూ నిర్వహించడం సంతోషమన్నారు. శ్రీకృష్ణుని మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. ప్రపంచానికి ఆయన దార్శనికుడు అని తెలిపారు. ఇస్కాన్ నిర్వహణ అద్భుతంగా ఉందన్నారు.



ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు ఇస్కాన్ సభ్యులు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. వేడుకలను విజయవంతం చేస్తున్న భక్తులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభినందనలు తెలిపారు.

## కుల ధూషణ నిందితులను అరెస్టుచేయాలి

**గుంటూరు విద్య, ఆగస్టు 26, ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు ఏసుబాబు మాదిగను కొందరు వ్యక్తులు మొబైల్ ఫోన్ ద్వారా కులంపేరుతో తిట్టిన కేసులో ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదని ఎఫ్ఐఆర్ నమోదై ఇప్పటికి 45రోజులు దాటినప్పటికి ఎలాంటి చర్యలు లేవని గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్‌కు, జిల్లా కలెక్టర్‌కు విడివిడిగా ఫిర్యాదు చేశామని ఏసుబాబు



మాదిగ పేర్కొన్నారు. సోమవారం ఏసుబాబు మాదిగ విలేకర్ల తో మాట్లాడారు. పాతగుంటూరు పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి కేసు విషయంపై పోలీసులతో మాట్లాడితే నిందితుల కొరకు వెదకుతున్నామని చెబుతున్నారని తెలిపారు. తక్షణం నిందితులను అరెస్టుచేసి నాకు రక్షణ కల్పించాలని ఎస్పీని కోరినట్లు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గా నాకే ఇలాంటి పరిస్థితి పోలీస్టేషన్‌లో ఎదురైతే ఇక సామాన్యుల కేసుల అంశంలో పరిస్థితి ఏమిటంటూ ఆయన వాపోయారు.

## కృష్ణా - ప్రకాశం జిల్లాల జట్ల మధ్య క్రికెట్ పోటీలు

**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో సోమవారం అండర్-23 బాలుర విభాగంలో మల్టీ డే సెంటర్ జోన్ అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలను సోమవారం నిర్వహించారు. కృష్ణా జిల్లా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 72 ఓవర్లకు 229 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. కార్తికేయ 97 పరుగులు చేశారు. ప్రకాశం జిల్లా జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 47 ఓవర్లకు 210 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అఖిల్ 54 పరుగులు చేశారు. కృష్ణా జిల్లా జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 85 ఓవర్లకు 284 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఆ జట్టులో సాయి 149 పరుగులు చేశారు. ప్రకాశం జిల్లా జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 57 ఓవర్లకు 252 పరుగులు చేసింది. వివరాలను గ్రౌండ్ ఇన్‌ఛార్జి సీతాపతిరావు తెలియజేశారు.

# నిలిపేసిన బ్రిడ్జిని పునఃరుద్ధించాలి

**బాపట్ల, ఆగస్టు26, ప్రభాతవార్త:** బాపట్ల పట్టణాన్ని రైలు పేటను కలుపుతూ కొన్ని దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని మధ్యలో నిలిపేశారు. ఈ ప్రాంత ప్రజలు పట్టణానికి రావాలంటే అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన మూడవ రైల్వే లైను వలన రెండు సంవత్సరాల క్రితం ప్రస్తుతం ఉన్న రైల్వే ఫుట్ బ్రిడ్జిని నిర్మాణ పనుల నిమిత్తం తొలగించారు. దానిని తిరిగి మరలా పున:రుద్ధించి సాంకేతిక కారణాలతో నిలుపుదల చేయటం జరిగింది. ప్రస్తుతం రైలుపేట వాసులు పట్టణ ప్రాంతానికి రావాలంటే అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. బాపట్ల పట్టణం నుంచి రైలుపేట వెళ్ళేందుకు ఫుట్ పాత్ ఓవర్ బ్రిడ్జిని కొన్ని దశాబ్దాల క్రితమే నిర్మించారు. కాలి బాటన వెళ్ళేవారికి ఎంతో ఉపయోగకరంగా ఉండేది. మూడవ రైల్వేలైను ఏర్పాటుతో ఉన్న బ్రిడ్జిని తొలగించి మరల కొంతమేరకు పున:రుద్ధించారు. సుమారు 20వేల జనాభా ఉన్న రైలుపేట వాసులు ఈ రైల్వే ఫుట్ బ్రిడ్జి ఆదారంగానే పట్టణ ప్రాంతానికి చేరుకుంటారు. ఈ బ్రిడ్జి లేకపోవడం వలన పట్టాలు దాటుతూ పట్టణ ప్రాంతానికి వెళాల్సి వుంటుందని తరచూ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే స్టేషన్ ప్రాంతంలో గూడ్స్ రైలు ఆపిఉంటే కొన్ని గంటల తరబడి ప్రజలు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. చుటూ తిరిగి వెళ్లాలంటే ఇబ్బందులు పడే జనం అక్కడే పడిగాపులు కాస్తూ పట్టాలు దాటుకుంటూ పట్టణంలోకి వెళుతున్నారు. ఈ విషయంపై రైలుపేట స్థానికులు రైల్వేశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితంలేదు. స్థలంలో నిలిపేసిన రైల్వే ఫుట్ బ్రిడ్జిని వెంటనే పూర్తి చేస్తామని రైల్వే అధికారులు హామిఇచ్చిన ఇంత వరకు నెరవేర్చకపోవడంతో అధికారులు స్పందించి రైల్వే ఫుట్ బ్రిడ్జిని త్వరితగతిన నిర్మించాలని రైలుపేట వాసులు కోరుతున్నారు.





# అగ్ని ప్రమాధ బాధితులకు పక్కా గృహాలు నిర్మిస్తాం: కలెక్టర్

**బాపట్ల, ఆగస్టు26,ప్రభాతవార్త:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైపోయిన గృహాల బాధితులకు పక్కా గృహాలు నిర్మిస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలో లంక కాలువ కట్టమీద ఉన్న తొమ్మిది ఎస్టీ గృహాలు విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమై పోయాయి.



అగ్నిప్రమాధ బాధితులకు నిత్యవసర సరుకులు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విషయం తెలుసుకున్న బాపట్ల జిల్లా కలెక్టర్ సంఘ టన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాదితులకు త్వరలో అన్ని సదుపాయాలతో కూడిన పక్కాల గృహాలను నిర్మిస్తామన్నారు. ప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యుత్ ప్రమాదం జరిగిన సమయంలో గృహాలలో బాధితులు లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగ లేదన్నారు. నష్టపోయిన అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర వస్తువులు, భోజనం అందించారు. ప్రతి కుటుంబానికి రూ. 5వేల రూపాయల చొప్పున అందజేశారు. ప్రమాధ జరిగిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ఒక్కోక్క కుటుంబానికి రూ. 40వేల ఆర్థిక సహాయం అందేవిదంగా కృషిచేస్తా మన్నారు. అదే విధంగా ప్రభుత్వం తరుపున అన్ని మౌళిక సదు పాయాలతో కూడిన రూ. 4లక్షల వ్యయంతో పక్కా గృహాలు నిర్మించి అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదనపు జెసి బి సుబ్బారావు, కర్లపాలెం ఎమ్మార్వో వెంకటరత్నం, ఎస్ఐ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను ప్రభుత్వం తరపున అన్ని విదాల ఆదుకుంటాం:ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

కర్లపాలెం, ఆగస్టు26, ప్రభాతవార్త: కూలి చేసుకునే నిరుపేదల గుడిసెలు అగ్నికి ఆహుతి అవటం తన గుండెను పిండి వేసిందని బాధితులకు అన్ని విధాలుగా సహాయం చేయటా నికి నేను ముందు ఉంటానని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు హామి ఇచ్చారు. కర్లపాలెం పంచాయితీ లంక కాలువ కట్టపై ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల 9పూరి గుడిసెలు దగ్ధమైన విషయం తెలుసుకొని వెంటనే ఆయన బాధితులను పరామర్శి ంచారు. వేగేశన ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున ఒక్కొక్కరికి రూ. 10వేలు అందజేశారు. ప్రభుత్వం తరపున బాధితులం దరికీ పక్కా గృహాలు నిర్మించేలా గా చర్యలు తీసు కుంటానని ఆయన హామీ ఇచ్చారు. బాధితులంతా గుడిసెల్లో లేకుండా కూలికి వెళ్ళటం వలన ప్రాణహాని జరగలేదని దానికి అందరం అదృష్టవంతులు అన్నారు. బాధితులకు టిడిపి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని దాతలు కూడా ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఆయన వెంట జెడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి మండల అధ్యక్షులు భూపతి రావు, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి నాయకులు వసంత రెడ్డి బుల్లియ్య, మాడ శ్రీనివాసరావు, కట్ట సుజాత, మాజీ ఎంపిటిసీ షేక్ బాజీ ఉన్నారు.



బాధితులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

# రుక్మిణీ సమేత పాండురంగ స్వామి దేవాలయంలో కృష్ణాష్టమీ వేడుకలు

బాపట్ల, ఆగస్టు26, ప్రభాతవార్త: పట్టణంలోని చీల్‌రోడు లో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామి దేవాలయంలో కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు మాట్లాడుతూ దేవాలయంలో ఉదయం గణపతి పూజ, పుణ్యాహావచన, పంచామృతాలకు ఆవాహన, స్వామి వారకి విశేష పంచామృత స్నాప్రాకార్యక్రమాలను నిర్వహించామన్నారు. స్వామివారికి విశేష అంకరణ స్వామివారికి సహాస్రనామ పూజా కార్యక్రమం అనంతరం నైవేద్యం నీరాజనం మంత్రపుష్పాలు కార్యక్రమాలను చేపట్టామన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వినియోగ నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# మధర్‌థెరిస్సా అందించిన సేవలు మరువలేనివి

**అమరావతి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కుష్ఠరోగులకు, అనాధలకు, వృద్ధులకు, పేదలకు, మరణ శయ్యపై ఉన్నవారికి సేవలు అందించిన మదర్ తెరిసాను ఆదర్శంగా తీసుకోవాలని బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని జనచైతన్య సమితి నైపుణ్యా శిక్షణ కేంద్రంలో మానవతావాది, నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న మదర్‌తెరిసా 114వ జయంతిని సోమవారం జనచైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ నువ్వు ఇతరుల లోపాలను ఎతగడం ప్రారంభిస్తే ఎవరిని ప్రేమించలేవని సాటి చెప్పిన మదర్ తెరిసాను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జన చైతన్యసమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ శాంతి, సహనం, ప్రేమకు ప్రతిరూపం మదర్ తెరిసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనీల్‌కుమార్, సంస్థ ప్రతినిధులు షేక్. లియాకత్ ఆలీ, గంజిమాల విజయ్‌బాబు, గోవిందు, గోపి తదితరులు పాల్గొన్నారు. ముందుగా మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



మదర్‌తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# కృష్ణానదిలో పోకిరిల వీరంగం

**అమరావతి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలో శ్రీ అమరలింగేశ్వరస్వామి వేంచేసియున్న ప్రదేశమైన కృష్ణానది పరివాహక ప్రాంతంలో స్నానాల ఘాట్ వద్ద పోకిరీలు వీరంగం చేశారని భక్తులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు పుణ్యస్నానం ఆచరించే ఘాట్ల వద్ద పోకిరీలు ఈతకొడుతూ పెద్దపెద్దగా కేకలు వేస్తున్నారని భక్తులు తెలిపారు. ప్రమాదం పొంచి ఉన్న ఆ విధంగా నదిలో ఈతలేంటి అని ప్రశ్నిస్తున్నారు.



# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాలిక భౌతికకాయానికి నివాళులు అర్పించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:** మండలంలోని మద్దిరాల-పోతవరం రోడ్డులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మద్దిరాల గ్రామానికి చెందిన షేక్ అసీఫా అనే బాలిక (9) మృతిచెందింది. వివరాలు ఇలా ఉన్నా యి. ద్విచక్రవాహనంపై తండ్రి సుభానితో కలసి వెళుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఈ వాహనాన్ని ఢీ కొట్టింది. అదే సమయంలో ఈ వాహనాల ప్రక్కగా వెళుతున్న గ్రానైట్ లారీకింద వాహనంపై ఉన్న బాలిక పడి అక్కడికక్కడే మృతిచెందింది. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు సోమ వారం ఉదయం మద్దిరాల గ్రామానికి వెళ్లి ఆసీఫా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితోపాటు టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్‌లు పాల్గొని నివాళులు అర్పించారు.



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాలిక భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న ప్రత్తిపాటి

# కృష్ణ భగవానుని మార్గం ఆచరణీయం: ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త: శ్రీకృష్ణ భగవానుడు సూచించిన మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయం, ఆచరణీయమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నిడుబ్రోలు 8వ వార్డులో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. హిందూ ఇతిహాసాలలో శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారమే శ్రీకృష్ణుడిదన్నారు. శ్రీకృష్ణుని జన్మదినాన్నే కృష్ణాష్టమి అని, గోకులాష్టమి అని అంటూ ఉంటారన్నారు. కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారని చెప్పారు. శ్రీకృష్ణాష్టమినాడు స్వామివారిని పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమన్నారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణుడి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే వేడుకలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా ఉట్టికొట్టి భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జాగర్లమూడి సుధీర్, సుఖవాసి సుధీర్‌చంద్, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూ రావు, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేద్దాం : ఎస్ఐ

**కర్లపాలెం, ఆగస్టు26, ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేద్దామని కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర అన్నారు. మధర్ థెరిసా జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మధర్ థెరిసా చిత్రపటానికి పూలమాలు వేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం శాఖ వారు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో శాంతియుతమైన సమాజం కొరకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ ఈ పోలీస్‌రావు, ఎం పరమ, డి ధనుంజయ్, బి. రాజేష్, వి వెంకట్నాథ్ పాల్గొన్నారు.



మధర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్ఐ, రెడ్‌క్రాస్ సభ్యులు

# శ్రీకృష్ణ ఆలయంలోఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**అమరావతి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** శ్రీకృష్ణాష్టమి సందర్భంగా అమరావతి మండలం లేమల్లె గ్రామంలో శ్రీకృష్ణ ఆలయంలో జరిగిన



ప్రత్యేక పూజల్లో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొని పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యువత ఉత్సాహంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

# మోడరన్ గ్రీన్‌వ్యాలీ పాఠశాలయందు ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చిలకలూరిపేట, ఆగస్టు26, ప్రభాతవార్త: పట్టణంలోని మోడరన్ గ్రీన్‌వ్యాలీ స్కూల్‌నందు కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.



అదేవిధంగా ఎల్లోడే వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఉట్టికొట్టి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎల్లోడే సందర్భాన్ని పురస్కరించుకొని చిన్నారులు పసుపురంగు బెలూన్‌లు, పసుపురంగు దుస్తులు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్, డైరక్టర్ ఉదయ్‌కుమార్, ప్రిన్సిపల్ హేమలతాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రవితేజకు జాతీయస్థాయిలో 11వ ర్యాంకు

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు ఎంతటి కష్టసాధ్యమైన పనినైనా సునాయాసంగా సాధిస్తారని చెప్పడానికి పట్టణానికి చెందిన చందు శ్రీనివాసరావు-కామాక్షి దంపతుల కుమారుడు చందు రవితేజ నిదర్శనమని పలువురు కొనియాడారు. భారతదేశ ప్రతిష్టాత్మక కంపెనీ సెక్రటరీ కోర్సులో మొత్తం రెండు దశలుంటాయి. మొదటి దశ సీఎస్ ఎగ్జిక్యూటివ్ కాగా రెండవది సిఎస్ ప్రొఫెషనల్. ఈ నెల 25వ తేదీన సీఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూ సిలబస్‌కు 16ర్యాంకులను ప్రకటించారు. అందులో చందు రవితేజ 11వ ర్యాంకు సాధిం చారు. ప్రతి ఏటా అతి తక్కువ మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించే ఈ పరీక్షల్లో రవితేజకు ఆల్‌ఇండియా 11వ ర్యాంకు రావడం గర్వకారణమన్నారు. ప్రకటించిన 16ర్యాంకుల్లో 14మంది ఉత్తర భారతదేశానికి చెందిన వారు కాగా, దక్షిణ భారతదేశం మొత్తంలో రెండవ వాడిగానూ, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఏకైక ర్యాంకరుగా రవితేజ నిలిచాడు. గతంలో సీఎంఎ ఇంటర్‌లో ఆల్ ఇండియా 31వ ర్యాంకు సాధించాడు. రవితేజ చదువు లోనే కాక చిన్నతనం నుంచి కూచిపూడి నృత్యంలో విశేషంగా రాణించి పలువురి మన్ననలు అందుకున్నాడు. ఎన్నో అవార్డులను, రివార్డులను సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా రవితేజను పట్టణ ప్రముఖులు, బంధువులు, స్నేహితులు అభినందించారు.



# మండలంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**రెంటచింతల, ఆగస్టు 26 ప్రభాతవార్త:** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని సోమ వారం ముద్దులొలికే చిన్నారులతో గోకులం కార్యక్రమం నిర్వహించారు. తలపై నెమలి పింఛం, చేతిలో పిల్లన గ్రోవి, మరో చేతిలో వెన్న ముద్దలతో చిన్ని కృష్ణుల విహారం సాక్ష్యాత్తు రేపల్లెను తలపించింది. మండలంలో పాఠశాలల ఆధ్వర్యాన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమ వారం ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణ జన్మా ష్టమి రోజున కృష్ణుడు ఇంట్లోకి రావాలని కోరు తూ వాకిట్లో బియ్యపు పిండి లేదా ముగ్గుతో బాల గోపాలుడు పాదాలను తీర్చిదిద్దడ ంతో పండుగ వాతావ రణం నెల కొంది. గుమ్మా లకు మామిడాకుల తోరణాలు కట్టి కృష్ణుని విగ్రహానికి చందనం, కుంకుమలతో తిలకం దిద్దారు. హిందూ ఇతిహా సాల ప్రకారం శ్రీ మహా విష్ణువు ఎనిమిదవ అవ తారం శ్రీకృష్ణ అవత ారంగా బావించి వేడుక లను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషదారణలు ధరించి కోలాటం ఆడారు. విద్యార్థులు ఉట్టికొట్టడం పలువురిని ఆకర్షించింది. పాఠశాలలో ఒక పండుగ వాతావరణం కనిపిం చింది. ఉత్సవాలు కోసం శ్రీరామకృష్ణా సేవా మందిరంలో ప్రత్యేక మండపాలు అలంకరణ చేశారు. పలు గ్రామాల్లో తొలుత ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వేడుకలు తిలకించాలని పిలుపునిచ్చారు. బాలబాలి కలు శ్రీకృష్ణ, రాధా దేవి వేషధారణలతో ఉత్సాహం గా పాల్గొని ఉట్ల సంబరం నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి పర్వ దినం విశిష్టతను తెలిపే కోలాటాలు, ఉట్ల ఉత్సవం ఆహుతులను ఆకట్టుకుంది.





# వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**పిడుగురాళ్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త:** పిడుగురాళ్ల పట్టణంలో సోమవారం త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యాన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని మాచర్ల రోడ్డులో గల టీటీడీ కల్యాణ మండపంలో శ్రీకృష్ణుని ప్రతిమను ఉంచి పూజలు జరిపారు. అనంతరం భారీ ఊరేగింపు జరిపారు. రైల్వేస్టేషన్ రేఒడ్డు, వాసవీ నగర్, ఎల్లారావు బజారు, గాంధీనగర్, జానపాడు రోడ్డు మీదుగా మెయిన్ సెంటర్ వరకు ఈ ఊరేగింపు సాగింది. గుంటూరు, విజయవాడ, ఒంగోలు, చిలకలూరిపేట, దర్శితోపాటు పట్టణానికి చెందిన అనేక మంది ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జంగా కోటయ్య, త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక పిడుగురాళ్ల కమిటి అధ్యక్షుడు కటికం సైదారావు, అరుణ, కోటేశ్వరరావు, నారాయణమ్మ, గోపి, శ్రీను, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో కృష్ణాష్టమి

కారంపూడి, ఆగస్టు 26 ప్రభాతవార్త: మండలంలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో శ్రీకృష్ణుని వేషధారణలో పిల్లలను ముస్తాబు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కారంపూడిలోని గాంధీబొమ్మ సెంటర్లో ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో యాదవ సామాజిక వర్గం పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో కూడా ఉట్టి కొట్టే కార్యక్రమం జరిగింది. నరమాలపాడు గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో వేణుగోపాలస్వామికి గ్రామస్థులు పూజలు నిర్వహించారు. దేవాలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# తిరుమలశెట్టికి జాతీయ సేవా పురస్కారం

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జాతీయ సేవా పురస్కారం దక్కింది. విజయవాడకు చెందిన మదర్ సర్వీసెస్ సొసైటీ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా జాతీయసేవా పురస్కారం సంస్థ అధ్యక్షుడు మల్లాది ప్రసాదరావు చేతుల మీదుగా అందుకున్నారు. పురస్కారం అందుకున్న తిరుమలశెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ నాకు పురస్కారం లభించిందంటే తనకు తోడ్పాటునందించిన ప్రతి ఒక్కరి కృషి వల్లేనని చెప్పారు. అన్నదాన శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరి సహకారం వల్లే సాధ్యమైందన్నారు.



తిరుమలశెట్టికి పురస్కారం అందజేస్తున్న మదర్ సర్వీసెస్ సొసైటీ నిర్వాహకులు

# నేటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** శ్రీ సహస్రలింగేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ స్వర్ణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమవుతాయని కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో సోమవారం అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ ఉత్సవాలు ఈ నెల 31వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 27వ తేదీ ఉదయం పెండి ్లకుమారుని చేయడం, సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యాహము, వాస్తుహోమము తదితర కార్యక్రమాలతో ధ్వజారోహణము జరుగుతుందన్నారు. 28వ తేదీ రాత్రి 7గంటలకు స్వామివార్ల కళ్యాణోత్సవము జరుగుతుందన్నారు. 29వ తేదీన ఉదయం స్వామివారి గరుడోత్సవం రాత్రికి స్వామివారి రథోత్సవము జరుగుతుందన్నారు. 30వ తేదీన ఉదయం వసంతోత్స వము, చక్రస్నానము, పూర్ణా హుతి కార్యక్ర మాలు, రాత్రి సహస్రదీపా లంకరణ, పవళింపు సేవ కార్యక్రమాలు జరుగుతా యన్నారు. 31వ తేదీన ఉదయం 9గంటలకు పుష్పయాగము, రాత్రి శ్రీ స్వామివార్ల తెప్పోత్సోవము జరుగుతుందన్నారు. 28వ తేదీ కళ్యాణోత్సవంలో పాల్గొనే భక్తులు 1516/-చెల్లించి రశీదు పొందాలని కోరారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కరుణా కటాక్షాలను పొందాలని కోరారు. ఇప్పటికే ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి చెప్పారు.



# లీగల్‌సెల్‌కు వట్టికూటి చేస్తున్న సేవలు మరవలేనివి : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్‌కు న్యాయవాది వట్టికూటి లీలాప్రసాద్ చేస్తున్న సేవలను మరువలేమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక సాక్షి శ్రీ భావనారాయణ స్వామి దేవాలయం సమీపంలో న్యాయవాది వట్టికూటి లీలాప్రసాద్ నూతన కార్యాలయ పూజాకార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ పాల్గొన్నారు. ఇక్కడ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా అవసరార్థులందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. కార్యాలయ ప్రారంభానికి సంబంధించిన నిర్వహించిన పూజా కార్యక్రమంలో వట్టికూటి లీలాప్రసాద్ దంపతులతో కలిసి నరే ంద్రకుమార్ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లీలాప్రసాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మొవ్వా వెంకటకృష్ణ, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ ఉప్పల సుకుమార్‌బాబు, షేక్ యాసిన్‌బాబా తదితరులున్నారు.



# కస్తూరిబా పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**చిలకలూరిపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:** పండరీపురం నందు మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకొని రోటరిక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని పోతవరం గ్రామంలో ఉన్న కస్తూరిబా బాలికల హైస్కూల్ పాఠశాలలో చదువుతున్న 300మంది విద్యార్దినిలకు మ్యాక్సీ విజన్ విజయవాడ వారి సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మ్యాక్సీ విజన్‌కు చెందిన వైద్యులు విద్యార్థినీలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వారణాసి శరత్‌కుమార్, కొల్లా సుబ్బారావు, డైరక్టర్లు ప్రభాకరరెడ్డి, పోలిశెట్టి రాఘవయ్య, అలంగార్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# కూలీ పనికి వెళ్తూ వృద్ధుడు మృతి

మాచర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త: రోజు వారీ కూలీ పనికి వెళ్తూ ఓ వృద్ధుడు రక్తం కక్కుకొని మృతిచెందిన సంఘటన మాచర్ల పట్టణంలో జరిగింది. పట్టణంలోని 30వ వార్డు బస్టాండ్ వెనుక ప్రాంతంలో ఒర్సు సుంకయ్య అనే వృద్ధుడు జీవిస్తున్నాడు. ఇతను రోజు వారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగా సోమవారం కూడా పలుగూ పార చేత పట్టి కూలీ పనికి బయలుదేరాడు. ఇంటి నుంచి కొద్ది దూరం వెళ్లగానే రక్త కక్కుకుంటూ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన చూసిన స్థానికులు చలించిపోయారు. మృతుడికి భార్య నక్షత్రం, కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.



# పారదర్శకత జవాబుదారి కోసమే సామాజిక తనిఖీ

**దుర్గి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** పారదర్శకత జవాబుదారి కోసమే సామాజిక తనిఖీ నిర్వహించటం జరుగుతుందని సామాజిక తనిఖీ యస్ఆర్పీ రాజు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సామాజిక తనిఖీ సమన్వయ సమావేశంలో సామాజిక తనిఖీపై పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉపాధిహామి ద్వారా జరిగిన పనులపై ఈ తనిఖీ నిర్వహించటం జరుగుతుందన్నారు. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి 31వ జరిగిన రూ. 7,92,36,235లకు తనిఖీ చేయటం జరుగుతుందన్నారు. గ్రామాల్లో తనిఖీల కోసం వచ్చే సిబ్బందికి సహకరించాలన్నారు. ఉపాధి, పంచాయితీరాజ్, సామాజిక పింఛన్లపై జరిగే తనిఖీలు నిజ నిర్ధారణ కోసమేనన్నారు. నిష్పక్షపాతంగా తనిఖీలు జరుగుతాయన్నారు. గ్రామాల్లో జరిగే గ్రామసభలకు అధిక సంఖ్యలో జనసమీకరణ చేయాలన్నారు. సమావేశంలో ఎపివో వెంకటేశ్వర్లు, రిటైర్డు పిఆర్ ఏఈ వెలుగొండారెడ్డి, పిఆర్ ఎఈ హనుమంతరావు, పంచాయితీ కార్యదర్శి హాఫీజుద్దీన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దుర్గిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**దుర్గి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** కృష్ణాష్టమి వేడుకలు సోమవారం దుర్గిలో ఘనంగా నిర్వహించారు. యాదవ బజారులో ఏర్పాటు చేసిన వేడుకల్లో కృష్ణుని విగ్రహానికి పూజలు నిర వ్హించారు. పలువురు పుణ్యదంపతు లు పీటలమీద కూర్చొని పూజలు నిర్వహించారు. భారత చైతన్యయువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయాదవ్ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఒట్టి కొట్టే కార్యక్రమం అంగరంగవైభవంగా జరిగింది. కార్యక్రమంలో సింగు నాగేశ్వరరావు, ఎల్లెబోయిన గోపాల్, గ్రై. గోపాల్(కరెంట్), జక్కా బాజిబాబు పాల్గొన్నారు.



## కోటప్పకొండను అభివృద్ధి పథంలో నడుపుతాం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోటప్పకొండను అభివృద్ధి పథంలో నడుపుతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం ప్రముఖ శైవక్షేత్రమైన



కోటప్పకొండలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద్‌బాబు, పార్టీ నాయకులు

కోటప్పకొండలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహదూర్, టిడిపి సీనియర్ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, జమిందార్ రామకృష్ణ కొండలరావు బహదూర్, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కోటప్పకొండ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు. అదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముందుకు వెళ్ళాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అదే విధంగా దేశంలోనే ప్రముఖ శైవక్షేత్రంగా ఉన్న కోటప్పకొండకు మరింత గుర్తింపును కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల మంజూరు, ప్రభుత్వ అనుమతులను తీసుకువస్తామన్నారు. త్రికోటేశ్వర స్వామి దర్శనానికి వచ్చేటువంటి వేలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌళిక వసతులను కల్పిస్తామన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో కోటప్పకొండలో అభివృద్ధి పనులు జరగలేదన్నారు. కనీసం మౌళిక సదుపాయాలను కల్పించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు విమర్శించారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**వినుకొండ, ఆగస్టు26, ప్రభాతవార్త:** పట్టణంలోని వెల్లటూరు రోడ్డు నందు గల సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెదేపా నాయకులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పురోహితులు మక్కెనకు ఘన స్వాగతం పలికారు. స్వామివారి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఉట్టి కార్యక్రమంలో





ఉత్సాహంగా పాల్గొన్నారు. మక్కెన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సహకారంతో ఆలయ అభివృద్ధికి అన్ని విధాలు గా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కనపర్తి వెంకట్రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**గీతాంజలి స్కూల్ నందు:** స్థానిక వెన్నపూస కాలనీ నందు గల గీతాంజలి స్కూల్ నందు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ వై. శేషగిరిరావు పాల్గొని విద్యార్థులకు కృష్ణాష్టమి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రిన్సిపల్ టి. కృష్ణవేణి మాట్లాడుతూ శ్రీ కృష్ణభగవానుని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని చెడుకు దూరంగా ఉండి మంచి కోసం ధర్మం కోసం పోరాడాలని కృష్ణతత్వం గురించి చెప్పారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. కరస్పాండెంట్ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఈపూరు:** శ్రీ కృష్ణాష్టమి వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రమైన ఈపూరులోని శారద విద్యానికేతన్ స్కూల్ నందు నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు కృష్ణుని వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉల్లాసంగా పాల్గొన్నారు. కృష్ణుని జీవిత విశేషాల గురించి ప్రిన్సిపల్ విద్యార్థులకు తెలియజెప్పారు.

## ప్రజల సహకారంతోనే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం: సిఐ

**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ప్రజల సహకారంతోనే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించగల్గుతామని సి.ఐ. బి.రమేష్‌బాబు అన్నారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సి.ఐ.రమేష్‌బాబుతో పాటు ఎస్.ఐ. వేణు పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రం కావడంతో జనాభా, వాహనాల రద్దీ పెరిగిందన్నారు. రోడ్ల విస్తరణ లేకపోవడంతో మల్లమ్మసెంటర్, సత్తెనపల్లి బస్టాండ్, పల్నాడు బస్టాండ్, క్లాక్ టవర్, 1వ రైల్వేగేట్, చిత్రాలయ టాకీస్ వద్ద ట్రాఫిక్ సమస్య పెరిగిందన్నారు. అయినప్పటికీ ట్రాఫిక్ పోలీసులు తమ సామర్థ్యానికి మించి సేవలందిస్తున్నారని, ట్రాఫిక్ సమస్య లేకుండా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించక



పోవడం, చదువుకున్న వారు సైతం వాహనాలను షాపులు, హాస్పటల్స్, రోడ్లపైనే పార్కింగ్ చేయడంతో సమస్య పెరుగుతుందన్నారు. ఖచ్చితంగా నిబంధనలను పాటించి అవగాహనతో ట్రాఫిక్ పోలీసులు తీసుకునే చర్యలకు సహకారం అందించాలని ఈ సందర్భంగా సి.ఐ.రమేష్‌బాబు కోరారు.

## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు జ్ఞాపిక అందజేత

**చిలకలూరిపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శాసనమండలి



సభ్యులు మర్రి రాజశేఖర్‌ను ఆయన నివాసంలో సోమవారం ఉదయం యువజన విభాగ నాయకులు లింగాల విజయ్‌యాదవ్, సేవాదళ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, ఊసా శ్రీహరిలు కలిసి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా రాధాకృష్ణల చిత్రపటాన్ని మర్రి రాజశేఖర్‌కు అందచేశారు.

## వన మహోత్సవంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

### జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 30వ తేదిన చేపట్టబోతున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, దీనిలో భాగంగా నగరవనాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి, అటవీపర్యావరణశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని ఈ సందర్భంగా బాలాజీ వెల్లడించారు. పవన్‌పిలుపుకు స్పందించి అన్నివర్గాల ప్రజల ఈ కార్యక్రమంలో పాల్గొనలని కోరారు. భవిష్యత్ తరాలకోసం చెట్లునాటి వాటిని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లు అవుతుందని తెలిపారు. మనముందు తరాల బాగుకోసమే ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. మొక్కలు నాటటంతో పాటు వాటిని భాద్యతాయుతంగా పర్యవేక్షించి, సంరక్షించి ఎదిగేలాగా చేయాలని కోరారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుక

**తెనాలి, ఆగస్టు 26 (ప్రభాతవార్త :** స్థానిక నందులపేటలోని కుసుమ హరనాథ్ మందిర్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా



సోమవారం శ్రీహరినామ సంకీర్తన బృందం వారిచే కృష్ణునిపై సంకీర్తన గానం 4గంటల నుండి 6.30గంటల వరకు నిర్వహించారు. కార్యక్రమంలో పెరవలి వంశీకృష్ణఅందెబాల చంద్రమౌళి, రాజేశ్వరి, మాదల నాగ అర్చన, ఉప్పలూరి శారదాచలపతి, కొప్పరపు అనిత మాధవి, తూనుగుంట్ల దుర్గా మల్లేశ్వరి, కొత్తమాసు పుష్పలత, పువ్వాడ సరిత, సురాబత్తుల కేశవరావు, వేమవరపు లక్ష్మీనరసింహారావు, సాములూరి శివశంకరరాజు, టీవీఎస్ శాస్త్రి సంకీర్తనలో పాల్గొన్నారు.

## వైయంసిఏ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు

**చిలకలూరిపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:** యంగ్‌మెన్ క్రిష్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా నరసరావుపేట రోడ్‌లో ఉన్న సాయిప్రశాంతి వృద్దుల ఆశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అసోసియేషన్ జిల్లా ప్రతినిధి చుక్కా విన్సెంట్ పాల్ ఆర్ధిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని



నిర్వహించారు. తొలుత పట్టణంలో ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్‌సియం చర్చి ఫాదర్ రెవరెండ్ మరియదాసు, మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్, జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్, లోక్‌సత్తా మాదాసు భానుప్రసాద్, దార్ల బుజ్జిబాబు, ధూళిపాళ శ్రీనివాసరావు, జనక్రాంతి గౌస్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయండి

**చిలకలూరిపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:** ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలు విశాఖపట్టణంలో సెప్టెంబర్1, 2, 3 తేదీలలో జరగనున్నాయని, వాటిని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు కోరారు. సోమవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి, సిపిఐ నాయకులతో కలసి సమ్మేళనాలకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. చిలకలూరిపేట ఏఐటియుసి తరుపున ఆ కార్యక్రమాలకు రూ10వేలను కాసా రాంబాబు అందచేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, నియోజకవర్గ ఏఐటియుసి అధ్యక్షుడు పేలూరి రామారావు, తాపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసా సాంబయ్య, భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షులు తూబాటి సుభాని, మోటార్ రీ వైండింగ్ సంఘ అధ్యక్షులు మహ్మద్ షరీఫ్, సిపిఐ నాయకులు నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమావేశం

**చిలకలూరిపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:** నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో సోమవారం పట్టణ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిధులుగా నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ పొట్రు పూర్ణచంద్రరావులు పాల్గొని సెప్టెంబర్ 1వతేదినుండి సభ్యత్వ నమోదును విస్తృతంగా నిర్వహించాలని సమావేశంలో



తీర్మానించారు. బిజెపి సంస్థాగతంగా అభివృద్ధి చెందటం కోసం తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని 100 మందిని సభ్యులుగా ఒక్కొక్క నాయకుడు చేర్పించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ మల్లెల శివనాగేశ్వరరావు, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర రంజిత్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, మండల కార్యదర్శి బండారు నాగరాజు, యువమోర్చా నాగరాజు, బిజెపి నాయకులు ఉప్పాల భాస్కరరావు, ఆడిటర్ ఐతా ప్రసాద్, కందిమళ్ల ఆంజనేయులు, కె పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ మందిరాలకు పోటెత్తిన భక్తజనం

తెనాలి, ఆగస్టు 26 (ప్రభాతవార్త : హైందవ సంస్కృతిలో భగద్గీకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఆ గీతాచార్యుడి ఆరాధనకు అంతే ప్రాధాన్యత ఉందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గోకుల అష్టమి పర్వ దినాన్ని పురస్కరించుకుని తెనాలి మండలంలో పలు చోట్ల కృష్ణ మందిరాల్లో జరిగిన వేడుకల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆత్మీయ అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మండలంలోని కొలకలూరు గ్రామంలోని గోపాలకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాల కృష్ణ మందిర కమిటీ నిర్వాహకులు మాజీ మంత్రి ఆలపాటికి సాదర స్వాగతం పలికారు. అదే విధంగా గుడివాడ గ్రామంలో గత 28సంవత్సరాలు కృష్ణాష్టమి ని ఘనంగా నిర్వహించే క్రమంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఆలపాటి పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి.పి.యాదవ్, గ్రామ సర్పంచ్ యడ్లపల్లి రాకేష్, ఉప సర్పంచ్ దేసుబోయిన శ్రీనివాసరావు, తదితర పార్టీ శ్రేణులతో ఆలపాటి కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని గంగానమ్మపేటలో గల పాలరాతి కృష్ణ విగ్రహా మందిరంలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఆలపాటి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా పట్టణంలో పలు చోట్ల గోకుల అష్టమి పర్వదిన కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో కొనసాగాయి. ఆయా కృష్ణ మందిరాల్లో భక్తులు పోటెత్తారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని కృష్ణ మందిరంలో వరుసుగా మూడు రోజులు గోకుల అష్టమి వేడుకలు నిర్వహించే కార్యచరణలో భాగంగా గోకుల అష్టామి వేళ మందిర వ్యవస్థాపకులు మేడిబోయిన గంగాయాదవ్ ఉత్సవ కమిటీ ముఖ్యులు భచ్చల శ్రీను తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం నుండి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆత్మీయ అతిధిగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను పండుగలు ప్రాధాన్యతను సంతరించుకున్న అంశాలని అన్నారు. యాదవ సంఘీయులకు గోకులాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు మాజీ



ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆత్మీయ అతిధిగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాల కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు. మందిర కమిటీ సభ్యులు శివకుమార్ సాదర స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ రోడ్డులోని కృష్ణ మందిరంలో గోకులాష్టమి ఉత్సవాలు నిర్వహించే తీరు ప్రత్యేకమని నిర్వాహకులను అభినందించారు. కోలాట భజనలు సాంస్కృతిక నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మందిర నిర్వాహకులు గంగాయాదవ్ మాట్లాడుతూ మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సెంటర్ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు, పలువురు యాదవ సంఘీయులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**ఈపూరు, ఆగస్టు26, ప్రభాతవార్త:** టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బొల్లాపల్లి మండలం షోలాయపాలెం గ్రామానికి చెందిన నేరేటి శ్రీను (42) వినుకొండ పట్టణంలోని మసీదుమాన్యంలో కూలీ పనులు చేసుకుంటూ తల్లి పేరమ్మతో జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామం వద్ద ఒక ప్రైవేటు వెంచరులో కూలీ పని కుదుర్చుకోవడానికి వెళ్లిన సమయంలో అప్పుడే అక్కడికి వచ్చిన కంకర టిప్పర్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా చూసుకోకుండా శ్రీనును గుద్దడంతో టిప్పర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తల్లి నేరేటి పేరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## పార్టీ బలోపేతంగా లక్ష్యంగా సభ్యత్వ నమోదు జరగాలి

### -రాష్ట్ర భాజపా నాయకులు పాటిబండ్ల రామకృష్ణ

**తెనాలి, ఆగస్టు 26 (ప్రభాతవార్త :** భారత ప్రధాని నరేంద్రమోదీ పరిపాలన దక్షత పట్ల యువతలో నమ్మకం పెరిగిందని మెరుగైన అభివృద్ధి పథకాలను, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలకు చేరువ చేస్తున్న ప్రభుత్వంగా బిజెపికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతం కోసం చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేసుకోవాలని రాష్ట్ర బిజెపి నాయకులు



పాటిబండ్ల రామకృష్ణ అన్నారు. మండలంలోని అంగలకుదురు గ్రామంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యచరణపై మండల పార్టీ అధ్యక్షులు కడియాల నందకిషోర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెనాలి నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రముఖ్‌గా నియమితులైన పాండురంగ విఠల్, మండల సభ్యత్వ ప్రముఖ్‌గా నియమితులైన పాటిబండ్ల రామకృష్ణలు పాల్గొని పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై పలు సూచనలు చేశారు. సెప్టెంబర్ 1నుండి సభ్యత్వ నమోదు కార్యచరణ రూపు దిద్దుకుంటుందని ఆ క్రమంలో ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకువెళుతూ పార్టీ సభ్యత్వాన్ని పెంచుకునేందుకు సమిష్టి కార్యచరణతో ముందుకు వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కఠారి వాసుదేవనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి అనంతాచార్యులు, కొత్తపల్లి యోగానందకిషోర్, పలు గ్రామాల బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**రొంపిచర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొని వేడుకలను ప్రారంభించారు. హిందూ పంచాంగం ప్రకారం ఈ ఏడాది శ్రావణమాసంలో కృష్ణపక్షంలో కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలలో కృష్ణాష్టమి వేడుకలు జరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ సాంప్రదాయంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకునే విధానం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థులు కృష్ణాష్టమి వంటి పండుగ విశిష్టతను తెలుసు



కోవాల్సిన అవసరం ఉందని ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలియజేశారు. ఈ కార క్రమంలో ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకుంఠపురంలో ప్రారంభమైన శిఖర ప్రతిష్ట పూజలు

**తెనాలి, ఆగస్టు 26 (ప్రభాతవార్త :** శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఇటీవల చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానంగా కళాన్యస పూర్వక శిఖర ప్రతిష్ట మహా సంప్రోక్షణ కార్యక్రమాల్లో తొలిరోజైన సోమవారం వైఖానస పండితుల ఆధ్వర్యంలో విఖనసమునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా సంప్రోక్షణ పూజలకు శ్రీకారం చుట్టారు. విశ్వక్షేన ఆరాధన, పుణ్యాహా వచనం, అజప్రదీపారాధన, ఆచార్య దీక్ష, మేధినిపూజ, మృత్సంగ్రహణ, అంకురార్పణ, రక్షాబంధన, శ్రీ స్వామివార్ల కళాపకర్షణ నివేదిక, నీరాజన తీర్థప్రసాద ఘోష్టి కార్యక్రమాలను వైఖానస ఆగమ పండితులు విఎల్‌ఎన్‌డి భట్టాచార్యులు, వేదాంతం మాధవాచార్యులు, అళహరి రవికుమార్, తదితర వైఖానస పండితులు పూజా విదులు నిర్వహించగా ఆలయ సహాయ



కమీషనర్ ఎం.తిమ్మానాయుడు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుంభం సాయిబాబు, సభ్యులు కె.సునీత, రవిశంకర్, బొద్దులూరి సరస్వతి, నాగేశ్వరరావు, ఎం.ప్రసాద్, దేవరకొండ వెంకట రమణ, శంకరరావు, తదితర భక్తులు పాల్గొన్నారు.

## సినీనటులకు ఎమ్మెల్యే కన్నా అభినందన

**సత్తెనపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** సినీనటులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం అభినందించారు. యజ్ఞ సినిమాలో నటించిన సత్తెనపల్లికి చెందిన పలువురిని ఆయన సత్కరించారు. పట్టణానికి చెందిన చిలకోటి రఘురాం, విఠల్ గౌడ్ నిర్మాతలుగా, చిత్తగల్లు ప్రసాద్ దర్శకత్వంలో యజ్ఞ సినిమా రాష్ట్రం మొత్తం విడుదలైందన్నారు. ఈ సినిమాలో పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది మర్రి వెంకట సుబ్బారెడ్డి ఎస్.పి.పాత్రలో నటించారన్నారు. చెన్నకేశవనాయుడు విలన్ క్యారెక్టర్‌లోనూ, సుభాని రియల్ ఎస్టేట్ వ్యాపారిగా నటించారన్నారు. సత్తెనపల్లి నటులు సినిమాలలో మరింత రాణించాలని, వారు ఉన్నతంగా ఎదగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అభినందించారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



విజయపురిసౌత్, ఆగస్టు 26 ప్రభాతవార్త: విజయపురిసౌత్ గ్రామంలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి యేటా జరుపుకునే కృష్ణాష్టమి వేడుకలను సీతారామ ఆలయంలో కనుల పండువగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. సీతారామాలయంలో పూజారి గుడిపూడి బ్రహ్మాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టి కొట్టిన విజేత గోన తిమోతికి ఆలయ కమిటీ చేతుల మీదుగా రూ.2116 బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


## యడ్లపాడులో కృష్ణాష్టమి వేడుకలు



**యడ్లపాడు, అగష్టు 26, ప్రభాతవార్త :** కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా పలు వేణుగోపాలస్వామి దేవాలయాలు భక్తులతో సోమవారం రద్దీగా మారాయి. మండల పరిధిలోని పలుగ్రామలలోని దేవాలయాలతోపాటు చరిత్ర ప్రసిద్ధి చెందిన చెంఘీస్కాన్‌పేట గ్రామంలోని శ్రీ వెన్నముద్దల వేణుగోపాల స్వామి దేవాలయంలో భక్తులు అధికంగా పాల్గొని స్వామివారికి పూజలు నిర వ్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించినట్లు అలయ అర్చకులు పరుచూరి సత్యనారాయణాచార్యులు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో పారాయణ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు మోడికారం, అటుకులు, వెన్న ప్రసాదంగా అందజేశారు.

## వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు


**కొల్లిపర, అగష్టు 26 ప్రభాతవార్త:** శ్రీకృష్ణాష్టమి వేడుకలను మండలంలో కన్నుల పండువగా నిర్వహించారు. మండలంలోని చివలూరు, పిడపర్రు, వల్లభాపురం, దావులూరు, అత్తోట యాదవపాలెంతో పాటు వివిధ గ్రామాల్లో భక్తి శ్రద్దలతో శ్రీకృష్ణుడుని ప్రత్యేకంగా ఆలంకరించి పూజలు చేసారు. మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవస్థానంలో అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు శ్రీకృష్ణాష్టమి వేడుకలు పురస్కరించి స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేసారు. అదేవిధంగా శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు.



## సంగండైరీలో పాలు పోయండి..ఆర్ధికంగా ఎదగండి...

### -సంగం డైరీ సూపర్‌వైజర్ వెంకట్రావు

కొల్లిపర, అగష్టు 26 ప్రభాతవార్త: సంగండైరీలో పాలు పోయటం వలన అనేక రాయితీలు పొందవచ్చని సంగం డైరీ సూపర్‌వైజర్ వెంకట్రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని హనుమాన్‌పాలెం, కొల్లిపరలో పాలఉత్పత్తిదారులు గోనాపున్నమ్మ, భీమవరపు వేమారెడ్డి ఇటీవల మృతి చెందటంతో డెయిరీ తరపున వారి కుటుంబ సభ్యులకు భీమా ద్వారా రూ.70 వేలు, రూ.75 వేల చెక్కులను సంగం డెయిరీ అధికారులు, పాలకేంద్రం అద్యక్షులు శ్రీనివాసరావు, నెర్ల కుటుంబరెడ్డిలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మేలు జాతి పశువులను పెంచుకోవటంతో ఆర్ధిక పరిస్థితి మెరుగుపర్చుకోవచ్చ న్నారు. కార్యక్రమంలో సంగం డెయిరీ పీల్డ్ కో-ఆర్డినేటర్ సందీప్‌కృష్ణ, కార్యదర్శి శేషిరెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గోనపున్నమ్మ కుటుంబసభ్యులకు చెక్కును అందజేస్తున్న సంగం డైరీ అధికారులు, పాలకవర్గ సభ్యులు

## మదర్‌థెరిస్సాకు ఘన నివాళి

**నకరికల్లు, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మదర్‌థెరిస్సాకు జనసేన నాయకులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి నాయకులు అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్ మిరియాల వెంకటసుబ్బమ్మ, ఆర్కే యాదవ్, గోవిందు, మల్లి, సాంబశివరావు, నిర్మలా, శ్రావణి, గౌస్, ఝాన్సీ, మాధవి నాయకత్వం వహించారు. నాయకులు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని వారు చాటి చెప్పారన్నారు. కోల్‌కత్తా నగరంలోని మురికివాడల ప్రజలకు విశేషమైన సేవలు



అందించారని తెలిపారు. ఓర్పు, సహనం, ప్రేమ, కరుణ ప్రతి జీవితానికి అవసరమని చాటి చెప్పారన్నారు. ప్రసిద్ధ నోబుల్ శాంతి పురస్కారం, భారతరత్న పురస్కారాన్ని మదర్‌థెరిస్సా అందుకున్నారని తెలిపారు. వారి మార్గంలోనే జనసేన పార్టీ ముందుకు వెళ్తుందని నాయకులు తెలియజేశారు.

# 'వెంకటేష్, ఐశ్వర్య రాజేష్'లపై లవ్లీ హస్బెండ్, వైఫ్ సాంగ్

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి కలిసి రెండు వరుస హిట్‌లను అందించిన తర్వాత,



ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ తమ హ్యాట్రిక్ చిత్రానికి పనిచేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన కొత్త షెడ్యూల్ ప్రస్తుతం పొల్లాచ్చిలో జరుగుతోంది. ప్రస్తుతం పొల్లాచ్చిలోని కొన్ని అందమైన ప్రదేశాలలో వెంకటేష్, ఐశ్వర్య రాజేష్‌లు పోషించిన భార్యభర్తలపై ఒక అందమైన పాట చిత్రీకరించారు. సంగీతంలో ఫారమ్‌లో ఉన్న భీమ్స్ సిసిరోలియో చార్ట్‌బస్టర్ పాటను సంగీతం అందించారు. భాస్కరభట్ల సాహిత్యాన్ని సమకూర్చారు. డ్యాన్స్ కొరియోగ్రఫీని భానుమాస్టర్ పర్యవేక్షిస్తున్నారు. భార్యాభర్తల ప్రేమను తెలిపే ఉత్తమ పాటల్లో ఇది ఒకటి కానుంది. ఈ చిత్రంలో వెంకటేష్ మాజీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తారు. ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా నటిస్తుండగా, మీనాక్షి చౌదరి మరో నాయికగా నటిస్తోంది. ఈ త్రికోణ క్రైమ్ డ్రామాలో అతని మాజీ ప్రేయసిగా ఆమె కనిపించనుంది. ఈ సినిమాకు సమీర్‌రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్. ఎడిటింగ్ తమ్మిరాజు. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ స్క్రీన్‌ప్లేకు సహకరించారు. వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఇంకా పేరు పెట్టని ఈ చిత్రం 2025 సంక్రాంతి సందర్భంగా థియేట్రికల్ విడుదలకు సిద్ధం కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి.

# పెక్యులర్ లవ్‌స్టోరీ 'సుందరకాండ'

హీరో నారా రోహిత్ ల్యాండ్ మార్క్ 20వ మూవీ 'సుందర కాండ' డెబ్యుటెంట్ వెంకటేష్ నిమ్మల పూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్స్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్న పొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్‌ని లాంచ్ మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. నారా రోహిత్ ఇందులో సిద్ధార్థ్ అనే సింగిల్ మ్యాన్ పాత్రలో కనిపించారు. తను మ్యారెజ్ ఏజ్ దాటినప్పటికీ, ఐదు క్వాలిటీస్ కలిగి ఉన్న పార్ట్నర్ కోసం సెర్చ్ చేయడం, తన మ్యాచస్ కోసం పేరెంట్స్ కూడా విసిగిపోవడం టీజర్‌లో హిలేరియస్‌గా అనిపించింది. క్యారెక్టరైజేషన్, కామిక్ టైమింగ్‌తో



హ్యూమర్ అందించే నారా రోహిత్‌కి ఈ క్యారెక్టర్ ట్రైలర్ మేడ్‌గా కనిపిస్తుంది. అతని జోడిగా వృతివాఘని ఆకట్టుకుంది. శ్రీదేవి విజయ్ కుమార్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు. నరేష్ విజయ్ కృష్ణ రోహిత్ తండ్రి పాత్రలో ఆకట్టుకున్నారు. వాసుకి ఆనంద్ మరో కీలక పాత్రలో కనిపించారు. టీజర్‌లో చూపినట్లుగా, ఈ కథ ప్రతి వ్యక్తికి రిలేట్‌గా చేసుకునేలా వుంది. వెంకటేష్ నిమ్మలపూడి ఫన్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని రూపొందించారని టీజర్ ప్రామిస్ చేస్తోంది. ప్రదీప్ ఎమ్ వర్మ సినిమాటోగ్రఫీ వైబ్రెంట్‌గా వుంది. లియోస్ జెమ్స్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హ్యూమర్‌ని ఎలివేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రోహన్ ఎడిటర్ కాగా, రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నారారోహిత్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. వెంకీ నాతో ఐదేళ్లుగా జర్నీ చేస్తున్నాడు. ఇదొక సెక్యూలర్‌లవ్‌స్టోరీ. కమ్ బ్యాక్ మూవీగా ఈ స్క్రిప్టే లాక్ చేశాం. ఈ సినిమా జర్నీ చాలా స్పెషల్. వెంకీ బ్రిలియంట్ కథ రాశారు. ఈ స్టేజ్ మీద వున్న అందరినీ కథే తీసుకొచ్చింది. టీజర్ మీ అందరికీ నచ్చిందే అనుకుంటున్నాను. లియాస్ జేమ్స్ మంచి ఆల్బంఇచ్చాడు. మంచి పాటలు కుదిరాయి. మున్ముందు సినిమా నుంచి మరింత కంటెంట్ రాబోతోంది. థాంక్‌యూ ఆల్ అన్నారు. డాక్టర్ నరేష్ వికె మాట్లాడతుతూ, 'సుందరకాండ' లాంటి లవ్‌స్టోరీ తెలుగులో చూడలేదు. నాకు తెలిసి ఇండియన్ స్క్రీన్ మీద ఇప్పటివరకు రాలేదు. ఇలాంటి లవ్‌లవ్ స్టోరీ ఎవరూ ఊహించలేదు. ఈ టీజర్ నాలుసార్లు చూడాలనిపిస్తుంది. చాలా ప్లజెంట్‌గా వుంది. ఇది థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరు పేరున థాంక్స్. యాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ, అందరినీ మళ్లీ కలవడం ఆనందంగా వుంది. నాకోసం ఇంత మంచి క్యారెక్టర్ డిజైన్ చేసిన డైరెక్టర్ వెంకీకి థాంక్. మా నిర్మాతలక థాంక్స్. ఇది చాలా కలర్‌ఫుల్ ఫ్యామిలీ ఫిల్మ్. చాలా హ్యాపీగా ఎంజాయ్ చేస్తూ చూసే సినిమా ఇది ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్స్ అన్నారు. నిర్మాత సంతోష్ చిన్న పొల్ల మాట్లాడుతూ, అందరికీ థాంక్ యూ రోహిత్ అన్న థాంక్‌యూ ఆయన ముందుండి నడిపించారు. వెంకీపెద్ద డైరెక్టర్ అవుతారు. అందరికీ పేరుపేరున థాంక్‌యూ అన్నారు.

# సెప్టెంబర్ 7న 'జనక అయితే గనక'

దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోన్న సినిమా జనక అయితే గనక. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. సంగీర్తన హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమా ఫైనల్ వెర్షన్‌ని చూసిన సుహాస్, యుఎస్ఎ హక్కులను సొంతం చేసుకున్నారు. సుహాస్ మాట్లాడుతూ, ఫైనల్ వెర్షన్ చూశాను. చాలా బాగా నచ్చింది. వెంటనే యుఎస్ఎ హక్కులను తీసుకున్నాను. పక్కా ఎంటర్‌టైనింగ్ సినిమా అవుతుంది. ప్రతి దానికీ లెక్కలు చెప్పే మిడిల్ క్లాస్ అబ్బాయిగా ఈ సినిమాలో కనిపిస్తాను. తప్పకుండా ప్రేక్షకులు పడీ పడీ నవ్వుకుంటారు. మా డైరెక్టర్ చాలా మంది సినిమా చేశారు. దిల్‌రాజు సపోర్ట్‌చేసిన తీరుమర్చిపోలేం అన్నారు. నటీనటులు: సుహాస్, సంగీర్తన, రాజేంద్ర ప్రసాద్, గోపరాజు రమణ తదితరులు. సాంకేతిక బృందం: బ్యానర్: దిల్‌రాజు ప్రొడక్షన్స్, సమర్పణ: శిరీష్, నిర్మాతలు: హర్షిత్ రెడ్డి, హన్షితా రెడ్డి, రచన- దర్శకత్వం: సందీప్ బండ్ల, సంగీతం: విజయ్ బుల్గానిన్, డిఒపి: సాయి శ్రీరామ్, ఎడిటర్, కోదాటి పవన్ కల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: అరసవిల్లి రామ్‌కుమార్, కాస్ట్యూమ్ డిజైనర్: భరత్ గాంధీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అకుల్.



# 'ఈమె సుబ్బమ్మ ఇదియే ఈమె కథ' షురూ..

ఎంఎం ఆర్ ఆర్ట్ క్రియేషన్స్ ప్రొడక్షన్ పతాకంపై కిరణ్ దర్శకత్వంలో ప్రొడ్యూసర్ మంద మల్లికార్జున రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'ఈమె సుబ్బమ్మ ఇదియే ఈమె కథ' సినిమా హైదరాబాద్ రామానాయకుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కిరణ్ ఎఎన్‌కె, ప్రొడ్యూసర్ మంద మల్లికార్జున రెడినడ, హీరో శ్యామ్ షెల్వన్, హీరోయిన్స్ హాన్విక, రితిక, గ్రీష్మ, హీరోయిన్ ఎస్తేర్, జి.ఎల్.ఫణీకాంత్, తదితరులు పాల్గొన్నారు. డిఓపి గాజుల శివ, మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మోహన్ కృష్ణ, లిరికల్ రైటర్ రాము కుంభగిరి కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎల్ ఫణి కాంత్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, ప్రొడ్యూసర్ మంద మల్లికార్జున రెడ్డి క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ, నేను కొత్త వాడినైనా మా నిర్మాత మల్లికార్జున్ రెడ్డి ఈ కథను నమ్మి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు ఆయనకు నా ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియచేస్తున్నాను. ఈచిత్రం లవ్ స్టోరీతో పాటు మంచి మెసేజ్ కూడా ఉంటుంది. ఈ చిత్రం డెఫినెట్‌గా యూత్‌తో పాటు టోటల్ కుటుంబ సమేతంగా చూసే విధంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నాము అన్నారు. చిత్ర నిర్మాత మంద మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం కథ విన్న వెంటనే చాలా ఎక్సైటింగ్‌గా అనిపించింది. సెప్టెంబర్ ఫస్ట్ నుంచి రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనున్నామన్నారు.

# '35-చిన్న కథ కాదు' చిత్రం 6న విడుదల

35 - చిన్న కథకాదు చిత్రం అనేది నివేదాథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ ప్రధాన పాత్రల్లో నటించిన కొత్త-యుగం క్లీన్ ఫ్యామిలీ డ్రామా. నందకిషోర్ ఈమని రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్ వాల్టేయిర్ ప్రొడక్షన్స్ పతాకాలపై నిర్మించారు. టీజర్,పాటలు,ఇతర ప్రోమోలకు అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో సినిమా ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. మేకర్స్ కొత్త రిలీజ్ డేట్‌తో వచ్చారు. 35-చిన్న కథ కాదు సెప్టెంబర్ 6న రెండు వారాల్లోపు సినిమాల్లోకి ఈ సినిమా తెలుగు,



తమిళం,మలయాళభాషల్లో ఒకేసారి విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్ కార్యక్రమాలను ముమ్మరం చేయనున్నారు. ఈ సినిమాని ఎంపిక చేసిన కొద్ది మందికి ప్రదర్శించగా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఇది ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచుతుంది. విడుదలతేదీ పోస్టర్‌లలో ప్రధాన తారాగణం యొక్క సంతోషకరమైన భావాన్ని వెలిబుచ్చారు. గ్రామీణ నేపథ్యంలో సెట్ చేయ బడిన, 35-చిన్న కథ కాదు హాస్యం, భావోద్వేగ లోతు యొక్క సమ్మేళనంతో సాపేక్షమైన కథ నాన్ని అల్లింది, అర్థవంతమైన సందేశాన్ని అందిస్తుంది. నికేత్ బొమ్మి కెమెరా కాగా, వివేక్ సాగర్ సంగీతాన్ని అందించారు. ప్రొడక్షన్‌డిజైన్: లతా నాయుడు, ఎడిటింగ్, టీసీ ప్రసన్న. తారాగణం: నివేదా థామస్, ప్రియ దర్శి, విశ్వదేవ్, గౌతమి.

# 13న 'కళింగ'

కిరోసిన్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న ధృవవాయు.. ఇప్పుడు కళింగఅంటూ కొత్త కాన్సెప్ట్ తో హీరోగా, దర్శకుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ నిర్మిస్తున్న ఈ సినిమా మీద ఇప్పటికే మంచి హైప్ ఏర్పడింది. టీజర్, పోస్టర్‌లు, గ్లింప్స్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టు కున్నాయి. తాజాగా ఈ మూవీని సెప్టెంబర్ 13న విడుదల చేయబోతున్నామంటూ ప్రకటిస్తూ ఓ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో.. 'హీరో, దర్శకుడు ధృవ వాయు మాట్లాడుతూ, టీజర్, పోస్టర్ వీటితోనే కళింగ మీద హైప్ పెరిగింది. ఆల్రెడీ అన్ని చోట్లా బిజినెస్ అయింది. కంటెంట్ అందరికీ నచ్చడంతో అన్నిచోట్లా డీల్స్ అయిపోయాయి. ఇది కచ్చితంగా రెగ్యులర్ మూవీలా మాత్రం ఉండదు. అన్ని రకాల అంశాలు



ఇందులో ఉంటాయి. ఎమోషన్స్, లవ్, కామెడీ, హారర్, థ్రిల్లర్ ఇలా అన్నీ కావాలని పెట్టలేదు. టీజర్, సాంగ్స్ చూడని వాళ్లంతా టీ-సిరీస్ యూట్యూబ్ చానెల్‌లోచూడండి. కంటెంట్, స్క్రీన్ ప్లే చాలా టైట్‌గా ఉంటుంది. ఇంత వరకు ఇలాంటి కాన్సెప్ట్‌తో తెలుగులో అయితే రాలేదు. కచ్చితంగా ఈ సినిమాను థియేటర్లో చూసి ఆదరించండి. మా సినిమా సెప్టెంబర్ 13న రాబోతోంది అని అన్నారు. కెమెరామెన్ అక్షయ్ మాట్లాడుతూ, కళింగ సినిమా కోసం టీం అంతా చాలా కష్టపడింది. చాలా వరకు ఫారెస్ట్ ఏరియాల్లోనే షూట్ చేశాం. వర్షం, ఎండ అంటూ ఇలా చాలా కష్టపడాల్సి వచ్చింది. సినిమా మాత్రం అద్భుతంగా వచ్చింది. ఏ ఒక్కర్నీ నిరాశపర్చని మాత్రం గ్యారెంటీ ఇస్తాను' అని అన్నారు. నిర్మాత దీప్తి కొండవీటి మాట్లాడుతూ, కళింగ గురించి అక్షయ్ సగం చెప్పాడు. వంశీ మిగతా సగం చెబుతాడు. సెప్టెంబర్ 13న మా చిత్రం రాబోతోంది. సినిమాను చూసిన తరువాత ఓ మంచి ఫీలింగ్‌తో బయటకు వెళ్తారు. కళింగ అనేది ధృవ వాయుఐడియా. మేం ఆయనకు సపోర్ట్ చేశామంతే అని అన్నారు. 'హీరోయిన్ ప్రజ్ఞా నయన్ మాట్లాడుతూ, కళింగ సినిమా అద్భుతంగా వచ్చింది. చాలా వరకు అవుట్ డోర్‌లో, ఫారెస్ట్ తీశాం. ఈ చిత్రానికి మొదటి హీరో కెమెరామెన్ అక్షయ్. ఆయన ఈ మూవీని అద్భుతంగా క్యాప్చర్ చేశారు. ధృవవాయు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను తీశారు. సెప్టెంబర్ 13న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి'అని అన్నారు.



ప్రియాంక అరుళ్ మోహన్ నయా లుక్

# విడుదలకు రెడీ 'ఉరుకు పటేల'..

హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచెర్ల. తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకు పటేల'. 'గెట్ ఉరికి ఫైడ్' సినిమా ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మించారు. సెప్టెంబర్ 7న ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందించిన ఈసినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూర్చారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, 'పట్నం పిల్లా..', "ఒరి మాయలోడా' సాంగ్‌లకు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో ఈ చిత్రం నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. హీరోకి పెళ్లి వయసు వచ్చినా పెళ్లి కావటం లేదని బాధ ఎక్కువ అవుతుంటుంది. అందుకు కారణం.. తనేమీ చదువుకోడు.. కానీ బాగా చదువుకున్న పిల్లనే పెళ్లి చేసుకోవాలనుకుంటాడు. అతని ఆశలకు



తగ్గట్టే మన అందమైన హీరో యిన్ అతన్ని ప్రేమిస్తుంది. చాలా మంది చదువుకున్న అమ్మాయిలకు నచ్చని హీరోని హీరోయిన్ మాత్రం ఎందుకు ప్రేమించిందా! అనేది చాలా మందిలో ఉండే ప్రశ్న. కానీ..కథలో అసలు ట్విస్ట్ అదే. మన హీరోయిన్‌లో మరో కోణం బయటకు వస్తుంది. దెబ్బకు హీరో భయపడతాడు. ఏం చేయాలో తెలియక పారిపోవాలనుకుంటాడు. ఇంతకీ హీరోయిన్ ఏం చేసింది.. ఆమెను చూసి హీరో ఎందుకు భయపడ్డాడు.. చివరకు ఏమైందనేది తెలుసుకోవాలంటే సెప్టెంబర్ 7న రిలీజ్ కాబోతోన్న సినిమాను చూడాల్సిందేనంటున్నారు దర్శక నిర్మాతలు.

# 'సారంగపాణి జాతకం' టైటిల్ ఖరారు

శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు మోహన కృష్ణ ఇంద్రగంటి కాంబినేషన్‌లో ఇదివరకే 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' లాంటి చక్కటి విజయవంతమైన సినిమాలు వచ్చాయి. తాజాగా వాళ్లిద్దరి కలయికలో ప్రియదర్శి కథానాయకుడిగా మరో చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాకు 'సారంగపాణి జాతకం' అనే టైటిల్ ఖరారు చేయగా, ఈ రోజు టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. చిత్రనిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ,'మనిషి భవిషత్తు అతని చేతిరేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసేచేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రం 'సారంగపాణి జాతకం' ప్రారంభం నుంచి ముగింపు వరకు నవ్వించే ఓ పూర్తి స్థాయి జంధ్యాల తరహా వినోదాత్మక సినిమా ఇది. మోహనకృష్ణ ఇంద్రగంటి ఈ కథ చెప్పగానే చాలా నచ్చేసింది. ఆయనతో మా సంస్థలో మూడో చిత్రమిది. ప్రియదర్శి, 'వెన్నెల' కిషోర్, వైవా హర్ష, నరేష్ విజయకృష్ణ, తనికెళ్లభరణి, శ్రీనివాస్ అవసరాల వంటి హేమాహేమీలు ఈ కథలో భాగం అయ్యారు. హీరోయిన్ రూపకొడువాయూర్, వడ్లమాని శ్రీనివాస్, రూపాలక్ష్మి, కల్పలతలు కూడా మంచి పాత్రలు చేశారు. ఈ సినిమా సాంకేతికంగా ఉన్నతస్థాయిలో ఉంటుంది. ఇందులో నాలుగు పాటలు ఉన్నాయి. వివేక్‌సాగర్ అద్భుతమైన బాణీలు అందించారు. సంగీతానికి మంచి ప్రాముఖ్యత ఉంది. మా సంస్థంల్లో 15వ చిత్రమిది. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం', 'యశోద'- హాట్రిక్ విజయాల తర్వాత ఈ సినిమాతో ప్రేక్షకులకి మంచి సినిమా అందివ్వబోతున్నాం. 90 శాతం చిత్రీకరణ పూర్తి అయ్యింది. హైదరాబాద్, రామోజీ ఫిల్మ్ సిటీ, విశాఖలో ఇప్పటి వరకు నాలుగు షెడ్యూల్ పూర్తి చేశాం. నేటి నుండి సెప్టెంబరు 5 వరకు రెండు పాటలు, మిగతా సన్నివేశాలు చిత్రీకరణతో సినిమాని పూర్తి చేస్తున్నాం' అని అన్నారు. సారంగపాణి జాతకం ఫస్ట్‌లుక్ విడుదల చేసిన సందర్భంగా దర్శకుడు మోహన్‌కృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ, 'నమ్మకం మనిషికి బలాన్ని ఇస్తుంది. కానీ మూఢనమ్మకం బుద్ధిమంతుడిని కూడా బలహీనుడిని చేసి నవ్వుల పాలు చేస్తుంది. అలా నవ్వుల పాలైన ఓ మధ్యతరగతి మంచి అబ్బాయి కథే 'సాంగరపాణి జాతకం' తన నమ్మకం, తను ఇష్టపడిన అమ్మాయి ప్రేమ మధ్య కొట్టుమిట్టాడి రెండింటికి చెడ్డ రేవడయిపోయాడా? లేదా బయట పడ్డాడా? అనే కథాంశాన్ని ఉత్కంఠభరితంగా కడుపుబ్బా నవ్వించే హాస్యంతో చెప్పాం. హీరో పాత్రలో భావోద్వేగాలను, వినోదాన్ని ప్రియదర్శి తనదైనశైలిలో అద్భుతంగా పండించగా.. అచ్చ తెలుగు అమ్మాయి రూప కడువయూర్ తన అభినయంతో కట్టిపడేస్తుంది. సకుటుంబ సమేతంగా హాయిగా చూడగలిగితే ఒక హాస్య సంబంధం ఈ సినిమా. ఉన్నత సాంకేతిక ప్రమాణాలు అందించే శ్రీదేవి మూవీస్ సంస్థఈసినిమా నిర్మాణంలోనూ ఎక్కడారాజీపడలేదు. పీజీ విందా ఛాయా గ్రహణం, వివేక్ సాగర్, సంగీతం, మార్తాండ్ కె వెంకటేష్ కూర్పు, రవీందర్ కళా దర్శకత్వం ప్రేక్షకులు అందరినీ ఆకట్టుకుంటాయి. అని చెప్పారు. తారాగణం: ప్రియదర్శి, రూపకొడువాయూర్, నరేష్ విజయకృష్ణ, తనికెకళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాలు, 'వెన్నె' కిషోర్, వైవా, హర్ష.



# పాలీగ్రాఫ్ పరీక్షలో నిందితుని తప్పుడు సమాధానాలు

## కోలకతా వైద్యురాలి హత్యాచార ఘటన..

**కోల్‌కతా, ఆగస్టు 26:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కి ఇటీవల పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా ప్రస్తుతం అతడు కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ జైల్లో ఉండగా అక్కడే ఈ లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు. ఇందులో నిందితుడు ఏం చెప్పారన్న వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. అయితే పాలీగ్రాఫ్ పరీక్షలో నిందితుడు అసత్యం, పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాను వెళ్లేసరికే వైద్యురాలు చనిపోయిందని అతడు చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9న ఈ దారుణం వెలుగు చూసిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజే



సివిక్ వాలంటీర్ అయిన సంజయ్‌రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం కేసును దర్యాప్తు చేస్తున్న సిబిఐ కోర్టు ఆదేశాలతో నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్ష సమయంలో సంజయ్ అనాలోచితంగా, ఆత్రుతగా ఉన్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అధికారులు అడిగిన ప్రశ్నలకు అవాస్తవాలు, సరిపోలని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. దర్యాప్తు బృందం ఆధారాలు చూపించినప్పుడు ఆ సమయంలో తాను అక్కడ లేనని నిందితుడు చెప్పాడట. అంతేగాక, తాను సెమినార్ హాల్‌కు వెళ్లేసరికి వైద్యురాలు అప్పటికే చనిపోయి ఉందని, భయంతో తాను అక్కడి నుంచి పారిపోయానని సంజయ్ చెప్పినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. మరోవైపు, నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించే సమయంలో అతడి తరఫు డిఫెన్స్ లాయర్ లేకపోవడం చర్చనీయాంశమైంది. దీనిపై న్యాయవాది స్పందిస్తూ పరీక్ష ఎక్కడ నిర్వహిస్తామన్నది అధికారులు తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, ఇది మానవహక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని ఆరోపించారు. కాగా, వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడింది తానేనంటూ అంతకుముందు కోల్‌కతా పోలీసుల ఎదుట నిందితుడు నేరం అంగీకరించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి చెందిన వైద్య బృందం నిందితుడి మానసిక తీరును విశ్లేషించింది. ఘటన సమయంలో ప్రతి నిమిషం చోటుచేసుకున్న విషయాలను నిందితుడు గుక్కతిప్పకుండా మొత్తం ఎపిసోడ్‌ను వివరించాడని, అతడిలో పశ్చాత్తాపమే లేనట్లు కనిపించిందని కేసు దర్యాప్తులో పాల్గొన్న ఓ సిబిఐ అధికారి చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే ఆ తర్వాత అతడిని కోర్టులో హాజరుపరచగా సంచలన ఆరోపణలు చేశాడు. తానే తప్పు చేయలేదని, కావాలనే తనను ఇందులో ఇరికించారని న్యాయస్థానంలో కన్నీళ్లు పెట్టుకున్నాడు.

# భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలపై బంగ్లా వేటు

**ఢాకా, ఆగస్టు 26:** బంగ్లాదేశ్‌లో అనిశ్చిత పరిస్థితుల వేళ భారత్‌లోని రాయబార కార్యాలయాల్లో పనిచేస్తున్న ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్‌లో ఫస్ట్ సెక్రటరీగా కొనసాగుతున్న షబాన్ మహ్మద్, కోల్‌కతాలోని బంగ్లాదేశ్ కాన్సులేట్‌లో పనిచేస్తున్న రంజన్ సేన్‌పై ఈ వేటు వేసింది. తన పదవీకాలం ముగియడానికి ముందే రాజీనామా చేయాలని షబాన్‌ను బంగ్లా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే రంజన్‌ను విధుల నుంచి తొలగించింది. ఇటీవల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర హింసాత్మకంగా మారి వందల మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణల నేపథ్యంలో షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి దేశాన్ని వీడాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆమె భారత్‌లోనే ఉన్నారు. హసీనా ప్రభుత్వం రద్దవడంతో అక్కడ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కా



లిక ప్రభుత్వం ఏర్పాటయింది. తమ ప్రభుత్వం అన్ని దేశాలతో స్నేహసంబంధాలు కొనసాగిస్తుందని యూనస్ తెలిపారు. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్‌లో అడపాదడపా అల్లర్ల ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఢాకాలో విద్యార్థులకు పారామిలిటరీ దళమైన అన్సార్ సభ్యులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో కనీసం 50 మంది వరకు గాయపడ్డారు. విలేజ్ డిఫెన్స్ ఫోర్స్‌గా పిలిచే అన్సార్ సభ్యులు తమ ఉద్యోగాలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ఆందోళన చేపట్టారు. దీనిపై తాత్కాలిక ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వారు ఆందోళన విరమించారు. ఇది తెలుసుకున్న విద్యార్థి సంఘాలు నిరసన చేపట్టాయి. ఢాకా యూనివర్సిటీ నుంచి సెక్రటేరియట్ వరకు మార్చ్ చేపట్టాయి. దీన్ని అన్సార్ సభ్యులు అడ్డుకున్నారు. తాత్కాలిక ప్రభుత్వంలో అడ్వైజర్‌గా ఉన్న విద్యార్థి నాయకుడు నహీద్ ఇస్లామ్ సహా పలువురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే విద్యార్థులు మళ్లీ ఆందోళన చేపట్టారు. ఇది కాస్త హింసాత్మకంగా మారి ఘర్షణకు దారితీసింది.

# లడఖ్‌లో 5 కొత్త జిల్లాలు..

## అమిత్ షా కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి కేంద్రం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ కొత్తగా అయిదు జిల్లాలను ఏర్పాటుచేసుకుంది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించారు. అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన లద్దాఖ్‌ను నిర్మించాలనే ప్రధాని మోడీ సంకల్పంలో భాగంగా ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో అయిదు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. కొత్తగా ఏర్పాటు చేయబోయే జన్స్కర్, ద్రాస్, షామ్, నుబ్రా, చాంగ్‌థాంగ్ జిల్లాలతో ప్రభుత్వ పాలన మరింత పటిష్టమవుతుంది. ప్రతిఇంటికి ప్రభుత్వ ఫలాలు అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు అవకాశాలను సమృద్ధిగా అందించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అమిత్‌షా అన్నారు. తాజా నిర్ణయంపై ప్రధాని మోడీ స్పందించారు. లద్దాఖ్ ప్రజల శ్రేయస్సు, మెరుగైన పాలనకు ఇదో ముందడుగు. కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు అవకాశాలు, సేవలు మరింత చేరువవుతాయి అని మోడీ హర్షం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలకు అభినందనలు తెలియజేశారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన సంగతి తెలిసిందే. శాసనసభ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా లద్దాఖ్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పాలనా నియంత్రణలో ఉంటుంది. ప్రస్తుతం అక్కడ లేహ్, కార్గిల్ రెండు జిల్లాలు ఉన్నాయి. తాజా నిర్ణయంతో ఈ జిల్లాల సంఖ్య ఏడుకు పెరగనుంది. లడక్‌లో కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రధానినరేంద్రమోడీ ఆజిల్లాలప్రజలకు అభినం దనలు తెలిపారు. కొత్తజిల్లాలతో ప్రజలు మరింత మేలయిన సేవలు అందుతాయని ఆయన ఆకాంక్షించారు.

# అభిషేక్ బెనర్జీ కుమార్తెకు అత్యాచార బెదిరింపులు..

## బాలల హక్కుల కమిషన్ సీరియస్

**కోల్‌కతా, ఆగస్టు 26:** కోల్‌కతా వైద్య విద్యార్థిని ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ఓ వ్యక్తి తృణమూల్ కాంగ్రెస్ ఎంపి కుమార్తెను అత్యాచారం చేస్తామని, అలా చేసిన వారికి భారీ రివార్డు అందచేస్తానని బెదిరించడం కలకలం రేపింది. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని తీవ్రంగా పరిగణించిన ఆ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించింది. నిరసనల్లో పాల్గొన్న ఓ వ్యక్తి అభిషేక్ బెనర్జీ మైనర్ కుమార్తెపై అత్యాచారం చేస్తామని బెదిరించినట్లు వినిపించింది. అంతేకాకుండా అలా చేసిన వ్యక్తికి



భారీ నగదు అందచేస్తానని బహిరంగంగా ప్రకటించాడు. ఈ అసభ్యకరమైన వ్యాఖ్యలు, అతడి నీచమైన ఉద్దేశాన్ని తెలియచేస్తున్నాయి. అవి సదరు మైనర్ బాలిక గౌరవానికి భంగం కలిగించడంతో పాటు చిన్నారి భద్రతకు ముప్పు కలిగించేవే అని పశ్చిమ బెంగాల్ బాలల పరిరక్షణ కమిషన్ పేర్కొంది. ఈ ఘటనపై పోక్సో చట్టం కింద చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పోలీసులకు విజ్ఞప్తి చేసింది.



# సూడాన్‌లో కూలిపోయిన డ్యామ్..

## పదుల సంఖ్యలో స్థానికుల గల్లంతు

**కైరో, ఆగస్టు 26:** భారీ వర్షాల కారణంగా సూడాన్‌లో ఓ డ్యామ్ కుప్పకూలింది. దీంతో సమీప గ్రామాల్లోకి భారీగా వరద చేరింది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఆచూకీ లభించని వారితోపాటు ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య భారీగానే ఉన్నట్లు అంచనా వేసింది. సూడాన్‌లోని రెడ్ సీ స్టేట్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు అక్కడి అర్బాత్ డ్యామ్ కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. సుమారు 60 మంది వరకు మరణించి ఉండవచ్చని, అనేకమంది గల్లంతైనట్లు సూడాన్ వార్తా ఛానెల్ పేర్కొంది. మరో వార్తా సంస్థ మాత్రం 100 మంది ఆచూకీ లభించలేదని వెల్లడించింది. మొత్తంగా ఈ ఘటనలో నష్టం తీవ్రస్థాయిలో ఉందని రెడ్ సీ స్టేట్ నీటిపారుదల శాఖ అధికారి పేర్కొన్నారు. మొబైల్ నెట్‌వర్క్ పనిచేయకపోవడంతో సమాచార సేకరణ ఇబ్బందిగా మారినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# 44 మందితో తొలిజాబితాను రద్దు చేసిన బిజెపి

## మళ్లీ 12 మందితో జాబితా విడుదల

## కొత్తనేతలకు సీట్లిచ్చారన్న నిరసనలే కారణం

## జమ్ముకాశ్మీర్‌లో బిజెపికి అంతర్గత అసమ్మతిపోరు



**శ్రీనగర్, ఆగస్టు 26:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ మూడు దశల్లో జరిగే ఎన్నికలకోసం 44 మంది అభ్యర్థు లజాబితాను సిద్ధంచేసిన బిజెపి తర్వాత మళ్లీ వెంటనే తొలగించింది. ఆ తర్వాత కొన్ని గంటలకు మరోజాబితాను విడుదలచేసింది. మొదటిదశ ఎన్నికలకుగాను కేవలం 15మందితోకూడిన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. మొదటిదశ ఎన్నికల్లో అభ్యర్థుల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఆతర్వాత కొన్ని గంటలకు కేవలం ఒకే ఒక్కపేరుతో మరో జాబితానుకూడా విడుదలచేసారు. తొలగించిన జాబితాలో మూడు కీలకపేర్లు గల్లంతయ్యాయి. జమ్ముకాశ్మీర్ బిజెపి అధ్యక్షుడు రవీందర్‌రైనా, మాజీ డిప్యూటి ముఖ్యమంత్రులు నిర్మల్‌సింగ్, కవీందర్‌గుప్తాలపేర్లు కూడా కనిపించడంలేదు. కేంద్రమంత్రి జితేందర్‌సింగ్ సోదరుడు దేవేంద్ర రాణా పేరు కనిపించింది. ఇటీవలే నేషనల్ కాన్ఫరెన్స్‌నుంచి బిజెపిలోచేరిన ఆతనికి సీటు ఇచ్చారు. ఇద్దరు కాశ్మీరీ పండిట్లు, 14 మంది ముస్లిం అభ్యర్థులతో మొదటి జాబితాను సిద్ధంచేసింది. కాంగ్రెస్‌పార్టీ, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి, పాంథర్స్ పార్టీలకు చెందిన అనేకమంది నేతలు బిజెపిలో చేరారు. వీరిపేర్లు కూడా తొలుత ప్రకటించి తర్వాత నిలిపివేసిన జాబితాలో ఉన్నాయి. కొన్ని కీలకమైన తొలగింపులకు కారణాలు కేవలం నాయకులనుంచి వచ్చిన వ్యతిరేకతలేనని తేలింది. మూడుదశలకు ఒకేసారి జాబితాలను ఇవ్వకుండా నిలిపివేసి దశలవారీగానే జాబితాలు ఇవ్వాలని నిర్ణయించింది. అందువల్లనే మళ్లీ మొదటి విడత ఎన్నికల జాబితాను విగులచేసింది. జమ్ముకాశ్మీర్ మూడుదశల్లో ఎన్నికలకు వస్తున్న సంగతి తెలిసిందే. అక్టోబరు నాలుగో తేదీ ఓట్లలెక్కింపునకు వస్తుంది. బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ ఖరారుచేసినతర్వాత మొదటి జాబితా విడుదలయింది. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి చీఫ్ జెపినడ్డాలు ముందురోజు కీలక సమావేశం జరిపి అభ్యర్థుల జాబితాను ఖరారుచేసారు. 2014లో ఎన్నికలు జరిగిన జమ్ముకాశ్మీర్ తర్వాత 370వ అధికరణం రద్దు కావడం రాష్ట్రపతి పాలనకువెళ్లడం వంటివి తెలిసిందే. ఆనాటి ఎన్నికల్లో బిజెపి జమ్ముప్రాంతంలో 25స్థానాలు గెలిచింది. పిడిపి 28 స్థానాలతో గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చింది. నేషనల్ కాన్ఫరెన్స్ 15 స్థానాలు, కాంగ్రెస్ 12 స్థానాలు గెలిచాయి. ఆ తర్వాత పిడిపి, బిజెపి కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసినాకొన్నాళ్లకే పరిమితం కాగా ప్రభుత్వానికి బిజెపి మద్దతు ఉపసంహరించి రాష్ట్రపతిపాలన విధించారు. ఇపుడు నేటి ఎన్నికల్లో జమ్ముకాశ్మీర్‌లో త్రిముఖ పోటీ నడుస్తోంది. బిజెపి పిడిపి నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్‌ల కూటమి మధ్య పోటీ జరుగుతోంది. దీనితో బిజెపి గట్టిపోటీ ఎదుర్కొంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అంతకుముందు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, ఇడియా కూటమి లోక్‌సభ నేత రాహుల్‌గాంధీ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు ఫరూక్ అబ్దుల్లా, ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లాలనుకలిసి సంప్ర దింపులు జరిపి తమ పొత్తులనుప్రకటించారు. జమ్ముకాశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్సీ కూటమి పేకమేడలా కూలిపోతుందని బిజెపి రాష్ట్ర ఇన్‌ఛార్జి తరుణ్ ఛుగ్ ఎద్దేవా చేసారు.

# ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ చేతికి 'సూసైడ్ డ్రోన్'

## ప్రయోగాన్ని స్వయంగా పర్యవేక్షించిన నియంత!




**సియోల్, ఆగస్టు 26:** నిత్యం క్షిపణులు, శక్తిమంతమైన బాంబుల పరీక్షలతో వార్తల్లో నిలిచే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ చేతికి మరో కొత్త ఆయుధం చిక్కింది. అదే సూసైడ్ డ్రోన్. వీటి పనితీరును కిమ్ శనివారం స్వయంగా పర్యవేక్షించారు వీటికి సంబంధించిన చిత్రాలను ఆ దేశ అధికారిక మీడియా సోమవారం విడుదల చేసింది. తమ యుద్ధ సన్నద్ధతను మరింత మెరుగుపర్చుకోవడానికి సూసైడ్ డ్రోన్ల తయారీని వేగవంతం చేస్తామని కిమ్ వెల్లడించారు ఎక్స్ ఆకారపు రెక్కలు ఉన్న ఓ తెల్లటి డ్రోన్.. దక్షిణ కొరియాకు చెందిన కె-2 యుద్ధ ట్యాంకును పోలి ఉన్న లక్ష్యాన్ని ధ్వంసం చేసినట్లు ఫొటోల్లో కనిపిస్తోంది. సాధారణ డ్రోన్లు లక్ష్యానికి కొంత దూరంలో ఉండి క్షిపణుల ద్వారా దాడి చేస్తాయి. తాజాగా ఉత్తర కొరియా ప్రయోగించినవి మాత్రం అవే నేరుగా లక్ష్యంలోకి దూసుకెళ్లి విధ్వంసం సృష్టిస్తాయి.

ఉత్తర కొరియా నుంచి దక్షిణ కొరియా, అమెరికాకు తరచూ అణ్వస్త్ర ప్రయోగ బెదరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఇరు దేశాలు కలిసి సంయుక్త సైనిక విన్యాసాలు నిర్వహిస్తున్నాయి. తద్వారా తమ ఆత్మరక్షణ సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటున్నాయి. యుద్ధ సన్నద్ధతను పరీక్షించుకుంటున్నాయి. ఈ తరుణంలో కిమ్ సూసైడ్ డ్రోన్ల ప్రయోగాలు తెరపైకి రావడం గమనార్హం. వివిధ దూరాలను ప్రయాణించగలిగే సామర్థ్యం ఉన్న పలు రకాల డ్రోన్లను శనివారం పరీక్షించినట్లు కెసిఎన్ఎ వెల్లడించింది. భూమితోపాటు సముద్రంలోని లక్ష్యాలను సైతం ఈ డ్రోన్లు ఛేదిస్తాయని పేర్కొంది. లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో దాడి చేయడానికి ముందు ఈ డ్రోన్లు వివిధ మార్గాల్లో ప్రయాణించాయని తెలిపింది. అంతర్జాతీయ సైనిక సామర్థ్యాలు, ఆత్మరక్షణ వ్యవస్థలను పరిశీలిస్తే డ్రోన్ల వంటి అత్యాధునిక సాంకేతికత ఎంత అవసరమో తెలుస్తోందని కిమ్ అన్నారు. ఈ నేపథ్యంలో వీటిని వీలైనంత త్వరంగా సైన్యంలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. యావత్ ప్రపంచం రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్‌లపై దృష్టి సారించిన తరుణంలో కిమ్ తమ అణ్వస్త్ర సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించారు తరచూ అమెరికా, దక్షిణ కొరియాకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అమెరికాలోని లక్ష్యాలను సైతం చేరుకునే దీర్ఘశ్రేణి క్షిపణులను రూపొందిస్తున్నారు. అదే సమయంలో పొరుగున ఉన్న దక్షిణ కొరియాను లక్ష్యంగా చేసుకునే స్వల్పశ్రేణి ఆయుధాలను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. అమెరికాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆ దేశంపై ఒత్తిడి పెంచాలనేనే కిమ్ లక్ష్యమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తద్వారా తమ దేశాన్ని అణ్వస్త్ర దేశంగా గుర్తించాలని కిమ్ ఆశిస్తున్నారని పేర్కొన్నారు. ఫలితంగా ఆర్థిక, సైనికపరమైన ఆంక్షలనుంచి ఉపశమనం పొందాలనేది ఆయన లక్ష్యమని వివరించారు.

# వరదనీటిలో కొట్టుకుపోయిన ట్రాక్టర్ ట్రాలీ


## 10మందిని రక్షించినా, ఏడుగురి ఆచూకీ గల్లంతు

**అహ్మదాబాద్, ఆగస్టు 26:** ట్రాక్టర్‌ట్రాలి ఒకటి వరదల్లో కొట్టుకునిపోవడంతో మొత్తం 17 మంది వరదల్లో చిక్కుకున్నారు. గుజరాత్‌లోని ధవానా గ్రామంలో భారీ వర్షాలకు వచ్చిన వరదలకుగాను ప్రయాణీకులతో వస్తున్న ట్రాక్టర్‌ట్రాలీ కొట్టుకునిపోయింది. ఈ సంఘటనలో పదిమందిని రక్షించిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది మరో ఏడుగురి



ఆచూకీకోసం గాలిస్తున్నారు. కేంద్రానికి సమాచారం అందడంతో హోంమంత్రి అమిత్‌షా వెంటనే ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్‌తో చర్చలు జరిపారు. రాష్ట్ర హోంమంత్రి హర్ష్‌సంఘావి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు భారీ వర్షాలు మరికొన్ని రోజులు ఉంటాయని వాతావరణ శాఖ నివేదికలను అందచేసారు. కాగా ట్రాక్టర్‌ట్రాలీ ఘటనకు సంబంధించి మోర్బి కలెక్టర్ ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక ఇచ్చారు. కాజ్‌వేను భారీ వరదనీరు ముంచెత్తడంతో ఈప్రమాదం జరి గిందని, ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బందికూడా ఇప్పటివరకూ పదిమందిని రక్షించారని, మిగిలిన వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈసంఘటనతో ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులతో విడియో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ 17,827 మందిని ఖాళీచేయించారు. 1653 మందిని వరదనీటిలో కొట్టుకునిపోకుండా కాపాడగలిగారు. ఎన్డీఆర్ఎఫ్ 13 దళాలుంటే ఎస్డీఆర్ఎఫ్ 22 టీమ్‌లు న్నాయి. మొత్తం 33 జిల్లా ల్లోని 244 తాలూకాల్లో ఈ తుపాను ప్రభావం ఉంది. ఇటీ వలికాలంలోనే 63.36 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. నవ్ సారి జిల్లాలోని ఖేర్‌గామ్‌లో అత్యధికంగా 356 మిల్లీమీటర్లు కురిసింది. మొత్తం 206 రిజర్వాయర్లలో 59 రిజర్వాయర్లు పూర్తిగా నిండిపోయాయి. ప్రస్తుతం 72 రిజర్వాయర్లు హై అలర్ట్‌లో ఉన్నాయి. 22 సాధారణ అలర్ట్‌లు జారీచేసారు. తొమ్మిది రిజర్వాయర్లకు వరదహెచ్చరికలు ఉన్నాయి. ఏడు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. సర్దార్ సరోవర్ డామ్ 88.75శాతం స్టోరేజి సామర్థ్యంతో ఉంది.

7009 గ్రామాలకు విద్యుత్‌సరఫరాల్లో తరచూ అంతరాయం ఏర్పడింది. ఇప్పటివరకూ 6977 గ్రామాల్లో పునరుద్ధరించారు. 6090 విద్యుత్ స్తంభాలు కూలిపోగా వాటిలో 5961 వరకూ పునరుద్ధరణ జరిగింది. 523రోడ్లు పూర్తిగా మూసి వేసారు. సూరత్, నవ్‌సారి, వల్సాద్, తాపి, డాంగ్; ఛోటౌదేపూర్ జిల్లాలు తీవ్రస్థాయి వాతావరణ పరిస్థితులకు గురయి అపార నష్టం జరిగింది.



# గర్ల్‌ఫ్రెండ్ కదలికలపై నిఘాతోనే టెలిగ్రామ్ సిఇఒ అరెస్టు

**పారిస్, ఆగస్టు 26:** టెలిగ్రామ్ సిఇఒ పావెల్ దురోవ్ అరెస్టుకు ఆతని స్నేహితురాలే కీలకంగా వ్యవహరించిందా, దురోవ్‌తో ఉన్న ఫోటోలను ఆమె ఎప్పటికప్పుడు తన ఇన్‌స్టాలో పోస్టు చేయడంతో దర్యాప్తు అధికారులకు దురోవ్ ఉన్న లొకేషన్లు క్లియర్‌గా తెలిసిందని, అందువల్లనే ఎయిర్‌పోర్టులోనే దురోవ్‌ను అరెస్టుచేయగలిగారని అనుమానాలువ్యక్తం అవుతున్నాయి. రష్యా మార్క్‌జుకర్ బెర్గ్‌గా పిలిచే దురోవ్ టెలిగ్రామ్‌కు 90 కోట్లమంది యూజర్లు ఉన్నారు. అయితే టెలిగ్రామ్‌లో నేరపూరిత సమాచారం వ్యాప్తిచేస్తున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఇపుడు తాజాగా దురోవ్ అరెస్టు సమయంలో ఆతను ఒక్కడే లేదని ఆతని వెంట ఒక మహిళ కూడా ఉందని తేలింది. దురోవ్ గర్ల్‌ఫ్రెండ్‌పైనే నిఘా సంస్థలు ఫోకస్ పెట్టాయని అందువల్లనే దురోవ్ కదలికలు సులువుగా తెలుసుకున్నాయని తెలుస్తోంది. 24 ఏళ్ల జులి వావిలోవా పేరు ఇపుడు ఇంటర్నెట్‌ను షేక్‌చేస్తోంది. క్రిప్టోకోచ్, స్ట్రీమర్ దబాయ్ కేంద్రంగా ఆమె పనిచేస్తోంది. ఆమెకు 20వేలమందికిపైగా ఫాలోవర్లు ఉన్నారు.

# ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు మంజూరుచేస్తే అవి ఇప్పటికీ పనిచేయలేదు

## బెంగాల్ సిఎం మమతా లేఖపై కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవి స్పందన

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాసిన లేఖపై కేంద్రం వెంటనే స్పందించింది. దేశంలో చోటుచేసుకుంటున్న అత్యాచార సంఘటనలు ప్రస్తావించిన మమతా దీదీకి కేంద్రం తక్షణ స్పందన ఇచ్చింది. బెంగాల్‌కు 123 ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు మంజూరు చేసామని, చిన్నారులపై లైంగిక వేధింపులు, అత్యాచారాల కేసులు సత్వర విచారణకు మంజూరుచేస్తే ఇప్పటికీ అనేక కోర్టులు వాటిలో పనిచేయడంలేదని కేంద్రం వివరించింది. కేంద్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణదేవి మమతా లేఖపై స్పందించారు. కొత్తగా వచ్చిన భారతీయ న్యాయసంహిత చట్టంలోనే నిందితులకు కఠిన శిక్షలువిధించేవిధంగా వచ్చాయన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులపరంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకం ఒకటి ప్రవేశపెట్టామని 2019 అక్టోబరులోనే ప్రారంభించామన్నారు. మొత్తం 409 పోక్సో ప్రత్యేక కోర్టులు 30 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో



పనిచేస్తున్నా యన్నారు. ఇప్పటివరకూ 2.53 లక్షలకేసులు పరిష్కారం అయ్యాయన్నారు. ఈ స్కీం కింద పశ్చిమబెంగాల్‌కు 123 కోర్టులు వచ్చాయని, వాటిలో 20 పోక్సో కేసుల విచారణ కోర్టులు న్నాయని, 103 ఎఫ్‌టిఎస్‌సి కోర్టులు కూడా ఉన్నాయన్నారు. అయితే ఈ కోర్టుల్లో ఏ ఒక్కటి కూడా ఇప్పటికీ పనిచేయ డంలేదని మంత్రి గుర్తు చేసారు. ఏడు ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు ప్రారంభిస్తామని బెంగాల్‌ప్రభుత్వం చెప్పిందని మొత్తం 17 ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు మళ్లీ సవరించి మంజూరయితే వీటిలో ఆరు పోక్సో కోర్టులున్నాయన్నారు. ఇప్పటికీ 48,600 అత్యాచారాలు, పోక్సో కేసులు న్నాయని, మిగిలిన 11 ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో పెండింగ్‌లోనే ఉన్నట్లు తెలిపారు. మిగిలిన 11 కోర్టులప్రారంభించేందుకు బెంగాల్‌ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అంతేకా కుండా తృణమూల్‌కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం ఏర్పాటుచేసిన హెల్ప్‌లైన్ నంబరును కూడా ప్రారంభించలేదని మహిళలు, చిన్నారులనుంచి నేరుగా ఫిర్యాదులకోసం ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ నంబరు బెంగాల్‌లో ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆమెప్రశ్నించారు. 181 మహిళా హెల్ప్‌లైన్, అత్యవసర స్పందన వ్యవస్థ 112, ఛైల్డ్‌హెల్ప్‌లైన్ 1098, సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ 1930వంటివి కేంద్రంఏర్పాటు చేసిందని, బెంగాల్‌లో వీటిని ఏర్పాటు చేసారా అని ప్రశ్నించారు. మహిళలు, చిన్నారులపైజరిగే అత్యాచారాలు, దాడులను, హింసను అరికట్టేందుకు కేంద్రప్రభుత్వం కృతనిశ్చయంతోఉందని, బెంగాల్ ప్రభుత్వం కలిసి రావాలని ఆమె కోరారు.

# పొత్తుల్లో తకరారు..కాశ్మీర్‌కు కాంగ్రెస్ ట్రబుల్ షూటర్లు..

**శ్రీనగర్, ఆగస్టు 26:** అసెంబ్లీ ఎన్నికలకు కేంద్రపాలితప్రాంతం జమ్ముకాశ్మీర్ సిద్ధం అవుతోంది. ఈక్రమంలో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌లమధ్య పొత్తులు కుదిరాయి. అయితే సీట్ల పంపకాలపై ఇరుపార్టీల్లో చర్చలవేళ విభేదాలు వచ్చాయి. అభ్యర్థులను ప్రకటించే సమయం సమీపిస్తున్న తరుణంలో ఈసమస్య పరిష్కరించేందుకు కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈక్రమంలోనే పార్టీలోని ఇద్దరు సీనియర్ నాయకులను ట్రబుల్ షూటర్లుగా శ్రీనగర్‌కు పంపించింది. ఎన్సీ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా కాంగ్రెస్‌తో పొత్తుకు అంగీకరించిన సంగతి తెలిసిందే. తొలి విడత ఎన్నికల నామినేషన్ల దాఖలుప్రక్రియకు రేపే తుదిగడువు. దీనితో విభేదాలు తొలగించేందుకు హస్తం పార్టీ సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, సల్మాన్ ఖుర్షీద్‌లను శ్రీనగర్‌కు పంపించింది. ఫరూక్ అబ్దుల్లాతోపాటు ఆయన కుమారుడు ఒమర్ అబ్దుల్లాతో భేటీ కానున్నట్లు సమాచారం. ఇటీవల రెండు పార్టీల సమావేశంలో కశ్మీర్‌లోయలో కాంగ్రెస్‌కు ఐదు స్థానాలు జమ్ముకామ్మీర్‌లో 28 నుంచి 30 సీట్లలో పోటీచేయాలనిఎన్సీ



ప్రతిపాదించింది. అయితే దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిన కాంగ్రెస్ మరికొన్ని స్థానాలు కావాలని డిమాండ్ చేసింది. దీనితో ఈ అంశం ఇరుపార్టీలమధ్య విభేదాలకు కారణం అయింది.

27-8Pg6exHMNWJQE.qxd:27-8Pg6exHMNWJQE.qxd 01/01/01 9:30 AM Page 1



# ఘనంగా డాక్టర్ పివిజి శత జయంతి ఉత్సవాలు



**విజయనగరం, ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి** :మాన్సాస్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ పీవీజీ రాజు శత జయంతి ఉత్సవాలు సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి,ఎంపీలు కలిశెట్టి అప్పల నాయుడు, సీఎం రమేష్, శ్రీభరత్ ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. డాక్టర్ పీవీజీ రాజు జీవిత చరిత్రపై రూపొందించిన పుస్తకాన్ని ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. పీవీజీ మనుమరాలు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజుతో పాటు ఉత్తరాంధ్రాకు చెందిన పలువురు శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందల్, మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శ్రీనివాసరావు, జనసేన, బీజేపీకి చెందిన పలువురు నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాలయ్య 50 యేళ్ల సినీ ప్రస్థానం

## చంద్రబాబుకు ఆహ్వానం



చంద్రబాబును బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం కార్యక్రమానికి ఆహ్వానిస్తున్న చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రతినిధులు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత చలనచిత్రనటుడు,హిందుపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ చలనచిత్ర రంగంలో ప్రవేశించి 50ఏళ్ళు అవుతుంది.ఈ సందర్భంగా సెప్టెంబర ఒకటో తేదీన గ్రాండ్‌గా వేడుకను నిర్వహిస్తోంది.ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రాన్ని చలనచిత్ర మండలి తరపున సీఎం చంద్రబాబుకు అందించి,తప్పనిసరంగా కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు.ఇందుకు సానుకూలరీతిలో చంద్ర బాబు స్పం దించారు. నటసింహ నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తి చేసు కుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరా బాద్ హైటెక్స్ నోవోటెల్ హోటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్ గా సెలబ్రేషన్స్ ని ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని సినీ ఇండస్ట్రీ తరపున ఆహ్వానించారు. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ హానరబుల్ సెక్రటరీ టి.ప్రసన్నకుమార్ తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ హానరబుల్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, నిర్మాత కె.ఎల్.నారాయణ , నిర్మాత జెమినీ కిరణ్, నిర్మాత డిస్ట్రిబ్యూటర్ కొమ్మినేని వెంకటేశ్వరరరావు తదితరులు హైదరాబాద్ లో ఉన్న చంద్రబాబుని నేడు కలిశారు.
ఈ వేడుకకు రావాల్సిందిగా సీఎం కు ఆహ్వానపత్రం అందజేశారు. దీనికి చంద్రబాబుకి సానుకూలంగా స్పందించారు. అలాగే ఇండస్ట్రీ సమస్యలను విశేషాలను వారినుంచి అడిగి తెలుసుకున్నారు.



# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ప్రారంభం

**విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త** సోమవారం తెల్లవారు జామున ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ స్థానిక ఆర్ కె బీచ్ వద్ద ప్రారంభమయ్యింది. ర్యాలీ నిర్వహణకు పోర్టు స్టేడియంలో అన్ని ఏర్పాట్లు చేసినప్పటికి రాత్రి వర్షం కారణంగా ట్రాక్ అంతా తడిసిపోయింది. బురదగా ఉండి జారుతుందనే కారణంతో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ సూచనతో అధికారులు ర్యాలీని బీచ్ రోడ్లో నిర్వహించారు. వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా అభ్యర్థులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారులు దానికి తగిన ఏర్పాట్లు చేశారు.

# యాంటీ నార్కోటెక్ పంజా, భారీగా గంజాయి, సొత్తు స్వాధీనం



అక్రమ గంజాయి రవాణాదారులను విలేకరులకు ప్రదర్శిస్తున్న ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమీషనర్

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో పటిష్టమైన కార్యాచరణతో వంద రోజుల యాక్షన్ ప్లాన్ ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమీషనరేట్ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అను మానమున్న ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేసి నిందితులను అదుపు లోకి తీసు కుంటుంది. ఈ క్రమంలో తాజాగా విజయవాడ పోలీస్ కమి షనరేట్ పరిధిలో గంజాయి క్రయ విక్రయాలు జరుపుతున్న 11 మంది నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్దనుంచి సుమారు 24 కేజీల గంజాయిని దొంగిలించబడిన రూ.3లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు.నిందితులను పోలీసులు మీడియా ఎదుట ప్రదర్శించారు.ఈ నిందితులను జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు పర్యవేక్షణలోని యాంటీ నార్కోటెక్ సెల్ కమిషనరేట్ పరిధిలో ఉన్న సిటీ టాస్క్ ఫోర్స్ లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా గంజాయి రవాణా విక్రయం కొనుగోలు సరఫరా వంటి అంశాల్లో కీలకంగా ఉన్న నిందితులను అరెస్ట్ చేస్తున్నారు. ప్రత్యేక బృందాలుగా విడిపోతున్న యాంటీనార్కోటిక్ సెల్ గంజాయి నిందితులపై ఉక్కుపాదం మోపుతోందని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు

## - నమోకృష్ణ, నమోకృష్ణ అంటూ పులకించిన భక్తజనం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 26, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జగదాచార్యుడు శ్రీకృష్ణ భగవానునికి కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఇఓ కెఎస్ రామారావు, ఆలయాధికారులు, సిబ్బంది ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా భక్తజనులకు గీతను అందించిన శ్రీకృష్ణునికి ముగ్ధమనోహరంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గోవింద నామస్మరణతో మార్మోగిన వేళ గోవింద పట్టాభిషేకంతో పులకాంకితుడైన శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతిపాత్రమైన గోమాతకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి గ్రాసం అందించారు. దివ్యమంగళహారతులు పట్టి భగవానుని అనుగ్రహం కోసం వేడుకున్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ రాజగోపురం వద్ద ఉదయం 8 గంటలకు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణునికి పూజాది కార్యక్రమాలు, అనంతరం గోపూజ, సాయంత్రం 5 గంటల కు దేవస్థాన పురాణ పండితులతో ఉపన్యాసం కార్యక్రమాలు జరిగాయి.

**- ఉట్టికొట్టిన వేళ వేడుకగా ఉల్లాసంగా పర్వదినం:** సాయం త్రం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన పెద్దఎత్తున పాల్గొన్న భక్తజనం నడుమ ఆలయ ఇఓ కెఎస్ రామారావు, వైదిక పండితుల సమక్షంలో ఉట్టికొట్టే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు, నగర పోలీస్ కమీషర్ ఎస్వి రాజశేఖర్‌బాబు లు భక్తజనుల కేరింతల నడుమ ఉట్టికొట్టారు. కార్యక్రమంలో ఆలయాధికారులు, పోలీస్ అదికారులు, సిబ్బంది, భక్తజనం పాల్గొన్నారు.

**- భక్తుల భద్రతా ప్రమాణాలకు పెద్దపీట:** దుర్గమ్మను దర్శించుకునే భక్తుల భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖర్‌బాబు అన్నారు. సోమవారం ఆయన దుర్గమ్మ ఆలయంలోని క్యూలైన్లు, ఎంట్రీ, ఎగ్జిట్‌పాయింట్లు, పూజలు నిర్వహించే ప్రదేశం, శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం, అన్నదానం, ప్రసాదకౌంటర్లు, ఘాట్‌రోడ్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ చేసిన ఏర్పాట్లపై ఇఓ కెఎస్ రామారావును అడిగి తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నగర పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆలయాధికారులు పాల్గొన్నారు.

**- అలరించిన బాల శ్రీకృష్ణులు:** దుర్గమ్మ ఆలయంలో జరిగిన శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పలువురు తమ పిల్లలను అపర బాల శ్రీకృష్ణులుగా ముచ్చటగా అలంకరించి వేడుకల్లో ప్రదర్శనలిప్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది పిల్లలు శ్రీకృష్ణ వేషధారణలో మురిపించారు.

**- హరికథాగానంతో మైమరిచిన భక్తజనం:** దుర్గమ్మ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ధూళిపాళ శివరామకృష్ణ శర్మ గానం చేసిన హరికథ తో భక్తులు మైమరచిపోయారు. గజేంద్ర మోక్షం ను హరికథగా గానం చేస్తూ, పోతనామాత్యులవారు రచించిన పలు తెలుగు పద్యాలను అలవోకగా ఆలపిస్తూ శ్రీహరి గజేంద్రుని మకరం నుండి రక్షించి మోక్షప్రాప్తం కలిగించిన వైనంతో గానం చేసారు.



జన్మాష్టమి పూజాదికాలు నిర్వహిస్తున్న పండితులు




ఉట్టికొట్టే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖర్‌బాబు



జన్మాష్టమి ఉత్సవాల్లో బాల శ్రీకృష్ణునిగా వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

# అన్నా క్యాంటీన్ నిర్వహణకు సెల్‌కాన్ సిఎండి వై.గురుస్వామినాయుడు భూరి విరాళం

## సిఎం చంద్రబాబుకు రూ.26.35లక్షల చెక్కు అందచేత



**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నా క్యాంటీన్ నిర్వహణకు సెల్‌కాన్ సీఎండీ వై.గురుస్వామినాయుడు భూరి విరాళం ఇచ్చారు.ఈ నెల 31 తన జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో ఇప్పుడు నడుస్తున్న 100 క్యాంటీన్లలో ఒక్క రోజు భోజన ఖర్చు కింద రూ.26.25లక్షల చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేసారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లుకు విరాళం ఇచ్చినందుకు చంద్రబాబు ఆయన్ని అభినందించారు.అన్న క్యాంటీన్ నిర్వాహణతో అమరావతి నిర్మాణానికి ప్రజలు విరివిగా సహకారం అందించాలని కోరారు.అన్నా క్యాంటీన్లుకు ఎవ్వరికి వారు తమ స్థాయికి తగినట్లుగా విరాళాలను అందించవచ్చునని సీఎం చంద్రబాబు తెలిపారు.కేవలం రూ.అయిదులతో అన్న క్యాంటీన్లులో నాణ్యమైన ఆహారం అందించబడుతుందన్నారు. పేదలుకు కడపు నింపే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.జన్మదిన కార్యక్రమాలకు,ఇతర సందర్భాల్లో అన్న క్యాంటీన్ల నిర్వహణకు విరివిగా విరాళాలు ఇవ్వాలన్నారు.ఇందుకు ప్రభుత్వం తిరుపతి నిత్యాన్నదాన ట్రస్టు ద్వారా ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తుందన్నారు.హరే కృష్ణ సంస్థ ద్వారా ఇక్కడ భోజనం అందిస్తోందన్నారు.నిజానికి భోజనం తయారీ ఖర్చు ఎక్కువైనా ప్రభుత్వ భరిస్తుందన్నారు.పేదవాడికి పట్టెడన్న పెట్టడం ఈ పథకం ఉద్దేశమన్నారు.

# వాడ వాడల గోకులాష్టమి వేడుకలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వాడ వాడల్లో సోమవారం గోకులాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు, సంబరాలు నిర్వహించారు. పలు సంస్థలు, యాదవ్ సంఘాలు, పాఠశాలల్లో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం గోకులాష్టమి సందర్భంగా 'సప్త గోకులంలో' భక్తి శ్రద్దలతో గోకులాష్టమి పూజలు నిర్వహించారు. పండగలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సప్త గోకులంలో వెలసిన శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పూజలు నిర్వహించగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వియస్ఎన్ మూర్తి, డెప్యూటీ ఇవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎసి మల్లికార్జున్ ప్రసాద్‌లు హాజరయ్యారు. సోమవారం కావటంతో ఆలయానికి వచ్చిన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.కాగా శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా భరద్వాజతీర్థంలో ఉన్న గోశాలలో వెలసిన శ్రీకృష్ణుని విగ్రహానికి పూజలు నిర్వహించారు.

# సింధుదుర్గ్ జిల్లాలో కుప్పకూలిన ఛత్రపతి భారీ విగ్రహం



**ముంబయి, ఆగస్టు 26:** ప్రధాని నరేంద్రమోడీ గత ఏడాదిఅట్టహాసంగా ప్రారంభించిన ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం కుప్పకూలింది. సోమవారం హటాత్తుగా ఈ 35 అడుగులవిగ్రహం కూలి పోవడంపై విపక్షాల విమర్శలకు కేంద్రంగా మారింది. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లా రాజ్‌కోట్ పోర్ట్‌లో ఈ విగ్రహం మధానయహ్నాం ఒంటిగంట ప్రాంతంలో కూలిపోయినట్లు అదికారులు తెలిపారు.
విగ్రహం కూలిపోవడానికి ఇదమిద్ధమైన కారణం తెలియరాలేదు. అయితే గడచిన రెండుమూడు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు ఈదురుగాలులు అందుకు కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. సీనియర్ అధికా రులు జిల్లా యంత్రాంగం హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకోగా విగ్రహం కూలిపోవడానికి కారణాలు ఏమేరకు నష్టం జరిగిందనే దానిపై నిపుణులు అంచనావేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గత ఏడాది డిసెంబరు నాలుగున నేవిడే సందర్భంగా ఈ విగ్రహం ఆవిష్కరించారు.
రాజ్‌కోట్ పోర్టులో జరిగిన వేడుకల్లో కూడా ఆనాడు పాల్గొన్నారు. విగ్రహం కూలిపోవడానికి ప్రభుత్వానిదే బాధ్యత అని ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ మంత్రి జయంత్‌పటేల్ ఆరోపించారు. ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వం పెద్దగా పట్టించు కోలేదని కేవలం ప్రధానితో విగ్రహావిష్కరణ చేయిం చడంపైనే దృష్టిపెట్టిందని విమర్శించారు. కొత్త టెండర్లు పిలవడం, కమిషన్లు తీసుకుని కాంట్రాక్టులు ఇవ్వడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ఎద్దేవాచేసారు.
కాగా విగ్రహ నిర్మాణంలో నాసిరకం ప్రమాణాలు పాటించారని శివసేన థాకరే ఎమ్మెల్యే వైభవ్ నాయక్ ఆరోపించారు. బాధ్యతనుంచి తప్పించుకునేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, విగ్రహ నిర్మాణం, ఏర్పాటు చేసిన వ్యక్తులపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్‌చేసారు. భారీ విగ్రహం కుప్పకూలిన ఘటనపై సమగ్ర సమాచారం తనకు రాలేదని మహారాష్ట్ర మంత్రి దీపక్ కేసర్కర్ తెలిపారు.
అయితే ఘటనపై సమగ్ర విచారణజరుపుతామని సింధుదుర్గ్ గార్డియన్ మంత్రి అయిన ప్రజాపనులశాఖ మంత్రి రవీంద్రచవాన్ చెప్పినట్లు వివరించారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి



**సభ్యత్వ నమోదులో గుజరాత్‌తో పోటీపడాలి**

**రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ ఎంపి రఘునందనరావు పిలుపు**

**జాతీయవాదం ఉన్న ఏకైకపార్టీ బిజెపి: చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**మొయినాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** బిజెపి పుట్టినప్పుడు దేశంలో రెండు ఎంపీ సీట్లు గెలి చింది, అది ఒక్కటి గుజరాత్, తెలంగాణలో మాత్రమే గెలిచిందని, గుజరాత్‌లో బిజెపి 7 సార్లు అధికారంలోకి వచ్చింది, తెలంగాణలో ఏమైందని తెలంగాణలో అధికారంలోకి రావడం ఇంకా ఎంతో దూరంలో లేమని, గట్టిగా పనిచేసి సభ్యత్వ నమోదును సక్రమంగా చేయగలిగితే వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, స్థానిక ఎన్నికల్లో సత్తా చాటితే వచ్చే ఎన్నికల్లో అధికారం మనదేనని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. సోమవారం మొయినాబాద్ మండ లంలోని అజీజ్‌నగర్ చౌరస్తాలో ఉన్న చాందిని గార్డెన్‌లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్, చేవెళ్ల ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి హజరయ్యారు, ఈ సందర్భంగా రఘునందర్‌రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ కార్యాకర్తల పునాదుల నుండి ఎదిగిన పార్టీ అని, పార్టీ ఎదుగాలంటే పార్టీ బలం సభ్య త్వ నమోదు ప్రధానమైనదన్నారు. అధికారానికి బిజెపి దగ్గరలో ఉందని, 16 ఎంపీల్లో 8 గెలి చామన్నారు, రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలంటే సభ్యత్వనమోదు అతికీలకమన్నారు. సభ్యత్వ నమోదులో గుజరాత్‌తో తెలంగాణ పోటీ పడాలన్నారు, తెలంగాణలో రంగారెడ్డి జిల్లా ముందుండాలన్నారు, నాకు పార్టీ పెద్దలు రంగారెడ్డి జిల్లా కు సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్‌గా ఏ నమక్కంతో పంపించారో, రంగారెడ్డి జిల్లా పార్టీ నాయకులు, కార్యాకర్తలు ఆ నమ్మకం నిల బెట్టాలన్నారు, సెప్టెంబర్ 1న దేశప్రధాని నరేంద్ర మోడీ, నడ్డా సమక్షంలో మొదటి సభ్యత్వ నమోదు తీసుకోని ఈ కార్యాక్రమానికి ప్రారం భిస్తారని తెలంగాణలో సెప్టెంబర్ 3న మొదలవు తుందన్నారు. చేవెళ్ల ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు 18కోట్ల పైన బిజెపి పార్టీ కి మాత్రమే ఉందన్నారు, దేశంలో జాతీయవాదం ఉన్న ఏకైక పార్టీ బిజెపి పార్టీనే అన్నారు, కాంగ్రెస్ పార్టీకి ఏ వాదం ఉందో వారికి తెలియని స్థితిలో ఉన్నారని, రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని, రంగారెడ్డి జిల్లాకు రఘునందన్ లాంటి మంచి మేదస్సు కలిగాన వ్యక్తిని ఇన్‌చార్జ్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## సెప్టెంబర్ 1 నుంచి ధరల పెరుగుదలపై

# దేశవ్యాప్త నిరసనలు

## హైడ్రా కొనసాగిస్తేనే సిఎం రేవంత్‌కు ప్రజల మద్దతు: సిపిఐ నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్టు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 1 నుంచి 7వ వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో అక్రమ కూల్చివేతలు పులి మీద స్వారీ లాంటిదని.. దానికి భయపడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పులి మీదనుంచి దిగితే పులి ఆయననే తినేస్తుందని.. అలా కాకుండా కూల్చి వేతలతో ముందుకెళితే ప్రజల మద్దతు లభిస్తుందని నారాయణ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో పార్టీ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాలమల్లేష్‌తో కలిసి నారాయణ మీడియాతో మాట్లాడారు. గవర్నర్ చేత కర్ణాటక ప్రభుత్వాన్ని దెబ్బకొట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని.. ఇది ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీస్తుందని.. ఇటువంటి చర్యలు ప్రమాదకరమని, బీజేపీనే మోడీపై తిరుగు బాటు చేస్తుందని నారాయణ హెచ్చరించారు. బడాబాబుల కట్టడాలను కాపాడుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలను సాకుగా చూపే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హైడ్రా అంశంలో రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని అయితే.. పేదలు, మధ్యతరగతి వారి ఇళ్లస్థలాల జోలికి వెళ్లకూడదని సూచించిన నారాయణ.. వారి స్థలా లను క్రమబద్ధీకరించాలని లేదా వారికిప్రత్యామ్నాయం చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, హీరో నాగార్జున తాము చెరువుల్లో నిర్మించలేదని, టేపులతో కొల వాలని చెబుతున్నారని.. చెరువులు కబ్జాచేసిన తరువాత ఇంకా టేపు లతో కొలవడం ఏమిటని నారాయణ ప్రశ్నించారు.

# అసెంబ్లీ స్పీకర్ సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్

## ఎక్స్ వేదికగా వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సోషల్ మీడియా ఎక్స్ ఖాతాను కొందరు హకింగ్ చేశారు. హ్యాకింగ్ జరిగిన సమయంలో హ్యకర్ ముష్కరులు కొని వీడియోలను పోస్టు చేశారు. ఈ విషయాన్ని స్పీకర్ టెక్నికల్ టీమ్ వెంటనే అందుకు సంబంధించిన చర్యలు తీసుకొంది.ఈ విషయం స్వయంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎక్స్‌వేదికపై నుంచి ట్వీట్ చేశారు. ఎక్స్‌వేదికను హ్యకర్లు వారి అదుపు లోకి తీసుకొని ఖాతాల నుంచి అభ్యంతరకరమైన వీడియోలు పోస్ట్ చేశారని అన్నారు.

# త్వరలో రెగ్యులర్ డిహెచ్ నియామకం

## ప్రభుత్వానికి ఐదుగురి పేర్లతో జాబితా

## వారం రోజుల్లో ప్రధాన ఆస్పత్రులకు సూపరింటెండెంట్లు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజారోగ్య సంచాలకుడి (డైరెక్టర్ ఆఫ్ హెల్త్) పోస్టు రెగ్యులర్ హోదాలో త్వరలో భర్తీ కానుంది. ప్రస్తుతం ఇన్‌చార్జి డిహెచ్‌గా డా.రవీందర్ నాయక్ కొనసాగుతున్నారు. ఇటీవలే వైద్య, ఆరోగ్య శాఖలో బదిలీల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వం రెగ్యులర్ డిహెచ్ నియామకంపై దృష్టి సారించింది. ఈ పోస్టుకు అర్హత ఉన్న వారి జాబితాను పంపాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా ఇన్‌చార్జి డిహెచ్‌ను ఆదేశించారు. దీంతో ఇన్‌చార్జి డిహెచ్ సీనియార్టీ ప్రకారం ఐదుగురి పేర్లతో జాబితాను పంపారు. ఈ జాబితాలో ప్రస్తుతం ఇన్‌చార్జిగా కొనసాగు తున్న డా.రవీందర్‌నాయక్‌తో పాటు అమర్‌సింగ్ నాయక్, మోజీరాం రాథోడ్, డా.కె.పద్మజ, డా.పుష్ప ఉన్నారు. కాగా, సీనియార్టీ ప్రకారం ముందు వరుసలో ఉన్న వారికి డిహెచ్ బాధ్యతలు అప్పగించాలనే నిబంధనలు ఉన్నందున డా.రవీందర్ నాయక్‌కే ఆ పదవి దక్కే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొం టున్నాయి. ప్రభుత్వం కూడా సీనియార్టీనే ప్రాతి పదికగా తీసుకునే అవకాశం ఉందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని 18 బోధనాసుపత్రులకు ఈనెలాఖరు నాటికి సూపరిండెంట్ల నియామకం జరుగనుంది.

27-8P g7exHMNWJQE.qxd:27-8P g7exHMNWJQE.qxd 01/01/01 9:20 AM Page 1



# సిఎం రేవంత్‌రెడ్డిని ఇబ్బంది పెట్టాలని కుట్రలు



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** హైడ్రాతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెరువుల పరిరక్షణకు పూనుకొంటే ప్రతిపక్షాలు ఆయనను ఇబ్బంది పెట్టాలని కుట్రలు చేస్తున్నాయని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి విమర్శించారు. గాంధీ భవన్‌లో భవానిరెడ్డి, జ్ఞాన సుందర్, అల్లం భాస్కర్, పద్మలతో కలిసి కోదండరెడ్డి మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్, బిజెపి ఎంఐఎం పార్టీలు విచిత్రంగా మాట్లాడుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో తానే స్వయంగా చెరువుల కబ్జా ఫిర్యాదు వచ్చినా పట్టించుకోలేదని దుయ్యబట్టారు. తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ కబ్జాలు చేసే వారిని ప్రోత్సహించారని చెరువుల కబ్జాలను ఆపలేకపోయిందో చెప్పాలని కెటిఆర్‌ను ఆయన ప్రశ్నించారు. మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు వ్యవస్థలను నాశనం చేశారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాన్ని బలహీన పరిచేలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని ఆవేదన చెందారు. ప్రజలు హైడ్రాను స్వాగతిస్తున్నారని అన్నారు. రాబోయే 50 ఏళ్ళలో హైదరాబాద్‌లోపెరిగే జనాభాని దృష్టిలో పెట్టుకొని రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని కోదండరెడ్డి అన్నారు. 1982లో హైదరాబాద్‌లో మంచినీటి కొరత ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత తీసుకొన్న గొప్ప నిర్ణయం ఏదైనా ఉందంటే హైడ్రా ఏర్పాటు మాత్రమే అని కోదండరెడ్డి తెలిపారు. జివో99తో చెరువులను తాగునీటి వనరులను కాపాడటానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసింది. రాష్ట్ర సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసి చెరువులు కుంటలు నాలాలు రక్షిస్తుంది. దూరదృష్టితో హైడ్రాను ఏర్పాటు చేసింది రాజకీయాలకు అతీతంగా హైడ్రా పనిచేస్తుంది అని ఆయన అన్నారు. ప్రొటెక్షన్ ఆఫ్ లేక్స్ కమిటీ కూడా గతంలో వేసిందే అని ఆయన తెలిపారు. హుస్సేన్ సాగర్ కాపాడటానికి విజయభాస్కర్‌రెడ్డి కాలంలోనే బుద్ధపూర్ణిమా నక్లెస్ రోడ్ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. రానున్న 30 యేళ్లలో తాగునీటి ఎద్దడిలేకుండా మాస్టర్ ప్లాన్ వేశామని తెలిపారు.

# నేడు, రేపు లాసెట్ వెబ్‌ఆప్షన్లు

## 29న ఎడిట్ సౌకర్యం.. 31న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్, పీజీ లాసెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా నేడు(మంగళవారం), రేపు(బుధవారం) వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. లాసెట్ కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి ఈ నెల24 వరకు అవకాశం కల్పించారు. జూలై 24న కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. ఈ నెల 5 నుంచి 24 వరకు విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవ కాశం కల్పించారు. దరఖాస్తు సమయంలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను అధికారం ప్రకటించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారు నేడు, రేపు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. 29న ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపును ఈ నెల 31న చేపడతారు. సీటు పొందిన వారు ట్యూషన్ ఫీజు చెల్లించి సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాష్ట్రంలోని లా కాలేజీలకి అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. గత ఏడాది రాష్ట్రంలో 30 కాలేజీలకు అనుమతి ఉండగా.. వాటిలో 3 సంవత్సరాల లా కోర్సు కాలేజీలు 25 ఉంటే .. వాటిలో 4910 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 5 సంవత్సరాల లా కోర్సుకు సంబంధించి 22 కాలేజీలు ఉండగా.. వాటిలో 2280 సీట్లున్నాయి. పీజీ లా కోర్సుకు సంబంధించి 19 కాలేజీలుంటే.. వాటిలో 990 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# టిజిఎస్ఆర్టీసీలో యూనియన్లను అనుమతించాలి

## ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టియుసి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** టి ఆర్టీసీలో పెండింగ్ సమస్యలను ఒక్కొక్కటిగా దశల వారీగా పరిష్కారం చేయాలని ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టియుసి విజ్ఞప్తి చేసింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినందున వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ప్రచార కార్యదర్శి యాదయ్య సీఎం రేవంత్ రెడ్డి, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మదుయాష్కికి విజ్ఞప్తి చేశారు. 2013 వేతన సవరణ బాండ్ల డబ్బులను ఒక్క డ్రైవర్ క్యాటగిరీకి మాత్రమే ఈ ఏడాది ఏప్రిల్‌లో చెల్లించడం జరిగిందనీ, మిగతా కండక్టర్లకు మెకానిక్‌లకు, సెక్యూరిటీ, సూపర్‌వైజర్స్, ఆఫీస్ మెడికల్ తదితర సిబ్బందికి ఇప్పటికీ చెల్లించక పోవడం వల్ల కార్మికులు ఎప్పుడు ఇస్తారని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. గత కేసీఆర్ పాలనలో ఆర్టీసీలో యూనియన్లను అనుమతించకుండా వెల్ఫేర్ కమిటీలను ప్రోత్సహించారనీ, కాంగ్రెస్ పార్టీ యూనియన్లను అనుమతిస్తామని మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడచినందున వెంటనే యూనియన్లను అనుమతించాలని కోరారు. అలాగే, అసంపూర్తిగా ఉన్న ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తి చేయాలనీ, విలీన కమిటీలో యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించాలనీ, లేదంటే రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేసి పోరాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా యాదిరెడ్డి, యాదయ్య పేర్కొన్నారు.

# నగరంలో 8.5 కోట్ల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం

**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 26, ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో భారీగా మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీసు కమిసనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సోమవారం నగర పోలీసు కమిషనర్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా బిట్రగుంటకు చెందిన కుంచాల నాగరాజు అతని సహాయకులు వినోద్‌కుమార్‌గౌడ్, కుంతి శ్రీశైలం బొలేరో వాహనంలో మత్తు పదార్థాలు రవాణా చేస్తున్నారు. దీనిపై పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది.
నగర పోలీసు అధికారులు, హెచ్‌ఎన్‌యూ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి పోలీసుల సహకారంతో సుచిత్ర నుండి ప్యారడైజ్‌కు వెళ్లే క్రమంలో డైరీ ఫామ్‌కు వెళ్లే దారిలో అనుమానాస్పదంగా వెళుతున్న బొలేరా వాహనాన్ని వెంబడించి తనిఖీలు నిర్వహించగా భారీగా మాదకద్రవ్యాలు లభిం చాయని కమిషనర్ వెల్లడించారు. దాదాపు 8.50 కిలోలు ఉన్నాయని వీటివిలువ ఎనిమిది కోట్లకు పైగానే ఉంటుందని ఆయన వివరించారు. పోలీసులకు చిక్కిన నిందితులను విచారించగా తమకు సంగారెడ్డికి చెందిన అంజిరెడ్డి అనే వ్యక్తికి సంబంధించిన ఫ్యాక్టరీలో ఈ సరుకు తీసుకున్నట్లు తెలిపారన్నారు.
అయితే సంగారెడ్డికి చెందిన అంజిరెడ్డి రెండునెలల క్రితం ఆల్ప్రాజోలమ్‌ను అక్రమంగా రవాణా చేస్తూ సంగారెడ్డి పోలీసులకు దొరికిపోవడంతో అతనిని పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలిం చారు. అప్పటి నుండి అంజిరెడ్డి జైలులోనే ఉన్నాడు. కోర్టు అనుమతితో పీటీవారంట్ ద్వారా అంజిరెడ్డిని పోలీసు కస్టడీకి తీసుకుని విచారిస్తే తప్ప పూర్తి వాస్తవాలు బయటపడే అవకాశంలేదని కమిషనర్ వివరించారు.
ప్రస్తుతం ఈ విషయం గురించి సమగ్ర విచారన చేపడుతున్నామని, దొరికిన వారు కాకుండా ఇంకెవరైనా ఈ సప్లయి చైన్‌లో ఉన్నారనే విషయం విచారణలో తేలుతుందన్నారు. ప్రస్తుతమైతే మాదకద్రవ్యాలతోపాటు, బొలేరో వాహనాన్ని సీజ్ చేశామని కమిషనర్ వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బం దిని అభినందిస్తూ పోలీసు శాఖ నుండి వారికి రివార్డులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.


కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కెవి.రమణాచారి, టి.గౌరీశంకర్, లక్ష్మణరేఖ గోపాలకృష్ణ, రఘుశ్రీ, సాధనా నర్సింహాచార్య తదితరులు

# శ్రీకృష్ణతత్వమే భగవద్గీత సారం

## ప్రభుత్వ మాజీ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 26, ప్రభాతవార్త:** మానవజీవితం ధర్మం, ప్రేమ, సహనంతో ముడిపడి ఉన్నదని, శ్రీరాముడు, శ్రీకృష్ణుడి అవతార సారాంశమని ప్రభుత్వ మాజీ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీకృష్ణమందిరంలో 'శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు' నిర్వాహకులు టి.గౌరీశంకర్, టి.రాధాకిషన్ ఆధ్వర్యంలో జరిగాయి. మూడురోజులపాటు జరిగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కె.వి.రమణాచారిముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించి ప్రసంగించారు. వైవిధ్యభరితమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తూ సర్వోత్సవాన్ని జరుపుకుంటున్న శ్రీకృష్ణమందిరం నిర్వాహకులు డాక్టర్ త్రిమూర్తుల గౌరీశంకర్ కుటుంబసభ్యులు ధన్యుల న్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక రచయిత్రి డాక్టర్ కెవి.కృష్ణకుమారి మాట్లాడుతూ శ్రీకృష్ణతత్వాన్ని మనసావాచా ఆచరించడం ద్వారా ప్రతి కుటుంబంలో సంతోషం విజయాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీదర్శకులు 'లక్ష్మణరేఖ' గోపాలకృష్ణ, సాధాన నరసింహాచారి, డాక్టర్ రఘుశ్రీ, వి.జనార్ధనరావు, నవనీతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పుణ్యాహవాచనం, హోమం, గోమాతపూజ, పూజార్చనలు, భక్తిసంగీతం, డోలారోహణం, పవళింపు సేవ శాస్త్రోక్తంగా జరిపారు. భక్తి సంగీత కార్యక్రమంలో భాగంగా కామేశ్వరి మ్యూజిక్ అకాడమి గురువులు సాయి సరయు, వాసుదేవశర్మ, మోహన్‌కుమార్ బృందం భక్తి సంగీత విశేషంగా ఆకట్టుకుంది. కృష్ణమందిరం నిర్వాహకులు టి.గౌరీశంకర్ కుటుంబ సభ్యులు పూజాదికాలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.

# దేశంలో బలమైన శక్తిగా బిజెపి

## ప్రధాని నరేంద్రమోడీతోనే సుస్థిర పాలన

## పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి

**తాండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** దేశంలో బలమైన శక్తిగా బారతీయ జనతాపార్టీ ఏర్పడిదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని దుర్గా గ్రాండర్ హోటల్ లో పార్టీ సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ స్థాయి సీనియర్ నాయకులు, పార్టీ బూత్ ఇంచార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, మాజీ అధ్యక్షులు సదానందరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్‌కుమార్, శివరాజ్, జిల్లా సభ్యత్వ నమోదు ప్రోగ్రాం కన్వీనర్ వివేకానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలోనే దేశం అభివృద్ధి చెందిందని తెలిపారు. 2014కు ముందు మన దేశ పరిస్థితులు, 2014నుండి ఇప్పటి వరకు దేశ పరిస్తితులు ఎలా ఉన్నాయో దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీపై సంపూర్ణ విశ్వాసంతోనే దేశ ప్రజలు మూడో సారి ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వాన్ని బలపర్చారని గుర్తు చేశారు. దేశంలో సుస్తిర పాలన ప్రధాని నరేంద్రమోడితోనే సాధ్యమన్నారు. గతంలో గ్రామాలలో పూర్తి స్థాయిలో విద్యుత్ లేని పరిస్థితులు ఉండేదని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో విద్యుత్ కాంతులు జిగేలుమంటున్నాయని అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిన ఘనత బిజెపిదే అని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు చేశారని, 500ఏళ్ల క్రితం నాటి రామమందిర సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. ప్రస్తుతం 2023ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే పార్టీపై వ్యతిరేకతలు ప్రారంభమయ్యాయని అన్నారు. 2024పార్లమెంటల్ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ 8ఎంపి స్థానాలను గెలుచుకొని కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా నిలిచిందన్నారు. ఓటు బ్యాంకులో కూడా రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో బిజెపికి 30శాతం ఓటు బ్యాంకు ఉందని తెలిపారు. అదేవిదంగా బిజెపి భలోపేతానికి సబ్యత్వ నమోదు కీలకమని అన్నారు. రాష్ట్రంలో బిజెపి సభ్యత్వ నమోదును పార్టీ బూత్ పదా ధికారుల నుండి సామాన్య కార్యకర్త వరకు ఉత్సాహంగా చేపట్టాలని సూచించారు. గత సంవత్సరం దేశంలోనే అత్యధిక సభ్యత్వ నమోదు చేసిన పార్టీ బిజెపి అని ఆమె తెలిపారు. ఈ కార్యరకమంలో నియోజకవర్గస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో జాతీయ రహదారి పనులు పూర్తిచేస్తాం

## తొండుపల్లి ప్రజలకు ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హామీ


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**శంషాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ మండలంలోని తొండుపల్లి వద్ద మూడు సంవత్సరాలుగా నత్తనడకన కొనసాగుతున్న బ్రిడ్జి నిర్మాణం పనులను నెల రోజుల్లో పూర్తి చేస్తానని స్థానిక బిజెపి నాయకులు ప్రజలకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. కొనసాగుతున్న పనులు అత్యంత ఆలస్యం కావడంతో స్థానిక బిజెపి నాయకులు కొండా పరమేష్‌గౌడ్ తదితరులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను ఎంపి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సంబంధిత అధికా రులతో కలిసి ఆయన సోమవారం దుండుపల్లి వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానికంగా ఉన్న సమస్యల కారణంగా నిర్మాణంలో ఆలస్యం జరుగుతుందని అధికా రులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు మధ్యలో ఇరు వైపులా మసీదు దర్గా దేవాలయాలు సమాధులు ఉండడంలో నిర్మాణానికి ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత మత పెద్దలతో మాట్లాడి వాటిని తొలగించడానికి తనవంతు కృషి చేస్తానని విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఔటర్ రింగ్‌రోడ్డు జాతీయ రహదారి విస్తర ణలో దాదాపు 3000 వలకు హిందు వుల సమాధులను తొలగించడం జరిగిందని అక్కడ 30వరకు ఉన్న ముస్లింల సమాధులను తొలగిస్తే మొత్తం సమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి మతాలకు కులాలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు రాజేంద్రనగర్ నియోజక వర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి భీమార్జున్‌రెడ్డి కొండా పరమేష్‌గౌడ్ స్థానిక కౌన్సిలర్లు కొండ ప్రవీణ్‌గౌడ్ పారేపల్లి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ పెదిరిపాటి రాణి యాదయ్యగౌడ్ బిజెపి నాయకులు బాతుకు శ్రీనివాస్ యాదవ్ దేవేందర్ జగ్జీవన్‌రెడ్డి సురేందర్ (సుఖ) రాహుల్ గాజుల వీరేందర్‌రెడ్డి ప్రదీప్‌రెడ్డి స్థానిక నాయకులు పారేపల్లి శ్రీనివాస్ గౌడ్ ఎదిరిపాటి ప్రవీణ్‌గౌడ్ మహేష్ యాదవ్ కొమ్ము గంటి రాజుగౌడ్ ఇంజమూరి రాజుగౌడ్ రేనట్ల అశోక్‌గౌడ్ వెంకటేష్‌గౌడ్ పెంటయ్యయాదవ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ చట్టాన్ని అమలు చేయాలి

## ఎఐటియుసి డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 26, ప్రభాతవార్త:** కేంద్ర కార్మిక సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు గత కొన్ని సంవత్సరాలుగా పాత పెన్షన్ చట్టాన్ని అమలు చేయాలని పోరాటాలు చేస్తుంటే కేంద్రం పాత పెన్షన్ చట్టాన్ని రద్దుచేసి ఉద్యోగ వ్యతిరేక విధానా లతో నూతన పెన్షన్ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేస్తామని ప్రకటించడాన్ని ఎఐటియుసి రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండించింది. కొత్త చట్టం వల్ల ఉద్యోగ, కార్మికులకు ప్రయోజనం కలిగించకపోగా ఆనేక ఆర్థిక నష్టాలకు దారితీస్తుందని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం కొత్త జాతీయ పెన్షన్ విధానాన్ని తీసుకురాకుండా, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకుండా ఏకీకృత పెన్షన్ పథకాన్ని తీసుకువచ్చేందుకు కేంద్ర క్యాబినేట్ కొత్త పెన్షన్ చట్టానికి పచ్చజెండా ఊపి కోట్లాది మంది ఉద్యోగ, కార్మికుల ప్రయోజనాలను రద్దు చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. కేంద్రం అనాలోచితంగా పాత పెన్షన్ చట్టాన్ని రద్దు చేస్తూ కొన్నింటిని కొత్త పెన్షన్ చట్టానికి ఏకీకృతం చేసి అమలు చేస్తామని చెప్పడం కార్మికులు, ఉద్యోగులు ఆనేక పోరాటాలు చేసి సాధించుకున్న పాత పెన్షన్ చట్టాన్ని నిర్వీర్యం చేయడమేనని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే కొత్త పెన్షన్ చట్టాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ చట్టాన్ని అమలు చేయాలని బాల్‌రాజ్ డిమాండ్ చేశారు.

# హైడ్రా ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**హైదరాబాద్ (మూసాపేట్), ఆగస్టు 26, ప్రభాతవార్త:** చెరువుల పరిరక్షణకు హైడ్రా ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు తెలిపారు. సోమవారం ఆయన నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ చెరువుల సంరక్షణకు నాళాల ఆక్రమణలు కూడా తొలగించి, చెరువులను అభివృద్ధి చేయాలని, కూకట్‌పల్లిలో ఓ చెరువులో ఉన్న శ్మశానవాటికకు, 40 సంవత్స రాలుగా ఉన్న ఆలయానికి నోటీసులు ఇవ్వటం శోచనీయమన్నారు. చెరువుల ఆక్రమణలు తెలియక, అన్ని అనుమతులున్నాయని ఇళ్లను కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం ఏ పరిష్కారం చూపిస్తుందని ఆయన ప్రశ్నించారు. కూకట్‌పల్లి మైసమ్మ చెరువలో ఉన్న రాజీవ్‌గాంధీనగర్‌లో పట్టాలు కాంగ్రెస్‌నప్రభుత్వం మంజూరు చేసింది. అక్కడ హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించారు. చెరు వుల ఆక్రమణలు తెలియక కొనుగోలు చేసిన పేద, మధ్యతరగతి వారికి ప్రభుత్వం ఏవిధంగా న్యాయం చేస్తారని, చెరువుల పరిరక్షణకు ఓ నోడల్ ఆఫీసర్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కమిటీలు ఏర్పాటు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వానికి సూచించారు.

**మూడు లోపాలను సరిదిద్దుకోవాలి: చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**శంషాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైడ్రా చేపడుతున్న కూల్చివేతల కార్యక్రమాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమర్థించారు. అయితే ఎంపిలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి సూచించిన విధంగా అందులో కొన్ని లోపాలను సవరించి మందుకుసాగితే మంచి ఫలితాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. సోమ వారం శంషాబాద్‌లోని తొండుపల్లి వద్ద మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా చేపట్టిన హైదరాబాద్ ఆపరేషన్‌ను అభినం దించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన మూడు సూచనలు చేశారు. ఆక్రమణలకు పాల్పడితే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కూల్చివేసిన ప్రాంతాల్లోనే వ్యర్థ పదార్థాలను వారి ఖర్చులతోనే తొలగించి చెరువులు కాలువలకు యథాస్థితిని తీసుకురావాలని విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. అదే సమయంలో బిల్డర్ల దగ్గర ప్లాట్లు ఖరీదుచేసి నష్టపోయిన వారిని బాధితులుగా గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని సూచించారు. ఆక్రమాలకు పాల్పడిన వారితోపాటు వారికి సహకరించిన ప్రభుత్వ అధికారులపై కూడా కేసులు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# విషజ్వరాలు, డెంగ్యూ నివారణకు చర్యలు తీసుకోవాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రికి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రబలుతున్న విషజ్వరాలను నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహాకి సోమవారం లేఖ రాశారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్ గున్యాతోపాటు విష జ్వరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని తమ్మినేని మంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. గ్రామాల్లో అలాగే పట్టణాల్లో కూడా కుటుంబాలకి కుటుంబాలే మంచానపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాలైన ఆదిలాబాద్, మంచిర్యాల, భద్రాద్రికొత్తగూడెం, ములుగు, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, భూపాలపల్లి తదితర జిల్లాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్యం లోపించడం వల్ల పరిస్థితి ఇంకా తీవ్రంగా మారిందన్నారు. ప్రతి ఏడాది సీజనల్ వ్యాధులపై తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదన్నారు. అధికారికంగా నమోదైన కేసుల సంఖ్య కంటే వాస్తవంగా చాలా ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. డెంగ్యూ, విష జ్వరాల వల్ల అక్కడక్కడా మరణాలు కూడా సంభవిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైనన్ని మందులు, బెడ్లు, డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, వైద్య పరికరాలు లేవని.. హైదరాబాద్‌లోనూ హాస్పిటల్స్ రోగులతో నిండిపోతున్నాయని. చాలా చోట్ల ప్లేట్‌లెట్స్ నిర్ణయించి పరికరాలు అందుబాటులో లేకపోవడంతో.. పేద, మధ్యతరగతి రోగులు ప్రైవేటు హాస్పిటల్స్‌కి వెళ్లాల్సిన పరిస్థితి దాపురిస్తుందన్నారు. ప్రజారోగ్యం క్షీణిస్తున్న ప్రస్తుత తరుణంలో తక్షణమే అన్ని గ్రామాలు, గిరిజన ప్రాంతాలు, గూడేల్లో మొబైల్ టీమ్‌ల ద్వారా వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి.. వైద్య సహాయం అందించాలని మంత్రికి రాసిన లేఖలో తమ్మినేని కోరారు. అవసరమైన చోట సంచార వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించాలని కోరుతూ తమ్మినేని వీరభద్రం మంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పశుగ్రాసానికి కొరత

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ప్రస్తుతం వర్షాకాలం అయినా రాష్ట్రంలో పశుగ్రాసం కొరత ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా భూముల విలువ పెరగడం తోపాటు, సాగు భూములను రియల్‌ఎస్టేట్, ఇతర కార్యకాపాలకు వినియోగించడం, వివిధ వాణిజ్య పంటల సాగుతో పశువుల మేతకు అవసరమైన వాటిని సాగు చేయకపోవడంతో పశువుల మేతకు కొరత ఏర్పడింది. దీనికి తగినట్లుగా వరి నూర్పిడి సమయంలో హార్వెస్టర్లతో కోతలు కోస్తుండటంతో ఆ గడ్డి పశువుల మేతకు పనికిరాకుండా పోతోంది. ఇప్పుడే ఇలా ఉంటే వచ్చే వేసవి కాలంలో పశుగ్రాసానికి గడ్డుకాలం తప్పదని రైతాంగంలో ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పశుగ్రాసం కొరత కారణంగా మూగ జీవాలు అర్థాకలితో అలమటిస్తున్నాయి. దీంతో మూగ జీవాల అమ్మకం జోరుగా సాగుతోంది. ఒక్క ఉమ్మడి నల్లగొండ జిల్లాఓ 14 లక్షలకు పైగా పశు సంపద ఉండగా, ప్రస్తుతం అది 10 లక్షలకు పడిపోయింది. దీనికి తగినట్లుగా మేత దొరక ఇతర నప్రాంతాల నుండి గడ్డిని అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. ట్రాక్టర్ గడ్డికి 2,500 రూపాయల నుండి 3 వేల రూపాయల వరకూ ధర పలుకుతోంది.

# విద్యుత్ షాక్‌కు గురైన మహిళ మృతి

## అపస్మారక స్థితిలో భర్త

**పినపాక, ఆగస్టు 26, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన కొమరం సమ్మక్క సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కిరాణా షాపు నడుపుతున్న కొమరం సర్వేశ్వరరావు సోమవారం ఉదయం దుకాణంలో సరుకులు సర్దుతున్న సమయంలో ప్రమాదశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. గమనించిన స్థానికులు అతన్ని రక్షించగా అదే సమయంలో విద్యుత్ ప్రమాదానికి కారణమైన విద్యుత్ తీగెకు భార్య కొమరం సమ్మయ్య ప్రమాదశాత్తు తగలగా స్పృహ తప్పి పడిపోయింది. గమనించిన స్థానికులు వెంటనే ప్రైవేట్ వాహనంలో మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రికి షాక్ గురైన భార్యాభర్తలను తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు జరిపిన వైద్యులు అప్పటికే సమ్మక్క మృతి చెందినట్లు తెలిపారు. మరొకరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మృతురాలికి 5 సంవత్సరాల బాబు, 4 సంవత్స రాల పాప ఉన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఇ బయ్యారం ఎస్సై రాజ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదుచేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# 8న తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్‌కు ఎన్నికలు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఎన్నికలకు తేదీ ఖరారైంది. సెప్టెంబరు 8వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి నోటిఫికేషన్ విడుదైంది. సెప్టెంబరు 1వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఫిల్మ్ ఛాంబర్‌లో 1,000 కి పైగా నిర్మాతలతో పాటు, సినిమాలోని 24 విభాగాలకు చెందిన వారు సభ్యులుగా ఉన్నారు. దీంతో ఫిల్మ్ ఛాంబర్‌లో మొత్తం 16 వేల మంది సభ్యులు ఉన్నారు. కాగా తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రస్తుత అధ్యక్షుడు పి రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఫిల్మ్ ఛాంబర్ ఏర్పడి 14 ఏళ్ల అయిందన్నారు. తమ కమిటీ పదవీ కాలం ముగుస్తుండటంతో ఎన్నికలు జరగనున్నాయని చెప్పారు. తమ హయంలో అభివృది, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. ఇందులో భాగంగా ఫిల్మ్ ఛాంబర్ సభ్యులందరికీ ఇన్స్యూరెన్స్‌తో పాటు, వారి పిల్లిలకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు వెల్లడించారు. సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలి

## ముఖ్యమంత్రికి వి.హనుమంతరావు సూచన

**హైదరాబాద్, ఆగస్టు 26,ప్రభాతవార్త:** హైదరాబాద్‌ను స్పోర్ట్స్‌సిటీగా అభివృద్ధి పరచాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజ్యసభ మాజీ ఎంపి, పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ స్పోర్ట్స్ సిటిగా డెవలప్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన సూచించారు.

హైదరాబాద్ యువత క్రీడల్లో రాణించడానికి వీలైన వాతవర్ణం ఉండాలని ప్రతి జిల్లా కేంద్రంలో 10 నుంచి 12 ఎకరాల వైశాల్యంతో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.




గచ్చిబౌలి వరకు మారథాన్ లో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఆయన హర్షం వ్యక్తంచేశారు.

**నేడు అమీర్ అలీ ఖాన్‌కు సన్మానం**

ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు రవీంద్రభారతిలో మంగళవారం ఉదయం 11 నుంచి 2 గంటల వరకుసన్మానం జరుపుతున్నారు. దీనికి మాజీ ఎంపి వి.హనుమంతరావు అధ్యక్షత వహిస్తారు. రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. సిడబ్ల్యుసి సభ్యుడు తారిఖ్ అనవర్ విశిష్ఠ అతిథిగా ఉంటారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్, దానంనాగేందర్, షబ్బీర్ అలీ,రోహిన్‌రెడ్డి పాల్గొంటారు.



## ఆసియా బాలికల సింగిల్స్ ఛాంపియన్ భారత్ షట్లర్ తన్వీ

**న్యూఢిల్లీ:** భారత్ టీనేజ్ షట్లర్ తన్వి పత్రి ఆసియా అండర్-15 బ్యాడ్మింటన్ బాలికల సింగిల్స్ ఛాంపియన్‌షిప్‌గా అవతరించింది. చైనాలోని చెంగ్డూ నగరంలో ఆసియా బాడ్మింటన్ బాలిక సింగల్స్ టోర్నీ చివరి రోజు ఆద్యాంతం నిలకడగా ఆడిన ఒడిశాకు చెందిన 13 ఏళ్ల తన్వీ వరుస గేముల్లో గెలిచింది. టాప్ సీడ్ హోదాలో బరిలోకి దిగిన తన్వి తుది పోరులో 22-20, 21-22తో రెండో సీడ్ వియత్నాంకు చెందిన థిధు ముయోన్ ఎన్గు యెన్‌పై విజయం సాధించింది. టైటిల్ గెలిచిన క్రమంలో తన్వీ టోర్నీ మొత్తంలో తన ప్రత్యర్థులకు ఒక్క గేమ్ కూడా కోల్పోకపోవడం విశేషం. ఈ గెలుపుతో ఆసియా అండర్-15 బాలికల సింగిల్స్ విభాగంలో టైటిల్ సాధించిన మూడో భారత్ క్రీడాకారిణిగా తన్వి గుర్తింపు పొందింది. ఇక ఇదే టోర్నీలో బాలుర అండర్-17 సింగిల్స్ విభాగంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన హైదరాబాద్‌కు చెందిన ప్లేయర్ జ్ఞాన దత్తు సెమీ ఫైనల్లో ఓడిపోయి కాంస్య పతకాన్ని సాధించాడు.

## సూపర్ ఓవర్‌లో నైట్ రైడర్స్ విజయం

**న్యూఢిల్లీ:** మహిళల కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో గయానా అమెజాన్ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో నిర్ణీత ఓవర్లు ముగిసే సరికి ఇరు జట్లు 128 పరుగులకు పరిమితం కాగా, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నైట్ రైడర్స్ వికెట్ నష్టపోకుండా 19 పరుగులు చేయగా, ఛేదనలో చేతులెత్తేసిన అమెజాన్ వారియర్స్ 6 బంతుల్లో 2 వికెట్లు కోల్పోయి 5 పరుగులకు మాత్రమే పరిమితమైంది. ఫలితంగా నైట్ రైడర్స్ విజయబావుటా ఎగురవేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. 129 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వారియర్స్ ఆది నుండి నిదానంగా ఆడటంతో విజయం సాధించ లేకపోయింది.

# టీమిండియాలో బ్యాడ్‌లక్ ప్లేయర్లు

## తొలి వన్డేనే వీరికి చివరి మ్యాచ్

### ఒకే మ్యాచ్‌తో కెరీర్ ముగిసిన దిగ్గజ ఆటగాళ్లు



**న్యూఢిల్లీ:** భారత్ దేశం తరపున వన్ డే ఇంటర్నేషనల్ ఆడే అవకాశం పొందిన నలుగురు దిగ్గజ టీమిండియా క్రికెటర్లుకు అదే వారి చివరి మ్యాచ్ అయింది. కేవలం ఒక మ్యాచ్ ఆడిన తర్వాత వన్డే కెరీర్ ముగిసిన నలుగురు భారత్ క్రికెటర్లు ఉన్నారు. మళ్లీ వారిని గూర్చి సెలక్టర్లు పట్టించులో లేదు. అటువంటి వారిలో తెలుసుకుంటే జమ్మూ కశ్మీర్‌కు చెందిన 30 ఏళ్ల పర్వేజ్ రసూల్ ఆల్ రౌండర్ ప్లేయర్‌గా గుర్తింపు పొందాడు. పర్వేజ్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ కాకుండా ఆఫ్ బ్రేక్ బౌలర్ కూడా కావడం విశేషం. 2014 ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంలో పర్వేజ్‌ను సన్ రైజర్స్ హైదరాబాద్ 95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఐపిఎల్ ఆడే అవకాశం పొందిన కాశ్మీర్‌కు చెందిన తొలి క్రికెట్‌గా అతడు రికార్డుకెక్కాడు. 2014 జూన్ 15న మిర్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన భారత్ క్రికెట్ జట్టు కోసం తన వన్డే అంతర్జాతీయ (ఒడిఐ) అరంగేట్రం చేశాడు. అయితే అతని మొదటి ఒడిఐ మ్యాచే అతనికి చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. ఈ మ్యాచ్‌లో పర్వేజ్ రసూల్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ బౌలింగ్‌లో 2 వికెట్లు పడగొట్టాడు. ఇక పంకజ్ సింగ్ 2010 జూన్ 5న శ్రీలంకతో తన కెరీర్‌లో మొదటి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. అయితే ఆ మొదటిమ్యాచ్ అతని చివరిమ్యాచ్‌గా మిగిలిపోయింది.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన పంకజ్ ఫాస్ట్ బౌలర్ కావడం విశేషం. శ్రీలంకపై పంకజ్ సింగ్ 42 బంతుల్లో 45 పరుగులు ఇచ్చాడు. కానీ ఒక్క వికెట్ కూడా తీయలేదు. అలాగే మహారాష్ట్రకు చెందిన ఫైజ్ ఫజల్ ఎడమ చేతివాటం కలిగిన బ్యాట్స్‌మెన్. గతంలో సెంట్రల్ జోన్, ఇండియా రెడ్, ఇండియా అండర్-19, రైల్వేస్, రాజ స్థాన్ రాయల్స్ తరపున ఆడాడు. 2015-16 దేవధర్ ట్రోఫీలో, ఫైజ్ ఫజల్ ఇండియా బితో జరిగిన ఫైనల్‌లో టీమిండియా ఏ తరపున 112 బంతుల్లో 100 పరుగులు చేశాడు. 2015-16 ఇరానీ కప్‌లో ముంబైకి వ్యతిరేకంగా 480 పరుగుల విజయవంతమైన పరుగులో రెస్ట్ ఆఫ్ ఇండియా తరపున ఫజల్ 127 పరుగులు చేశాడు. అతని 2018-19 దులీప్ ట్రోఫీకి ఇండియా బ్లూ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఫౌజల్ 2016లో జింబాబ్వేతో తన మొదటి ఒన్డే ఇంటన్నేషనల్ మ్యాచ్ ఆడాడు. ఇందులో అతను 61 బంతుల్లో 90.16 స్ట్రైక్ రేట్‌తో 55 పరుగులు చేశాడు. కానీ ఇది తన మొదటి ఒన్డే అంతర్జాతీయ మ్యాచ్ మాత్రమే కాకుండా చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. కాగా బిఎస్ చంద్రశేఖర్ 16 ఏళ్ల కెరీర్‌లో 59 టెస్టు మ్యాచ్‌లు ఆడి 29.74 సగటుతో 242 వికెట్లు తీశాడు. తన మొత్తం టెస్టు, ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో సాధించిన పరుగుల కంటే ఎక్కువ వికెట్లు తీసిన ప్రపంచంలోని ఏకైక క్రికెటర్ చంద్రశేఖర్. 1972లో పద్మశ్రీ అవార్డు కూడా వరించింది. 1972లో విస్డెన్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు.

ఇక చంద్రశేఖర్ 1976లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అందులో అతను బౌలింగ్‌లో 12 సగటుతో 36 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. అతను బ్యాటింగ్‌లో 12 బంతుల్లో 11 పరుగులు చేశాడు.



## టి20 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా టీమ్ రెడీ

**న్యూఢిల్లీ:** ఈ సారి మహిళల ప్రపంచ కప్ టోర్నీ కోసం ఆసిస్ పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగుతోంది. సీనియర్లు అంతా జట్టుకు అందుబాటులోకి వచ్చారు. ఈ నేపథ్యంలో మహిళల టి20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా టీమ్ సిద్ధమైంది. యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికగా ఈ ఏడాది అక్టోబరులో మహిళల టి20 వరల్డ్ కప్ జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియా ఈ సారి కూడా టైటిల్ సాధించి వరుసగా నాలుగు టి20 వరల్డ్ కప్‌లు సాధించిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది. ఇందుకు అనుగుణంగా 15 మంది సభ్యులతో ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. ఈ టీమ్‌కు కెప్టెన్‌గా అలైసా హీలీ ఎంపిక కాగా, వైస్ కెప్టెన్‌గా తహిల మెక్‌గ్రాత్ వ్యవహరించనుంది. సీనియర్ స్పిన్నర్ జెస్ జోనాస్సెన్‌ను పక్కన పెట్టిన ఆస్ట్రేలియా క్రికెట్ సెలక్టర్లు పేజ్ బౌలర్ తైలా వ్లేమింక్‌కు చోటు కల్పించారు. ఆస్ట్రేలియా మహిళల జట్టులో అలైసా హీలీ (కెప్టెన్), డార్సి బ్రౌన్, యాష్ గార్డనర్, కిమ్ గార్త్, గ్రేస్ హ్యారిస్, అలానా కింగ్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్, తహిళ మెక్‌గ్రాత్ (వైస్ కెప్టెన్), సోఫీ మోలినెక్స్, బెత్ మూనీ, ఎల్లిస్ పెర్రీ, మెగాన్ షట్, అన్నాబెల్ సదర్‌ల్యాండ్, జార్జియా వేర్హామ్, తైలా ప్లేమింక్ ఉన్నారు. కాగా టీ 20 వరల్డ్ కప్ ఈ ఏడాది అక్టోబరు 3వ తేదీ నుండి 20వ తేదీ వరకూ యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం 10 జట్టు రెండు గ్రూపులుగా విభజించబడి పోటీ పడతాయి. గ్రూప్-ఎలో భారత్, ఆస్ట్రేఇయా, శ్రీలంక, న్యూజిలాండ్, పాకిస్తాన్ ఉండగా, గ్రూప్ బిలో వెస్టిండీస్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, స్కాట్లాండ్ జట్టు పోటీపడనున్నాయి.

# టి20 సిరీస్ విండీస్ కైవసం



### వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఓడిన దక్షిణాఫ్రికా

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో వరుసగా జరిగిన రెండో మ్యాచ్‌లో విండీస్ విజయం సాధించి టి20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. టరౌబా వేదికగా సోమవారం దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టి20లో వెస్టిండీస్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హోప్ 41 పరుగులు, రోవ్‌మన్ పావెల్ 35 పరుగులు, రూథర్‌ఫోర్డ్ 29 పరుగులు, అలిక్ అథనాజ్ 28 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా విండీస్ పేసర్లు రొమారియో షెపర్డ్ (4-0-15-3). షమార్ జోసఫ్ (4-0-31-3), అకీల్ హోసేన్ (4-0-25-2), మాథ్యూ ఫోర్డ్ (2.4-0-25-1) ధాటికి 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌట్ అయింది.

ఇక దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో రీజా హెండ్రిక్స్ 44 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 28 పరుగులు, ఎయిడెన్ మార్క్రమ్ 19 పరుగులు, ర్యాస్ రికెల్టన్ 20 పరుగులు, రస్సీ వాన్ డర్ డస్సెన్ 17 పరుగులు మాత్రమే చేయగలిగారు. ఈ గెలుపుతో వెస్టిండీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో కైవసం చేసుకుంది. పూరన్ మెరుపులతో విండీస్ తొలి మ్యాచ్‌లో విజయం సాధించింది. నామ మాత్రపు మూడో టి20 ఈ నెల 27న టరౌబా వేదికగా జరగనుంది. కాగా టి20 సిరీస్‌కు ముందు వెస్టిండీస్, దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌లు జరగ్గా, ఈ సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-0 తేడాతో కైవసం చేసుకుంది.



## ఫాతిమా కెప్టెన్‌గా పాక్ ప్రపంచ కప్ మహిళా టీమ్

**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభమయ్యే మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీకి ఇప్పటికే వివిధ దేశాల జట్లు తమ టీమ్‌లను ప్రకటిస్తున్నాయి. ఇందులో భాగంగా నెల రోజులు ముందుగానే పాకిస్థాన్ తన జట్టును తాజాగా ప్రకటించింది. ఆల్ రౌండర్ ఫాతిమా సనా నాయకత్వంలో 15 మంది సభ్యులతో కూడిన పటిష్టమైన జట్టును ఈ మెగా టోర్నీకి ఎంపిక చేసింది. ప్రస్తుత పాక్ మహిళా జట్టు కెప్టెన్‌గా ఉన్న నిదా దార్‌ను పాక్ క్రికెట్ బోర్డు పక్కన పెట్టింది. ఈ కొత్త జట్టులో ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, డయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ (వికెట్ కీపర్), నష్రా సంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాఫ్ షమాస్, సాదియా ఇక్బాల్, సిద్రా అమీన్, సయ్యదా అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హసన్ ఉన్నారు. కాగా ప్రస్తుతం పాక్ మహిళా జట్టుకు కెప్టెన్‌గా నిదా దార్ వ్యవహరిస్తోంది. ఆల్ రౌండర్ అయిన నిదా ఆఫ్ స్పిన్నర్‌గా గుర్తింపు ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ జట్టులో కీలకం కానున్న తరుణంలో టి20 ప్రపంచ కప్‌కు పోటీ పడే జట్టులో ఈమెను తప్పించడం పాక్‌కు పెద్ద దెబ్బగానే భావిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన పొట్టి ఫార్మాట్‌లో జట్టును విజయపథంలో నడిపించకపోవడే ఆమెపై వేటు పడింది. నిదా దార్ నాయకత్వంలో పాకిస్థాన్ జట్టు 24 టి20లు ఆడగా, కేవలం 9 టి20ల్లోనే విజయం సాధించింది.

## ఐపిఒకు 'బజార్ స్టైల్ రిటైల్'!

**ముంబై, ఆగస్టు 26:** బజార్ స్టైల్ రిటైల్ కంపెనీ ఇప్పటికే తన ఐపిఒకి సంబంధించిన దర ఖాస్తును సెబి వద్ద ఉంచింది. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపిఒ రూ.834.68 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కొత్త ఇష్యూ రూ.148 కోట్లు ఉండగా, మిగిలిన మొత్తం ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రమోటర్లు విక్రయించే వాటాల ద్వారా సమీకరించనున్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐపిఒ లిస్టింగ్ సెప్టెంబర్ 6న ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ఉంటుందని తెలుస్తోంది. ఈ క్రమంలో బజార్ స్టైల్ రిటైల్ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.370 నుంచి రూ.389గా నిర్ణయించింది. అలాగే పెట్టుబడిదారుల కోసం లాట్ పరిమాణాన్ని 38 షేర్లుగా ప్రకటించింది. దీని ప్రకారం రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక లాట్ కొనుగోలు చేసేందుకు రూ.14,782 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంది. రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఐపిఒ ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 3 వరకు తెరచి ఉండనుంది. కంపెనీ ఐపిఒ ద్వారా సమీకరించిన మొత్తంలో కొంత భాగాన్ని రుణాల చెల్లింపులకు వినియోగించాలని చూస్తోంది. దీనికి తోడు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కూడా ఈ డబ్బును వినియోగించనుంది. కంపెనీ ఆర్థిక పనితీరును పరిశీలిస్తే 2024లోకంపెనీ మొత్తం ఆదాయం యేడాది ప్రాతిపదికన రూ.794 కోట్ల నుంచి 23శాతం పెరిగి రూ.982 కోట్లుగా నివేదించింది. ఈ క్రమంలో లాభం రూ.21 కోట్లుగా నివేదించబడింది.



# యుపిఐ తరహాలో యుఎల్ఐ..


**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** యుపిఐ సేవల ద్వారా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరో కొత్త తరహా సేవలకు నాంది పలకనుంది. రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేయడం కోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్ఐ)ను జాతీయ స్థాయిలో త్వరలో లాంచ్‌చేయనుంది. గతేడాదే 'ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్' పేరిట ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఆర్‌బిఐ అవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దేశ వ్యాప్తంగా సేవలు అందించేందుకు సిద్ధమైంది. 'డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యుపిఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో..రుణ వితరణలో యుఎల్ఐ కూడా అదేపాత్ర పోషించబోతోంది. దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యుఎల్ఐ కీలక భూమిక నిర్వహించబోతోంది' అని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన దీనిపై మాట్లాడారు. భూ రికార్డులు మొదలుకొని, ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యుఎల్ఐ పనిచేస్తుందని చెప్పారు. దీనివల్ల రుణ ఆమోద ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదని శక్తికాంతదాస్ వివరించారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఇ, వ్యవసాయ రుణాల జారీ వేగవంతం కానుందని పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను లాంచ్ చేశారు. ఆర్‌బిఐకి చెందిన రిజర్వ్ బ్యాంకు ఇన్నోవేషన్ హబ్ ద్వారా దీన్ని చేపట్టారు.



## వాణిజ్యం

### స్టాక్ సూచీలకు 'ఫెడ్' జోష్..

**ముంబై, ఆగస్టు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. అమెరికా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ దూసుకెళ్లాయి. విదేశీ పెట్టుబడులూ కలిసొచ్చాయి. రేట్ల కోతకు సమయం వచ్చిందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్‌పర్సన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్లలో జోష్‌కు కారణం. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 700కిపైగా పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 25వేల స్థాయి ఎగువన ముగియడం



విశేషం. సెప్టెంబరులో కనీసం 25 బేసిస్ పాయింట్లు మేర రేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు ఉన్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,388.26 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,824.27 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి 611.90 పాయింట్లు లాభపడి 81,698.11 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 182.75 పాయింట్లు పెరిగి 25,005 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.89గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్‌మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.76 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా వడ్డీ రేట్ల కోత అంచనాల వేళ పసిడికి డిమాండ్ ఏర్పడింది.

## విజయ్ శేఖర్ శర్మకు సెబి నోటీసులు!

**ముంబై, ఆగస్టు 26:** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ పేటిఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు సోమవారం భారీగా కుంగాయి. కంపెనీ వ్యవస్థాపకుడు శేఖర్ శర్మకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు వార్తలు రావడమే ఇందుకు కారణం. దీంతో సోమవారం పేటిఎం షేర్లు ఓ దశలో బిఎస్ఇలో 8.88 శాతం క్షీణించి 505.25కు చేరడం విశేషం. తర్వాత కాస్త కోలుకున్నాయి. 2021 పేటిఎం ఐపిఒకు వచ్చిన విషయం విదితమే. పబ్లిక్ ఇష్యూకు సంబంధించి ప్రమోటర్ క్లాసిఫికేషన్ నిబంధనలు పాటించలేదంటూ ఆర్‌బిఐఇచ్చిన ఇన్‌పుట్స్ మేరకు సెబి, విజయ్ శేఖర్‌కు షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు సంబంధిత వర్గాలను ఒక కథనం వెలువడింది. అంతేకాకుండా మాజీ బోర్డు మెంబర్లకు కూడా ఈ నోటీసులు జారీ అయినట్లు తెలిసింది. ఈయేడాది పేటిఎంపేమెంట్స్ బ్యాంకుపై చర్యలు తీసుకున్న విషయం విదితమే. 2021లో పేటిఎం ఇష్యూ ధర రూ.2150 కాగా, 9శాతం డిస్కౌంట్‌తో రూ.1995 వద్ద షేర్లు లిస్టయ్యాయి. దీంతో ఆరంభంలోనే నిరాశపరిచింది. ఇన్వెస్టర్లకు నష్టాలను మిగిల్చింది. తర్వాత ఏనాడూ ఆ స్థాయికి చేరింది లేదు. పైగా పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆర్‌బిఐచర్యల నేపథ్యంలో ఈ యేడాది షేరు ధర రూ.310 వద్ద కనిష్టానికి చేరింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వేళ తాజా షాక్ తగిలింది.




## సెబి బ్యాన్‌పై రంగంలోకి దిగిన 'అనిల్'

**ముంబై, ఆగస్టు 26:** గతవారం ముందు వరకు వరుసగా పాజిటివ్ వార్తలతో ఒకప్పటి బిలియనీర్ అనిల్ అంబానీ వార్తల్లో నిలిచారు. అయితే ప్రస్తుతం భారత స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి చర్యలతో వార్తల్లో అంబానీ సోదరుడి పేరు మారుమోగుతోంది. ఇన్వెస్టర్లలో పెద్ద గందరగోళానికి దారి తీసిన ఈ వ్యవహారంపై అనిల్ అంబానీ స్పందించారు. సెబి విధించిన జరిమానా, నిషేధంపై ముందుకు వెళ్లేందుకు తగిన లీగల్ ఆప్షన్ పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. వాస్తవానికి గతంలో రిలయన్స్ కేపిటల్ సబ్సిడరీ సంస్థగా ఉన్న రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ కంపెనీలో భారీగా నిధుల మళ్లింపు రుణాల మాటున జరిగిందని గుర్తించిన సెబి అనిల్ అంబానీతో పాటు అనేక మంది గత కంపెనీ ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమించింది. ఈ వ్యవహారంలో మొత్తం అంబానీతో పాటు మరో 24 మందిపై రూ.624 కోట్లు ఫైన్ వేసింది. అలాగే ఫిబ్రవరి 11, 2022 నాటి సెబి మధ్యంతర ఉత్తర్వుకు అనుగుణంగా రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ పవర్ బోర్డులకు రాజీనామా చేసినట్లు అంబానీ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. అయితే సెబి ఆగస్టు 22 నాటి తుది ఉత్తర్వును అనిల్ అంబానీ సమీక్షిస్తున్నారని, న్యాయ పరంగా సలహా మేరకు తగిన చర్యలు తీసుకుంటారని ప్రతినిధి వెల్లడించారు. ఇదే వ్యవహారంపై రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్పందిస్తూ సెబి కంపెనీకి వ్యతిరేకంగా ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, ఫిబ్రవరి11, 2022నాటి మధ్యంతర ఉత్తర్వు ప్రకారం రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ల బోర్డు నుంచి అనిల్ అంబానీ ఇప్పటికే రాజీనామా చేశారని స్పష్టం చేసింది. ఇదే తరహాలో రిలయన్స్ పవర్ కూడా ఒక ప్రకటన విడుదల చేస్తూ కంపెనీపై సెబి చర్యల ప్రభావం లేదని వెల్లడించింది. అయితే సెబి చర్యలు అనిల్ అంబానీ లిస్టెడ్ కంపెనీల్లో కొంతఅలజడిని సృష్టించాయి. భయాందోళనకు గురైన పెట్టుబడిదారులు వాటాల విక్రయానికి కూడా దిగారు. మొత్తానికి అనిల్ అంబానీ చాలా కాలం తర్వాత తిరిగి బౌన్స్ బ్యాక్ అవుతున్న సమయంలో సెబి చర్యలు మళ్లీ కష్టాలను తెచ్చిపెడుతున్నాయి.



## ఫోర్కాస్ స్టూడియో లిస్టింగ్ అదుర్స్

**ముంబై, ఆగస్టు 26:** ఫోర్కాస్ స్టూడియో కంపెనీ ఐపిఒ మార్కెట్‌లో బలమైన లిస్టింగ్‌ను నమోదు చేశాయి. ఈ క్రమంలో లిస్టింగ్ రోజున ఇష్యూ ధరతో పోలిస్తే షేర్ల ధర రెండింతలు కావడంతో పెట్టుబడిదారులు మొదటి రోజే తమ పెట్టుబడి సొమ్మును రెట్టింపు చేసుకున్నారు. అలాగే లిస్టింగ్ తర్వాత సైతం మార్కెట్లో కంపెనీ షేర్ల కొనుగోలుకు డిమాండ్ భారీగా కనిపించింది. ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన ఫోర్కాస్ స్టూడియో స్టాక్ మార్కెట్లో అద్భుతమైన లిస్టింగ్ ద్వారా పెట్టుబడిదారులను ధనవంతులుగా మార్చేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరుకు అప్పర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.80 వద్ద విక్రయించగా, సోమవారం మార్కెట్లో 90శాతం ప్రీమియం ధర వద్ద ఒక్కో షేరు రూ.152 రేటుకు మార్కెట్లో జాబితా అయ్యాయి. అలాగే అద్భుతమైన లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌కి చేరి రూ.159.60కు చేరాయి. ఈ క్రమంలో కంపెనీ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.77-80గా ఉంచింది. ఐపిఒలో పాల్గొనేందుకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఆగస్టు 19 నుంచి ఆగస్టు 21 వరకు అవకాశం కల్పించబడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.37.44 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఇందుకోసం 46.80 లక్షల షేర్లను జారీచేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14